జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం, 05 మే 2025 | సంపుటి: 18 | సంచిక: 58 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , వైశాఖ మాసము , ఉత్తరాయణము ,వసంత రుతువు , సూర్యోదయం : 05:56 AM , సూర్యాస్తమయం : 06:36 PM. దిన ఆనందాది యోగము : సౌమ్య యోగము , ఫలితము: సర్వ సౌభాగ్యం, కార్య లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## తెరుచుకున్న బద్రీనాథ్ ఆలయం

చార్‌ధామ్ యాత్రలో కీలకమైన బద్రీనాథ్ ఆలయ ద్వారాలు తెరుచుకున్నాయి. ఈరోజు ఉదయం సరిగ్గా 6 గంటలకు ఆలయ తలుపులను తెరిచారు. ఈ సందర్భంగా హెలికాప్టర్‌పై నుంచి భక్తులపై పుష్పవర్షం కురిపించారు. బద్రీనాథ్ తలుపులు తెరిచిన వెంటనే గత ఆరు నెలలుగా వెలుగుతున్న అఖండ జ్యోతిని చూసేందుకు దేశ, విదేశాల నుంచి దాదాపు పదివేల

మిగతా1 2లో..

## ఆర్టీసీ నేతలతో చర్చలకు సిద్ధం

### మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

ఈనెల 5,6 తేదీల్లో ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులతో చర్చలకు సిద్ధమని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ బస్టాండ్‌లో మంత్రి ఆకస్మికంగా పర్యటించారు. ప్రయాణికులతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆర్టీసీ ఉద్యోగులు, కార్మిక నేతలతో చర్చలకు సిద్ధంగా ఉన్నాం. ఆర్టీసీ మన కుటుంబం. సమస్యలపై మాట్లాడి

మిగతా 2లో..

# పాక్‌కు జల సంక్షోభం!

- బగ్లిహార్ డ్యామ్ వద్ద చినాబ్ నీటిని నిలిపివేత
- త్వరలో కిషన్‌గాంగ్ డ్యామ్ వద్ద చర్యలు
- పాక్‌కు దీటుగా బదులిస్తున్న భారత్



పాకిస్తాన్‌కు భారత్ మరో షాకిచ్చింది. చినాబ్ నదిపై ఉన్న బాగ్లిహార్ డ్యామ్ నుంచి నీటి విడుదలను భారతదేశం నిలిపివేసింది త్వరలో జీలం నదిపై ఉన్న కిషన్‌గాంగ్ డ్యామ్ వద్ద ఇలాంటి చర్యలను చేపట్టాలని భావిస్తున్నట్లు ఓ అధికారి వార్తా సంస్థ పీటీఐతో అన్నారు. ఈ జలవిద్యుత్ ప్లాంట్లు రాంబన్, జమ్మూలోని బాగ్లిహార్, ఉత్తర కాశ్మీర్‌లోని కిషన్‌గాంగ్ డ్యామ్ ద్వారా భారతదేశం నుంచి పాకిస్తాన్‌కు నీటిని విడుదల చేస్తారు.ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలోని బైసరన్ లోయలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడితో భారత్, పాకిస్తాన్ మధ్య పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ఆ ఉగ్రదాడిలో నేపాల్ టూరిస్ట్ సహా 26 మంది ప్రాణాలు కోల్పోయారు, వారిలో ఎక్కువ మంది పర్యాటకులు ఉన్నారు. పహల్గాంలో టెర్రరిస్టుల దాడి తరువాత భారతదేశం సింధూ జలాల ఒప్పందం (%×ఔ%) నిషేధించినట్లు ప్రకటించింది. 1960లో ప్రపంచ బ్యాంక్

మిగతా 2లో..

## ప్రధాని మోదీతో ఐఏఎఫ్ చీఫ్ ఎయిర్ మార్షల్ భేటీ

### భారత సైన్యానికి రష్యా ఇగ్లా-ఎస్ క్షిపణి!!



భారత వాయుసేన అధినేత ఎయిర్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిశారు. ఢిల్లీలోని తన లోక్ కళ్యాణ్ మార్గ్ నివాసంలో ఆదివారం నాడు ప్రధాని మోదీతో ఐఏఎఫ్ చీఫ్ మార్షల్ భేటీ అయ్యారని వార్తా సంస్థ ఏఎన్ఐ తెలిపింది. ఏప్రిల్ 22న జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. భారత్, పాకిస్తాన్ మధ్య

మిగతా 2లో..



# నేడు రాష్ట్రంలో నితిన్ గడ్కరీ పర్యటన

## 26 ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన

తెలంగాణలో సోమవారం కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ పర్యటించనున్నారు. స్థానిక కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో కలిసి రాష్ట్రంలో 5 వేల 4 వందల కోట్ల రూపాయల ఖర్చుతో చేపట్టిన 26 ప్రాజెక్టుల ప్రారంభోత్సవం, శంకుస్థాపనలను గడ్కరీ చేయనున్నారు. ఉదయం 9 గంటలకు నాగ్ పూర్ ఎయిర్ పోర్టు నుంచి హెలికాప్టర్ లో సిర్పూర్ కాగజ్ నగర్ కు బయలుదేరుతారు. ఉదయం 10.15కి కాగజ్ నగర్ చేరుకొని 10.30 నుంచి 11.30 వరకు జాతీయ రహదారుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 11.45 కు కాగజ్ నగర్ నుంచి బయలుదేరి హైదరాబాద్ నగర శివారులోని కన్హా శాంతివనంకు మధ్యాహ్నం ఒంటిగంటకు చేరుకుంటారు. మధ్యాహ్నం 3.30 వరకు కన్హా శాంతివనం విజిట్ చేసి 3.50 కి బీహెచ్ఈఎల్ ఇక్రిశాట్ కు చేరుకుంటారు.

మిగతా 2లో..

## దేశవ్యాప్తంగా ప్రశాంతంగా నీట్-2025 పరీక్ష

### 20.8 లక్షల మందికి పైగా అభ్యర్థులు హాజరు
### ప్రశ్నపత్రం కఠినంగా ఉందన్న అభ్యర్థులు

వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే జాతీయ అర్హత, ప్రవేశ పరీక్ష నీట్ యూజీ-2025 దేశవ్యాప్తంగా విజయవంతంగా ముగిసింది. జాతీయ పరీక్షల మండలి (%చీూ%) ఈ పరీక్షను భారత్‌లోని 548 నగరాలు, విదేశాల్లోని 14 నగరాల్లో మొత్తం 5,453 కేంద్రాల్లో పకడ్బందీగా నిర్వహించింది. ఈ ఏడాది

మిగతా 12లో..



## హైకోర్టు సిట్టింగ్ జడ్జి కన్నుమూత

### అనారోగ్యంతో తుది శ్వాస విడిచిన గిరిజా ప్రియదర్శిని

తెలంగాణ హైకోర్టు సిట్టింగ్ జడ్జి జస్టిస్ మాటూరి గిరిజా ప్రియదర్శిని (61) ఆదివారం ఉదయం కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె హైదరాబాద్‌లోని తన నివాసంలో తుది శ్వాస విడిచారు. ఆమె వయసు 61 సంవత్సరాలు. జస్టిస్ ప్రియదర్శిని భౌతికకాయాన్ని హఫీజ్‌పేటలోని ఆమె నివాసంలో ఉంచారు. అంత్యక్రియలు సోమవారం నాడు జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో నిర్వహించనున్నట్లు

మిగతా 2లో..

## త్వరలో పెరగనున్న మెట్రో రైలు ఛార్జీలు!

మే రెండోవారం నుంచి అమల్లోకి!!

త్వరలోనే హైదరాబాద్ మెట్రో రైలు ఛార్జీలు పెరగబోతున్నాయి. మే రెండోవారం నుంచి పెంచిన ఛార్జీలు అమల్లోకి వచ్చే అవకాశం ఉందని మెట్రో వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఎల్ అండ్ టీ కంపెనీ చైర్మన్ అమెరికా పర్యటనలో ఉన్నారు. ఆయన వచ్చేవారం భారత్‌కు రాగానే ఛార్జీల పెంపు ఖరారుపై క్లారిటీ రానుంది.వీటి ద్వారా ఏడాదికి అదనంగా రూ.150 కోట్ల వరకు రాబట్టుకునేలా ఎల్ అండ్

మిగతా 2లో..

## మిస్ వరల్డ్ పోటీలకు అంతా సిద్ధం

తెలంగాణలో అందాల పోటీల హడావుడి ప్రారంభమైంది.. పలు దేశాల అందగత్తెలు హైదరాబాద్ నగరానికి చేరుకుంటున్నారు. వారికి నిర్వాహకులు ఘన స్వాగతం పలుకుతున్నారు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మిస్ వరల్డ్ పోటీలకు అంతా సిద్ధమైంది. వివిధ దేశాల సుందరీమణులు హైదరాబాద్‌కు చేరుకుంటున్నారు.. కెనడా నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న మిస్ కెనడా క్యాథరన్ మోరిసన్‌కు ఘనస్వాగతం లభించింది. యువతులు సంప్రదాయ నృత్యాలు చేస్తుండగా.. తెలంగాణ సంప్రదాయం ప్రకారం హారతి పట్టి, నుదుట బొట్టుపెట్టి, మెడలో

మిగతా 12లో..

# మావోయిస్టులతో మాటల్లేవ్.. మాట్లాడుకోవడాల్లేవ్

- చర్చల ప్రసక్తే లేదు...తుపాకీ వీడాల్సిందే
- నక్సల్స్ లొంగిపోవాల్సిందే వైఖరి మార్చుకోవాల్సిందే
- మావోయిస్టులను నిషేధించిందే కాంగ్రెస్ పాలకులు
- కొత్తపల్లిలో హనుమాన్ విగ్రహాన్ని ఆవిష్కరించిన బండి సంజయ్
- కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు



కరీంనగర్ రూరల్,మే 04,ప్రజాజ్యోతి:
మావోయిస్టులతో మాటల్లేవు మాట్లాడుకోవడాల్లేవ్ నిషేధిత సంస్థతో చర్చల ప్రసక్తే లేదనివాళ్లు తుపాకీ వీడాల్సిందేనాని పోలీసులకు లొంగిపోవాల్సిందనని వాళ్ల ప్రవర్తన మార్చుకోవాల్సిందేనని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు,కరీంనగర్ లోని కొత్తపల్లిలో ఆదివారం హనుమాన్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ హాజరయ్యి హనుమాన్ విగ్రహాన్ని ప్రతిష్టాపన చేశారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ మావోయిస్టు సమస్యను సామాజిక కోణంతో చూడాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆపరేషన్ కగార్ ను ఆపాలంటూ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై బండి సంజయ్ ఘాటుగా స్పందించారు.తుపాకులు చేతపట్టి అమాయక ప్రజలను, గిరిజనులను కాల్చి చంపడాన్ని సామాజిక కోణంతో చూడాలనడం ఏం పద్ధతి. బాంబులు (క్లైమోర్ మైన్స్) అమర్చి పోలీసులను తునాతునలు చేసి చంపుతుంటే సామాజిక కోణంతో చూడాలా అసలు మావోయిస్టులపై నిషేధం విధించిందే కాంగ్రెస్ పాలకులు కదా అని ఇప్పుడు సామాజిక కోణం చర్చలంటూ సన్నాయి నొక్కులు

మిగతా 2లో..

## అదుపు తప్పి లోయలో పడ్డ ఆర్మీ ట్రక్కు

### ప్రాణాలు కోల్పోయిన ముగ్గురు సైనికులు

జమ్ము కశ్మీర్‌లోని రాంబన్ జిల్లాలో సైనిక వాహనం అదుపుతప్పి లోయలో పడింది. ఈ దుర్ఘటనలో వాహనంలో ఉన్న ముగ్గురు సైనికులు ప్రాణాలు కోల్పోయారు. చనిపోయిన సైనికులను అమిత్ కుమార్, సుజీత్ కుమార్, మన్ బహదూర్‌గా గుర్తించారు. ఆర్మీ వాహనం పడిన లోయ ఏకంగా 700 అడుగుల లోతు ఉండటం ప్రమాద తీవ్రతను తెలియజేస్తోంది. ప్రమాద స్థలిలో సైనికుల మృతదేహాలతో పాటు వారికి

మిగతా 2లో..

## దేశాన్ని నాశనం చేయాలనుకునే వారికి బుద్ధి చెబుతాం


దేశ సరిహద్దులు, సైనికులను కాపాడటం రక్షణ నాబాధ్యత రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడి

భారత్- పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న వేళ కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశాన్ని నాశనం చేయాలనుకునే వారికి తగిన రీతిలో బుద్ధి చెబుతామని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. దేశ సరిహద్దుల భద్రతతో పాటు

మిగతా 2లో..

# రష్యా ఫైటర్ జెట్ కూల్చివేసిన ఉక్రెయిన్

### నోవోరోసిస్క్ నగరంలో అత్యవసర స్థితి
### ఉక్రెయిన్ రాజధాని కీవ్‌పై రష్యా ప్రతీకార దాడి



రష్యాతో జరుగుతున్న యుద్ధంలో ఉక్రెయిన్ సంచలనం సృష్టించింది. రష్యాకు చెందిన సుఖోయ్-30 (ఎస్‌యూ-30) యుద్ధ విమానాన్ని తమ సముద్ర ఆధారిత మానవ రహిత నౌక (డ్రోన్) నుంచి ప్రయోగించిన క్షిపణితో కూల్చివేసినట్టు ఉక్రెయిన్ సైనిక గూఢచార సంస్థ (జీయూఆర్) సంచలన ప్రకటన చేసింది. ప్రపంచ యుద్ధ చరిత్రలో సముద్ర డ్రోన్ సహాయంతో మానవ సహిత యుద్ధ విమానాన్ని కూల్చివేయడం ఇదే తొలిసారని కీవ్ వర్గాలు పేర్కొన్నాయి.జీయూఆర్ కథనం ప్రకారం.. ఈ ఆపరేషన్‌ను వారి ప్రత్యేక విభాగం 'గ్రూప్ 13' శుక్రవారం నల్ల సముద్రంలో విజయవంతంగా నిర్వహించింది. రష్యాకు చెందిన ప్రధాన ఓడరేవు నగరం నోవోరోసిస్క్‌కు పశ్చిమాన సుమారు 50 కిలోమీటర్ల దూరంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఇటీవల ఉక్రెయిన్ ఎక్కువగా ఉపయోగిస్తున్న 'మగురా వీ5' రకం సముద్ర డ్రోన్‌పై అమర్చిన క్షిపణి ద్వారా ఈ దాడి చేసినట్టు జీయూఆర్ వివరించింది. ఈ ప్రకటనతో పాటు ఉక్రెయిన్ అధికారులు ఒక వీడియోను కూడా విడుదల చేశారు, అయితే ఆ ఫుటేజ్ ప్రామాణికత ఇంకా స్వతంత్రంగా ధ్రువీకరించలేదు.ఉక్రెయిన్ భద్రతా సేవ (ఎస్బీయూ), ఇతర సాయుధ దళాల విభాగాలతో సమన్వయం చేసుకుని ఈ ఆపరేషన్ చేపట్టినట్లు జీయూఆర్ తెలిపింది. కూల్చివేసిన విమానం రష్యాకు చెందిన ఎస్‌యూ-30 రకం అని, దీని విలువ సుమారు 50 మిలియన్ డాలర్లు (దాదాపు రూ. 415 కోట్లు) ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ విమానం 'గాలిలోనే మంటల్లో చిక్కుకుని సముద్రంలో కూలిపోయింది' అని ఉక్రెయిన్ వర్గాలు పేర్కొన్నాయి.ఈ సంఘటనపై రష్యా రక్షణ మంత్రిత్వశాఖ నుంచి ఇప్పటివరకు ఎటువంటి అధికారిక స్పందన వెలువడలేదు.

# దక్షిణ తెలంగాణ ప్రాజెక్టులను విస్మరించిన బీఆర్ఎస్

- గత ప్రభుత్వం కాళేశ్వరంపైనే దృష్టి పెట్టింది
- ఎస్సెల్బీసీ ప్రాజెక్టు పూర్తి, కందమల్ల పునఃప్రారంభం
- రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

ఎస్సెల్బీసీ (శ్రీశైలం ఎడమ గట్టు కాలువ) సొరంగ మార్గం ప్రాజెక్టును ఎలాగైనా పూర్తి చేస్తామని, నిలిచిపోయిన కందమల్ల ప్రాజెక్టు పనులను తిరిగి ప్రారంభిస్తామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. మిర్యాలగూడలో ఆయన ఉమ్మడి నల్గొండ జిల్లా అధికారులతో సాగునీటి ప్రాజెక్టులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం కాళేశ్వరం ప్రాజెక్టుపైనే అధికంగా దృష్టి సారించిందని, దీనివల్ల దక్షిణ తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. ఎస్సెల్బీసీ, దేవాదుల వంటి ప్రాజెక్టులను పూర్తి చేయడంలో గత పాలకులు విఫలమయ్యారని ఆయన విమర్శించారు. అంతేకాకుండా, పాలమూరు-రంగారెడ్డి, కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా ప్రాజెక్టుల విషయంలోనూ తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించారని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సాగునీటి ప్రాజెక్టులకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇందులో భాగంగానే ఈ ఏడాది రాష్ట్ర బడ్జెట్‌లో సాగునీటి రంగం కోసం ప్రత్యేకంగా రూ.23 వేల కోట్ల రూపాయలను కేటాయించినట్లు ఆయన గుర్తుచేశారు. ఈ నిధులతో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాతో పాటు దక్షిణ తెలంగాణలోని ఇతర జిల్లాల సాగునీటి అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు.



# సంపాదకీయం

## తెలుగువారందరికీ గర్వకారణమే

అమరావతి సాకారం కాబోతున్నది. ప్రధాని మోడీ పునర్నిర్మాణ పనుల్లో పాల్గొనడం...ఏడాది కాలంగా చంద్రాబు అమరావతి పునర్నిర్మాణానికి అహర్నిశలు కష్టపడడంతో ఆంధ్రప్రదేశ్ కీలక మైలురాయిని చేరుకుంది. నిజానికి జగన్ తన ఐదేళ్ల పదవీకాలంలో అమరావతిని నిర్మించివుంటే చరిత్ర గుర్తించేది. ఇప్పుడు అమరావతి చరిత్రలో జగన్ చోటులేకుండా చేసుకున్నారు. అంతేగాకుండా మూడు రాజధానులు అంటూ ఐదేళ్లు కాలం వెళ్లదీసారు. చంద్రబాబు విజన్‌కు జగన్ ఆలోచనకు ఎంతో వ్యత్యాసం ఉంది. చంద్రబాబును కాదనుకుని ఒక్క ఛాన్స్ అని అభ్యర్థించిన జగన్‌కు పట్టం కట్టడం ద్వారా ఆంధ్రప్రదేశ్ ఓ పదేళ్లు వెనక్కి పోవడమే గాకుండా అప్పులకుప్పగా మారింది. అప్పులు చేసిన జగన్ ఆంధ్రప్రదేశ్‌ను అంధకారంలో ముంచారు. యువకుడైన జగన్‌కు నిజంగానే మంచి ఆలోచనలు ఉండివుంటే ఎపి భవిష్యత్ మరోలా ఉండేది. విజన్ ఉండాలి. పట్టుదల ఉండాలి. ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా పనులు చేయగలగాలి. బటన్ నొక్కి అప్పులు చేసిన జగన్ విజన్ లేని నేతగానే నిలిచిపోతాడు. ప్రజలు వ్యక్తిగత ప్రయోజనాలతో పాటు సమిష్టి ప్రయోజనాలు కూడా ఆశిస్తారు. విద్య,వైద్యం, నీరు,రోడ్లు వంటి సౌకర్యాలపై ప్రభుత్వాలు ఎప్పుడూ ప్రయత్నాలు సాగుతుండాలి. అందుకే ఇవేవీ లేకపోవడం వల్లనే జగన్ ఐదేళ్ల పాలనలో అనేక అనర్థాలు జరిగాయి. ప్రజలపై అప్పుల భారం పడింది. అందుకే మళ్లీ అమరావతిని రాజధానిగా పునర్నిర్మిస్తామని తెలుగుదేశం కూటమి హామీ ఇచ్చింది. అధికారంలోకి రావడంతో అది సాకారం కాబోతున్నది. గత పదేళ్లుగా రాజధాని అన్నది లేకుండా పోయింది. అమరావతిని దెబ్బతీసిన జగన్ చరిత్రలో నిలిచిపోతారు. రాజధాని లేకుండా చేశారు. జగన్ ఐదేళ్ల పాలనా కాలంలో ఎపి రాజధాని ఏది అని అడిగితే చెప్పే పరిస్థితి లేకుండా పోయింది. మూడు రాజధానులా అంటే అదీ లేదు. తలలేని మొండెంలా ఆంధ్రప్రదేశ్ గత ఐదేళ్లుగా కొనసాగింది. జగన్ అధికారంలోకి వస్తే ఇలాంటి దుర్గతి వస్తుందని ఎవరుకూడా ఊహించి ఉండలేదు. అభివృద్ధి వికేంద్రీకణ వేరు..రాజధాని వేరు అన్న స్పృహలో లేకుండా జగన్ పాలన సాగించారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన పలువురు రైతులు, మహిళలు కోర్టులు చుట్టూ తిరగడంతోనే సరిపోయింది. కేసులతో వారిని కోర్టులకే పరిమితం చేస్తే ఇక ఉద్యమంలో కనిపించరన్న ఎత్తుగడతో జగన్ ఎపిని అందకారంలోకి నెట్టారు.రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవా అన్న చందంగా కేసులకు కొదవ లేకుండా పోయింది. జగన్ తన ఐదేళ్ల పాలనాకాలంలో కనీసం రైతులతో మాట్లాడ కుండా, వారి అభిప్రాయాలు తెలుసుకోకుండా తీసుకున్న నిర్ణయం కారణంగా ఎపి తీవ్రంగా నష్టపోయింది. మొత్తంగా అస్తవ్యస్థ పాలన సాగించారు. హైదరాబాద్ హైటెక్ సిటీ నిర్మాణ సమయంలో చంద్రబాబు నిర్ణయంతో ఇప్పుడు హైదరాబాద్ ఎలా అభివృద్ధిలో పెనవేసుకు పోయిందో కళ్లకు కనిపిస్తోంది. రేపటి అమరావతిలోనూ ఇదే కనిపిస్తుంది. విభజనకు గురైన 13 జిల్లాల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనివార్యంగా ఇప్పుడు కొత్త రాజధానికి శ్రీకారం చుడుతోంది. ఓ ఐదేళ్ల తరవాత అమరావతితో రూపురేఖలు మారుతాయి. భారత్‌లో ఓ అద్భుత నగరం ఆవిష్కృతం అవుతుందనడంలో సందేహం అవసరం లేదు. ఉమ్మడి ఎపిలో హైదరాబాద్ అనేది తెలుగు వారికి ఒక విద్య, వ్యాపార, నివాస, ఉపాధి వనరుగా మారిపోయింది. విశాఖపట్నం, విజయవాడ ఆ స్థాయి నగరాలు కావు కనుకనే చంద్రబాబు కొత్త రాజధానికి శ్రీకారం చుడుతున్నారు. చంద్రబాబును తిట్టి పోసుకుంటున్న వారే రేపు స్తుతిస్తారు. విశాలమైన సముద్ర తీరంతో పాటు, పలు విమానాశ్రయాలు, ఓడరేవులు ఉన్న ఎపి ఇక అమరావతితో మరింతగా అలరారడం ఖాయం. హైదరాబాద్ లాంటి విస్తృత అవకాశాలు గల ఒక నగరం ఆంధ్రకు లేని లోటును అమరావతి తీర్చనుందనడంలో సందేహం లేదు. అంతేకాదు అంతర్జాతీయనగరంగా హైదరాబాద్÷–కు పోటీగా విస్తరిస్తుందనడంలోనూ సందేహం అవసరం లేదు. నిజానికి జగన్ అధికారంలోకి రాకుండా ఉండివుంటే ఈపాటికి అమరావతి సాక్షాత్కరించేది. అమరావతి అంటే... లక్షలాదిగా నివసించే ప్రజలు, ప్రపంచస్థాయి పెద్ద పెద్ద వ్యాపార, వాణిజ్య భవనాలు, పబ్లిక్ పార్కులు, వినోద కేంద్రాలు, ఐకానిక్ నిర్మాణాలు, సువిశాలమైన రహదారులు, నైట్ లైఫ్ వినోద కార్యకలాపాలు అందించే సఫారీ టూర్ల వెసులుబాట్లు, టూరిస్ట్ ఆకర్షణలు. ఇవేగాక అంతర్గత రవాణా సదుపాయాలువంటివన్నీ అందుబాటులోకి వస్తాయి. అనేక సదుపాయాల సముదాయంగా అమరావతి పేరిట ఒక మహానగరం నిర్మించాలన్న చంద్రబాబు నాయుడు సంకల్పం అభినందనీయం. ప్రపంచంలో అనేక నగరాలను తిరిగి, అధ్యయనం చేసిన అనుభం చంద్రబాబుది. ఆయన తన రాజకీయ జీవితం కన్నా తన పేరు చిరస్థాయిగా నిలవాలని ఆకాంక్షించే వ్యక్తి. చంద్రబాబు దార్శనికుడు కావడం వల్ల ప్రపంచ స్థాయి నగరంగా 'అమరావతి'కి బలమైన పునాదులు వేస్తున్నారు. తన దార్శనికతతోనే అమరావతిని ఓ అద్భుత వాణిజ్య నగరంగా తీర్చిదిద్దే పనిలో ప్రధానిని ఆహ్వానించి పునాది వేయించడం,పునరావిష్కృతం చేయడం చరిత్రలో నిలిచే మహోజ్వల ఘట్టం. ఇది పూర్తిగా సాకారం కావడానికి కనీసం ఓ దశాబ్ద కాలం పట్టవచ్చు. అప్పటి వరకు చంద్రబాబును ప్రలజు ఆదరిస్తే ఎపిని అగ్రభాగాన నిలబెట్టే ప్రయత్నం చేస్తారు. చంద్రబాబు నాయుడు దార్శనికతకు సజీవ సాక్ష్యంగా చరిత్రలో అమరావతి నగరం నిలిచిపోతుంది. కృష్ణా పరివాహక ప్రాంతంకావడం నీటికొరత లేకుండా అమరావతి అలరారుతందనడంలో సందేహం లేదు. అమరావతి భారతదేశంలో అద్భుత నగరంగా నిలిచిపోతే తెలుగువారందరికీ గర్వకారణమే.

## దేశాన్ని నాశనం చేయాలనుకునే వారికి బుద్ధి చెబుతాం

మొదటిపేజీ తరువాయి..

సైనికులను కాపాడటం రక్షణ మంత్రిగా తన బాధ్యత అన్నారు. ఢిల్లీలో జరిగిన సనాతన సంస్కృతి జాగరణ్ మహోత్సవంలో పాల్గొన్న ఆయన భారత్ శక్తి దాని సాయుధ దళాలల్లోనే కాదని, దేశ సంస్కృతి, ఆధ్యాత్మికతలో కూడా ఉందన్నారు. ఆర్థికంగా, సాంస్కృతికంగా, ఆధ్యాత్మికంగా బలంగా మారినప్పుడే వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించిన వాళ్లమవుతామన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ పని తీరు, పట్టుదల గురించి అందరికీ తెలుసన్న రాజ్‌నాథ్, ఆయన నాయకత్వంలో ప్రజలు కోరుకున్నది కచ్చితంగా జరిగి తీరుతుందని తాను హామీ ఇస్తున్నానన్నారు. ఇటీవల పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్- పాకిస్థాన్ సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు, పాక్‌పై ప్రతీకార చర్యలను కేంద్రం పరిశీలిస్తున్న వేళ రాజ్‌నాథ్ వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. మన వీర సైనికులు ఎల్లప్పుడూ దేశ భౌతిక స్వరూపాన్ని కాపాడుతుంటే, రుషులు, జ్ఞానులు దేశ ఆధ్యాత్మిక రూపాన్ని పరిరక్షిస్తున్నారు. ఒక వైపు మన సైనికులు యుద్ధ భూమిపై పోరాడుతుంటే, సాధువులు జీవన భూమిపై పోరాడుతున్నారు. దేశ సరిహద్దుల భద్రతతో పాటు సైనికులను కాపాడటం నా బాధ్యత. దేశంపై దాడికి ప్రయత్నించేవారికి తగిన రీతిలో బదులివ్వడం నా విధి. మీకు మన ప్రధాని గురించి బాగా తెలుసు. ఆయన వర్కింగ్ స్టైలేంటో, పట్టుదల ఏంటో తెలుసు. ఆయన సారథ్యంలో మీరు కోరుకున్నది కచ్చితంగా జరుగుతుందని మీకు హామీ ఇస్తున్నా. భారత్ శక్తి సాయుధ దళాల్లోనే కాదు. దాని సంస్కృతి, ఆధ్యాత్మికతలోనూ ఉందని అన్నారు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో హిందూ పర్యాటకులే లక్ష్యంగా పాక్ ఉగ్రవాదులు దాడులకు పాల్పడ్డారు. ముష్కరులు సృష్టించిన మారణహోమంలో 26 మంది అసువులు బాసారు. దీనితో భారత్-పాక్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

## అదుపు తప్పి లోయలో పడ్డ ఆర్మీ ట్రక్కు

మొదటిపేజీ తరువాయి..

సంబంధించిన కొన్ని వస్తువులు కొన్ని పత్రాలు దొరికినట్లు సమాచారం. జమ్మూ నుంచి శ్రీనగర్‌కు వెళ్తున్న సైనిక వాహన శ్రేణిలో ఆ వాహనం ఒక భాగమని సైనిక వర్గాలు తెలిపాయి. బ్యాటరీ చష్మా ప్రాంతంలో వాహనం లోయలో పడింది. వెంటనే అక్కడకు చేరుకున్న సైన్యం, జమ్ముకశ్మీర్ పోలీసులు, రాష్ట్ర విపత్తు నిర్వహణ బృందాలు సహాయక చర్యలు చేపట్టాయి. కాన్వాయ్‌లో భాగమైన ఆర్మీ వాహన డ్రైవర్ నియంత్రణ కోల్పోవడం వల్ల ప్రమాదం జరిగింది. వాహనంలో ముగ్గురు వ్యక్తులు ఉన్నారు. దురదృష్టవశాత్తు వారు ముగ్గురూ మరణించారు. పోలీసు బృందం, %ూ=%, ఆర్మీ, %జ=ూఖీ% బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని చర్యలు నిర్వహించాయి. మృతదేహాలను వెలికితీసి పైకి తీసుకురావడానికి చర్యలు చేపట్టాం. ఘటనాస్థలానికి వెళ్లగా అక్కడ ఒక నట్‌బోల్ట్ కనిపించింది. అది బహుశా స్టీరింగ్ వీల్స్ నుంచి వచ్చి ఉండవచ్చు. కాబట్టి ఆ నట్‌బోల్ట్ కారణంగా డ్రైవర్ స్టీరింగ్ వీల్స్‌పై నియంత్రణ కోల్పోయాడని భావిస్తున్నాం. అదే ప్రమాదానికి ప్రాథమిక కారణంగా తెలుస్తోంది. దర్యాప్తు తర్వాతే విషయాలు స్పష్టంగా తెలుస్తాయి" అని ఎస్ఎస్పీ రమ్బాన్ కుల్బీర్ సింగ్ తెలిపారు.

## మావోయిస్టులతో మాటల్లేవ్.. మాట్లాడుకోవడాల్లేవ్

మొదటిపేజీ తరువాయి..

నొక్కడమేందని ఎంతో మంది ప్రజలను, గిరిజనులను,పోలీసులను కాల్చి చంపినప్పుడు మీకు ఈ విషయం గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు.రాష్ట్రంలో మావోయిస్టులపై విధించిన నిషేధాన్ని ఎత్తివేసే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉ





ందా అని సవాల్ విసిరారు.కేసీఆర్ ఎప్పుడో ఒకసారి బయటకు వస్తడు. మళ్లా కనబడడు. కేసీఆర్,రేవంత్ రెడ్డి ఇద్దరూ కలిసి పోటీ పడి నక్సల్స్ గురించి మాట్లాడుతున్నరు. మహాముత్తారంలో ఎస్ఐ భార్య శ్రీమంతం చేసుకునే సమయంలో బాంబులు పెట్టి నక్సల్స్ ఆ ఎస్ఐని చంపేశారు. అప్పుడే ఓ కానిస్టేబుల్ ను చంపేశారు. దూరదర్శన్ జర్నలిస్టును చంపేశారు. బీజేపీ నాయకులు సామ జగన్మోహన్ రెడ్డి, మధుసూదన్ గౌడ్, రామన్నగోపన్నలను చంపేశారు.అంతెందుకు మీ కాంగ్రెస్ నాయకులను ఎంతో మంది చంపేశారు.శ్రీపాదరావు వంటి అజాత శత్రువును కూడా నక్సల్స్ చంపేశారు. కేసీఆర్ టీడీపీలో ఉండగా ఆ పార్టీ నాయకులను ఎంతోమందిని చంపేశారు.అప్పుడెందుకు మీరు మాట్లాడలేదు.బాంబులు అమర్చి పోలీసులను తునాతునకలు చేసి నక్సల్స్ చంపుతుంటే రేవంత్ రెడ్డి, కేసీఆర్ సమర్థిస్తారా గిరిజనులను,అమాయక ప్రజలను ఇన్ ఫార్మర్ల పేరుతో కాల్చి చంపుతుంటే సమర్థిస్తారా సమాధానం చెప్పాలన్నారు,పాకిస్తాన్ పౌరులను తిరిగి పంపే అంశంపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అన్ని రాష్ట్రాలకు ఆదేశాలిచ్చింది. దేశమంతా ఈ విషయంపై సీరియస్ గా చర్చలు తీసుకుంటున్నారు.తెలంగాణ ప్రభుత్వం మాత్రం తూతూ మంత్రంగా చర్యలు తీసుకోవడం సరికాదు.ఇప్పటికీ చాలా మంది పాస్ పోర్టు, వీసాల్లేకుండా ఇక్కడ నివసిస్తున్నట్లు సమాచారముంది.రోహింగ్యాలు చాలా మంది ఇక్కడే నివసిస్తున్నారు.రోహింగ్యాలపై వైఖరిని తెలియజేయాలి.దీనిని శాంతిభద్రతల సమస్యగా చూడాలే తప్ప మతం కోణంతో రాజకీయ లబ్ది కోణంతో చూస్తే హైదరాబాద్ టెర్రరిస్టులకు అడ్డాగా మారే ప్రమాదముందనే విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తుంచుకోవాలన్నారు. శాంతి భద్రతల సమస్యను రాజకీయం చేయడం సరికాదన్నారు. కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చి వారం రోజులైంది. నిన్నటిదాకా ఎన్డీఎస్ఏ నివేదిక వచ్చిన తరువాత చర్యలు తీసుకుంటామని బుకాయిస్తూ వచ్చారు. మరి నివేదిక వచ్చి వారం దాటింది. చర్యలెందుకు తీసుకోవడం లేదన్నారు. కేంద్ర కులగణన నిర్ణయం చారిత్రాత్మకం. కాంగ్రెస్ విజయమని చెప్పడం విడ్డూరం. ఎందుకంటే కాంగ్రెస్ కులగణన సర్వేకు, మోదీ కులగణను పొంతనే ఉండదు. కాంగ్రెస్ కులగణనతో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగింది. 52 శాతం జనాభా ఉన్న బీసీలను 46 శాతంగా చూపారు. 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు అమలు చేస్తున్నామని చెప్పి...అందులో నుండి 10 శాతం రిజర్వేషన్లు ముస్లింలకు కేటాయించారన్నారు. నిజానికి కాంగ్రెస్ బీసీలకు 32 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తానంటోంది. అయినా ఇప్పటికే మోదీ ప్రభుత్వం 27 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తోంది. ఇక కాంగ్రెస్ చేసిందేముంది? బీసీల జనాభాను తగ్గించి చూపారు. అందుకే కాంగ్రెస్ మాయమాటలను జనం నమ్మడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు,

## పాక్‌కు జల సంక్షోభం!

మొదటిపేజీ తరువాయి..

మధ్యవర్తిత్వం వహించిన దశాబ్దాల నాటి ఒప్పందాన్ని భారత్ తాత్కాలికంగా నిషేధించింది. భారతదేశం నుంచి పాకిస్తాన్ కు సింధు జలాలు విడుదల చేయకుండా చర్యలు చేపట్టి దాయాదిని ఇరుకున పెట్టే ప్రయత్నం చేస్తోంది భారత్. తాజాగా బాగ్లిహార్ డ్యామ్ నుంచి పాకిస్తాన్‌కు నీటి ప్రవాహాన్ని నిలిపివేశారు. కిషన్‌గాంగ్ ప్రాజెక్టుపై పాకిస్తాన్ నుండి ముందు నుంచే విమర్శలను ఎదుర్కొంటున్నాం. పాకిస్తాన్ ముందుగా బాగ్లిహార్ డ్యామ్ విషయంలో మధ్యవర్తిత్వం చేయాలని వరల్డ్ బ్యాంకును కోరింది. అయితే కిషన్‌గాంగ్ ప్రాజెక్ట్ రాజకీయ, చట్టపరమైన అంశాలతో కూడుకుని ఉంది. ముఖ్యంగా జీలం ఉపనది అయిన నీలం నదిపై దాని ప్రభావం చూపునుంది.సింధు జలాల విషయంలో భారతదేశం చేసిన చర్యకు పాకిస్తాన్ తీవ్రంగా స్పందించింది. పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ శుక్రవారం మాట్లాడుతూ.. సింధు నదిపై %×ఔ% ఉల్లంఘనగా పరిగణించే ఏదైనా నిర్మాణానికి తాము ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరించారు. జియో న్యూస్‌తో ఆసిఫ్ మాట్లాడుతూ.. ఖచ్చితంగా, భారత్ ఏదైనా నిర్మాణాన్ని చేపట్టడానికి ప్రయత్నిస్తే, మేం కచ్చితంగా దానిపై దాడి చేస్తాం." అని వార్నింగ్ ఇచ్చారు. భారత్ చేసే అలాంటి చర్యలను "ఆక్రమణ"గా ఆయన అభివర్ణించారు."ఆక్రమణ అంటే కేవలం తుపాకులు లేదా బుల్లెట్లు వదలడం మాత్రమే కాదు. చాలా రూపాల్లో దాన్ని చేయవచ్చు. అందులో ఒకటి నీటిని అడ్డుకోవడం లేదా దారి మళ్లించడం. దాని వల్ల మరో ప్రాంతంలో దాహం సమస్య తలెత్తి ప్రజల మరణాలకు దారితీయవచ్చు" అని ఆసిఫ్ అన్నారు. భారత్ ఏదైనా నిర్మించాలని చూస్తే, పాకిస్తాన్ ఆ నిర్మాణాన్ని ధ్వంసం చేస్తుందని గుర్తంచకోవాలన్నారు.ది ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్‌లోని ఒక నివేదిక ప్రకారం.. భారతదేశం ఏకపక్షంగా నీటిని నిలిపివేయడంపై అధికారికంగా దౌత్య నోటీసు జారీ చేయాలని పాకిస్తాన్ భావిస్తోంది. భారతదేశ విదేశాంగ, న్యాయ, జల వనరుల మంత్రిత్వ శాఖల మధ్య సంప్రదింపుల తరువాత ఈ నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు పాకిస్తాన్ శనివారం అబ్దాలి నుంచి క్షిపణి ప్రయోగం నిర్వహించింది. ఈ క్షిపణి 450 కిలోమీటర్ల పరిధిని కలిగి ఉన్నట్లు సమాచారం.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముందుగా పహల్గాం ఉగ్రదాడికి ప్రతిస్పందనగా కఠిన చర్యలు ఉంటాయన్నారు. అందులో భాగంగా ఏప్రిల్ 29న ఉన్నతాధికారులతో జరిగిన సమావేశంలో పహల్గాం దాడిపై ఎలా స్పందించాలో భారత త్రివిధ దళాలకు తెలుసునన్నారు. భారత బలగాలకు "సంపూర్ణ ఆపరేషనల్ స్వేచ్ఛ" ఉందని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి.

## ప్రధాని మోదీతో ఐఏఎఫ్ చీఫ్ ఎయిర్ మార్షల్ భేటీ

మొదటిపేజీ తరువాయి..

ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న సమయంలో ఈ భేటీ ప్రాదాన్యత సంతరించుకుంది. ఈ భేటీ అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ నివాసం నుంచి అమర్‌ప్రీత్ సింగ్ వెళ్లిపోతూ కనిపించారు. ఇండియన్ నేవీ చీఫ్ అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠి శనివారం ఢిల్లీలోని తన నివాసంలో ప్రధాని మోదీని కలిశారు. ఒక రోజు తర్వాత ఐఏఎఫ్ చీఫ్‌తో మోదీ నేడు సమావేశం అయ్యారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం నెలకొన్న పరిస్థితుల్లో ప్రధాని మోదీ అధ్యక్షతన సమావేశం తర్వాత వీరు ఒక్కొక్కరుగా వెళ్లి భేటీ అయి చర్చిస్తున్నారు. ఈ సమావేశంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్, 3 సేవా అధినేతలు పాల్గొన్నారు.దక్షిణ కశ్మీర్‌లోని పహల్గాం బైసనర్ లోయలో ఉగ్రదాడి తర్వాత క్యాబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ (%జుూ%) సమావేశం జరిగింది. %జజుూ%కు బ్రీఫింగ్‌లో పహల్గాం ఉగ్రదాడికి సరిహద్దు బయట సంబంధాలు బయటపడ్డాయి. ఉగ్రవాదాన్ని పూర్తి స్థాయిలో అణిచివేయడానికి భారతదేశం తీసుకుంటున్న నిర్ణయాలు పాకిస్తాన్ లో ఆందోళన పెంచుతున్నాయి. ఉగ్రవాదులు ప్లాన్ ప్రకారం దాడి చేశారని నివేదికలు చెబుతున్నాయి. పహల్గాంలో ఉగ్రదాడికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవడానికి భారత దేశ త్రివిధ దళాలకు ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వం పూర్తి స్వేచ్ఛ ఇచ్చింది. భారత బలగాలు దీనిపై నిర్ణయం తీసుకుని తమ ప్లాన్ ఆచరణలోకి తెస్తాయని ఇటీవల బిహార్ పర్యటనలో ప్రధాని మోదీ పేర్కొన్నారు.తీవ్రవాదులను ప్రోత్సహిస్తున్న.. వారికి ఆర్థిక సహకారం అందిస్తుందన్న పాకిస్తాన్ కు తమ ఉద్దేశాన్ని తెలిపేందుకు భారత ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోంది. తాజాగా పాక్ ఓడలు భారత ఓడరేవుల్లో నిలపకుండా నిషేధం విధించింది. పాక్ నుంచి భారత్‌కు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎలాంటి వస్తువులు దిగుమతి చేసుకోకుండా కేంద్రం నిషేధించింది. పాక్ నుంచి భారత్ కు కార్గో సర్వీస్, ఎయిర్ సర్వీసెస్ సేవలను నిలిపివేశారు. సింధు జలాల ఒప్పందాన్ని కొన్ని రోజుల కిందట నిషేధించింది. పాక్ పౌరులకు భారత్ అన్ని రకాల వీసాలను రద్దు చేయడంతో పాటు వారిని తిరిగి పాక్ పంపించేసింది. వాఘా, అట్టారీ సరిహద్దును సైతం భారత్ మూసివేసి పాక్ పై ఉక్కుపాదం మోపుతోంది.పాకిస్తాన్ రష్యా దౌత్యవేత్త ముహమ్మద్ ఖాలిద్ జమాలి ఇటీవల ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తమపై భారత్ దాడికి పాల్పడితే మాత్నం.. భారతదేశంపై అణుబాంబు దాడి చేస్తామని హెచ్చరించారు. భారత సైన్యానికి రష్యా ఇగ్లా-ఎస్ క్షిపణి!!

పహల్గామ్ దాడి తర్వాత , పాకిస్తాన్‌తో ఉద్రిక్తత మధ్య భారత సైన్యం బలం మరింత పెరిగింది. దీని వెనుక కారణం రష్యా నుండి వచ్చిన ఆయుధం. ఇది శత్రు సైన్యం డ్రోన్లు, యుద్ధ విమానాలను గాల్లోనే నాశనం చేస్తుంది. ఇగ్లా-ఎస్ క్షిపణిని రష్యా నుండి భారత సైన్యానికి అందించారు. పాక్‌పై సైనిక చర్య తప్పదా.. ఇందుకు సన్నాహాలు జరుగుతున్నాయా అంటే తాజా పరిణామాల్ని విశ్లేషిస్తున్న రక్షణరంగ నిపుణులు ఔననే అంటున్నారు. యుద్ధం తప్పకపోతే అందుకు పూర్తిగా సిద్ధమైంది భారత్. త్రివిధ దళాల వరుస విన్యాసాలతో పాక్ వెన్నులో వణుకుపుట్టిస్తోంది. అలాగే మే 9న రష్యాలో విక్టరీ పరేడ్‌కి ప్రపంచవ్యాప్తంగా పలు దేశాధినేతలు, సైనిక బలగాలు హాజరవుతున్నాయి. ఆ ఈవెంట్‌కి వెళ్లాల్సిన ప్రధాని నరేంద్ర మోదీ, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తమ పర్యటనను రద్దు చేసుకున్నారు.ఒకవైపు పాకిస్తాన్ సైన్యం ఆయుధాలు కరువై అల్లాడుతుంటే, మరోవైపు భారత్ మాత్రం ఆయుధాలను సమకూర్చుకుంటోంది. ఈక్రమంలోనే యుద్ధ విమానాలు, చాపర్లు, డ్రోన్లను కూల్చే షార్ట్ రేంజ్ వెపన్స్‌ను మరింత పెంచుకునే



ప్రయత్నం చేస్తోంది భారత్. ఈ క్రమంలోనే రష్యా నుండి ఇగ్లా-ఎస్ క్షిపణి భారత సైన్యానికి అందింది. ఇది వైమానిక రక్షణ వ్యవస్థలను సరిహద్దు ప్రాంతాలలో వేగవంతమైన, ఖచ్చితమైన వైమానిక రక్షణ కోసం ప్రత్యేకంగా మోహరిస్తున్నారు. ఇగ్లా-ఎస్ అనేది ఒక %పీూచీూూణూ% అంటే మ్యాన్-పోర్టబుల్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్, దీనిని సైనికులు తమ భుజాలపై ఉంచుకుని కాల్చవచ్చు. ఇది ఆకాశంలో స్వల్ప-శ్రేణి లక్ష్యాలను కూల్చి వేసేందుకు ఉపయోగించడం జరుగుతుంది. గత కొన్ని దశాబ్దాలుగా, భారతదేశ సాయుధ దళాలు (సైన్యం, వైమానిక దళం) రష్యాకు చెందిన ఈ ఇగ్లా క్షిపణిని ఉపయోగిస్తున్నాయి. కానీ ఇప్పుడు ఇవి చాలా పాతవి అయ్యాయి. ఈ నేపథ్యంలో అత్యాధునిక అయుధాన్ని భారత్‌కు సమకూర్చుతోంది రష్యా. ఇగ్లా పరిధి 3-4 కిలోమీటర్లు కానీ కొత్త ఇగ్లా-ఎస్ పరిధి ఆరు (6) కిలోమీటర్లు. ఇది వైమానిక రక్షణ వ్యవస్థలో చివరి క్షిపణి. ఇది శత్రు డ్రోన్లు, ఫైటర్ జెట్‌లు, హెలికాప్టర్లు, క్షిపణులను కూల్చివేయగలదు. దాని దాడి తప్పిపోతే శత్రువు దాడి ఖాయం అని భావించవచ్చు. అందుకే దీనిని ఒక ముఖ్యమైన వాయు రక్షణ వ్యవస్థగా పరిగణిస్తారు. రష్యాకు చెందిన రోసోబోరోనెక్స్‌పోర్ట్ కంపెనీ ఇప్పుడు ఈ క్షిపణి వ్యవస్థను భారతదేశంలోనే ఒక భారతీయ కంపెనీతో కలిసి తయారు చేయడానికి సన్నాహాలు చేస్తోంది.భారతదేశ భద్రతా అవసరాలు వేగంగా మారుతున్న తరుణంలో, డ్రోన్ దాడులు, సరిహద్దు వైమానిక ముప్పులను ఎదుర్కోవడానికి సంసిద్ధత అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఇగ్లా-ఎస్ మోహరింపుతో, భారత సైన్యం ఇప్పుడు వేగంగా స్పందించే సామర్థ్యాన్ని పొందింది. పరిమిత వనరులు ఉన్నప్పటికీ ప్రధాన ముప్పులను నివారించే వ్యూహాలు సాధ్యమయ్యాయి. ఇది డిఫెన్స్ ఇన్ డెప్త్ అంటే లేయర్డ్ సెక్యూరిటీ సిస్టమ్‌ను అమలు చేయడంలో సహాయపడుతుంది. ఈ క్షిపణి వ్యవస్థను మోహరించడం వల్ల పాకిస్తాన్ పశ్చిమ సరిహద్దుపై సైనిక ఒత్తిడి మరింత బలపడింది. ఇది కాకుండా, చైనా డ్రోన్, నిఘా కార్యకలాపాలకు ప్రతిస్పందనగా ఇది ఒక వ్యూహాత్మక అడుగు కూడా.

## నేడు రాష్ట్రంలో నితిన్ గడ్కరీ పర్యటన

మొదటిపేజీ తరువాయి..

సాయంత్రం 4 గంటలకు బీహెచ్ఈఎల్ వద్ద నిర్మించిన ఫ్లై ఓవర్ సందర్శించి ప్రారంభిస్తారు. సాయంత్రం 4.30కి అక్కడ నుంచి బయలుదేరి బేగంపేట్ ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుంచి సాయంత్రం 5 గంటలకు అంబర్ పేట్ ఫ్లై ఓవర్ చేరుకొని విజిట్ చేస్తారు. సాయంత్రం 5.30 కి అంబర్ పేట్ ఫ్లై ఓవర్ ప్రారంభిస్తారు. సాయంత్రం 6 గంటలకు అంబర్ పేట మున్సిపల్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన సభలో పాల్గొంటారు. వర్చువల్ గా పలు జాతీయ రహదారులను ప్రారంభించి జాతికి అంకితం చేయడంతో పాటు మరికొన్నింటికి శంకుస్థాపన చేస్తారు. తిరిగి రాత్రి 7 గంటలకు బేగంపేట్ ఎయిర్ పోర్టుకు చేరుకొని ఢిల్లీ బయలుదేరి వెళ్తారు. ఆదిలాబాద్ జిల్లా కాగజ్ నగర్ ఎక్స్ రోడ్ వద్ద కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ 3 వేల 694 కోట్ల రూపాయల 5 ప్రాజెక్టులను ప్రారంభిస్తారు. నిర్మల్ %-% ఖానాపూర్ మధ్య 17.79 కిలో మీటర్ల మేర రోడ్డు వెడల్పు పనులు పూర్తి మంచిర్యాల్-రేపల్లెవాడ మధ్యలో 42 కి.మీ. మేర రూ. 2001 కోట్లతో 4 లేనింగ్ పనులు పూర్తి రేపల్లె నుంచి మహారాష్ట్ర సరిహద్దు వరకు 52.6 కి.మీ మేర రూ. 1,525 కోట్లతో 4 లేన్ల రోడ్ ప్రారంభోత్సవంనాగ్ పూర్-హైదరాబాద్ సెక్షన్ లో కడ్తాల్ వద్ద రూ. 23.54 కోట్లతో 6 లేన్ అండర్ పాస్4వ నెంబర్ జాతీయ రహదారిపై నాగ్ పూర్-హైదరాబాద్ సెక్షన్ లో సర్వీస్ రోడ్లు, జంక్షన్ల మార్పు పూర్తి

సాయంత్ర హైదరాబాద్ వచ్చాక ప్రారంభించే ప్రాజెక్టులు ఇవే.

202వ నెంబరు జాతీయ రహదారిపై హైదరాబాద్ లోని అంబర్ పేట 6 నం. జంక్షన్ వద్ద.. 1.47 కిలోమీటర్ల మేర రూ. 415 కోట్లతో నిర్మించిన ఫ్లైఓవర్ కు ప్రారంభోత్సవం

44వ నెంబరు జాతీయ రహదారిపై నాగ్ పూర్-హైదరాబాద్ సెక్షన్ లో 1. ఆరాంఘర్ %-% శంషాబాద్ మధ్యలో 10 కిలోమీటర్ల మేర 6 లేనింగ్ కు భూమిపూజ

44 వ నెంబరు జాతీయ రహదారిపై నాగ్ పూర్ %-% హైదరాబాద్ సెక్షన్ లో మెదక్ జిల్లా రెడ్డిపల్లి జంక్షన్ వద్ద.. 6లేన్ అండర్ పాస్, సర్వీస్ రోడ్డును ప్రారంభోత్సవం

## ఆర్టీసీ నేతలతో చర్చలకు సిద్ధం

మొదటిపేజీ తరువాయి..

పరిష్కరించుకుంటాం. చర్చలకు సిద్ధమని ఆర్టీసీ ఉద్యోగులు కూడా అన్నారు. రవాణా వ్యవస్థ బాగుండాలని కొత్త బస్సులు కొనుగోలు చేశాం. ఆర్టీసీ మనందరిది, మన సంస్థను మనమే కాపాడుకోవాలని అన్నారు. ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. 10 సంవత్సరాలుగా ఆర్టీసీ నిర్వీర్యం అయిపోయి ఇప్పుడిప్పుడే లాభాల బాటలో నడుస్తుందన్నారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఇబ్బందికర పరిస్థితులు కలిగే విధంగా చేయవద్దని విజ్ఞప్తి చేశారు.

## తెరుచుకున్న బద్రీనాథ్ ఆలయం

మొదటిపేజీ తరువాయి..

మందికిపైగా భక్తులు బద్రీనాథ్ ధామ్ చేరుకున్నారు. ఇక, ఆలయ ద్వారాలను తెరిచిన సందర్భంగా.. ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. దాదాపు 40 క్వింటాళ్ల బంతిపువ్వులతో అందంగా తీర్చిదిద్దారు. ఛార్‌దామ్ యాత్రలో ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన కేదార్‌నాథ్ ఆలయ ద్వారాలు శుక్రవారం (మే 2న) ఉదయం 7 గంటలకు తెరుచుకున్న విషయం తెలిసిందే. అంతకుముందు అక్షయ తృతీయ రోజున (ఏప్రిల్ 30న) గంగోత్రి, యమునోత్రి ఆలయ ద్వారాలు తెరుచుకున్నాయి. ఈ సందర్భంగా బద్రినాథ్ చేరుకున్న ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ ధామి ఆలయ తలుపులు తెరిచిన తర్వాత స్వామివారిని దర్శించుకుని.. ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడారు. సీఎం ధామి మీడియాతో మాట్లాడుతూ ... "ఈ రోజు చాలా పవిత్రమైన రోజు. ఇవాళ బద్రినాథుడి ద్వారాలు తెరుచుకున్నాయి. ఉత్తరాఖండ్ పవిత్ర భూమికి చేరుకున్న యాత్రికులందరినీ నేను స్వాగతిస్తున్నాను. యాత్రికులందరి ప్రయాణం సజావుగా పూర్తి కావాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను. అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ప్రధాని మోదీ నాయకత్వంలో బద్రినాథుడి ఆలయ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.నిన్న జోషిమఠ్ నిర్మాణం, భద్రతా పనుల కోసం మేము ప్రధాని, హోంమంత్రిని అభ్యర్థించాం. వివిధ అభివృద్ధి పనులకు మాకు నిధులు ఇవ్వాలని కోరాం. మా అభ్యర్థన మేరకు రూ. 1700 కోట్లు ఇచ్చేందుకు ఆమోదించారు. అందులో మొదటి విడతగా రూ. 292 కోట్లు నిన్న విడుదలయ్యాయి. ఇందుకుగాను ప్రధాని,హోంమంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అని ముఖ్యమంత్రి ధామి అన్నారు.ఇక, ఇటీవల జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తమయ్యాయి. చార్‌ధామ్ యాత్రకు పోలీసులు, భద్రతా బలగాలు భారీ బందోబస్తు కల్పించాయి. అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని భక్తులకు అధికారులు సూచిస్తున్నారు.

## హైకోర్టు సిట్టింగ్ జడ్జి కన్నుమూత

మొదటిపేజీ తరువాయి..

కుటుంబ సభ్యులు తెలిపారు. జస్టిస్ ప్రియదర్శిని మృతి పట్ల హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్, ఇతర న్యాయమూర్తులు, న్యాయవాదులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. 1995లో న్యాయవాదిగా తన వృత్తిని ప్రారంభించిన జస్టిస్ ప్రియదర్శిని, విశాఖపట్నంలో సివిల్, క్రిమినల్, లేబర్ లా, వైవాహిక వివాదాలకు సంబంధించిన కేసులను వాదించారు. 2008 నవంబర్‌లో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా జిల్లా జడ్జిగా ఎంపికై న్యాయ సేవలో చేరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో అదనపు జిల్లా జడ్జిగా సేవలందించారు. అనంతరం పదోన్నతి పొంది, 2022 మార్చి 24న తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. సీనియారిటీ ప్రకారం ఆమె 16వ స్థానంలో ఉన్నారు. వచ్చే ఏడాది ఆమె పదవీ విరమణ చేయాల్సి ఉంది.విశాఖపట్నం ఎన్‌బీఎం లా కాలేజీ నుంచి న్యాయశాస్త్రంలో పట్టా పొందిన ఆమె, ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి లేబర్ అండ్ ఇండస్ట్రియల్ లాలో ఎల్ఎల్ఎం పూర్తి చేశారు. అంతకుముందు సోషియాలజీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, పొలిటికల్ సైన్స్‌లలో మాస్టర్స్ డిగ్రీలు కూడా పొందారు. ఆమె తండ్రి మాతురి అప్పారావు వాణిజ్య పన్నుల శాఖ అధికారిగా పనిచేశారు. జస్టిస్ ప్రియదర్శినికి భర్త డాక్టర్ కె. విజయ్ కుమార్, ఇద్దరు కుమారులు నిఖిల్, అఖిల్ ఉన్నారు.

## త్వరలో పెరగనున్న మెట్రో రైలు ఛార్జీలు!

మొదటిపేజీ తరువాయి..

టీ, హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ కసరత్తు చేస్తోంది. ఛార్జీలు పెంచబోతున్నట్లు ఇప్పటికే మెట్రో నిర్వాహణ సంస్థలు రాష్ట ప్రభుత్వానికి లేఖలు రాసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం మెట్రోలో కనిష్ఠ టికెట్ రూ.10, గరిష్ఠ టికెట్ రూ.60 ఉంది. గరిష్ఠం రూ.75 వరకు పెరిగే ఛాన్స్ ఉంది.మెట్రో ఆపరేషన్స్, మాల్స్ అద్దెలు, ప్రకటనల ద్వారా ఏటా రూ.1500 కోట్ల వరకు ఆదాయం మెట్రోకు సమకూరుతోంది. మెట్రో నిర్వహణ, బ్యాంకు రుణాలపై వడ్డీ చెల్లింపులు తదితర ఖర్చులన్నీ కలిపి రూ.2 వేల కోట్ల వరకు వ్యయం అవుతోందని హైదరాబాద్ మెట్రో వర్గాలు చెబుతున్నాయి. గత ఆర్థిక సంవత్సరం ముగిసే వరకు రూ.6,500 కోట్ల నష్టం వచ్చినట్లు హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ వర్గాలు పేర్కొన్నాయి. స్టేషన్లు, ప్రకటనలు, మాల్స్‌లో రిటైల్ స్పేస్ లీజ్‌తో ఆదాయ మార్గాలను మెరుగుపర్చుకోవడానికి సంస్థ నిరంతర ప్రయత్నాలు చేస్తున్నా ఆశించినంతగా ఫలితాలు ఉండటం లేదు.ప్రతి సంవత్సరం నష్టాలు పెరుగుతుండటం, ఇటీవల బెంగళూరులో మెట్రో ఛార్జీలు 44 శాతం పెరగడంతో హైదరాబాద్ మెట్రో సైతం ఛార్జీల పెంపు కసరత్తు మొదలు పెట్టింది. ప్రస్తుతం కనిష్ఠ ఛార్జీ రూ.10. గరిష్ఠంగా ఛారీలు రూ.60 ఉన్నాయి. దీనిపై ఎంత పెంచితే వినియోగదారులు భరించగలుగుతారు? ఎప్పుడు పెంచాలి? మొదట పెంచి ఆ తర్వాత తగ్గించాలా? ఇలా పలు కోణాల్లో మెట్రో సంస్థ యోచిస్తోంది. ఇప్పటికే రూ.59తో ఉన్న హాలిడే సేవర్ కార్డును రద్దు కూడా చేసింది.

# ఒకే కుటుంబంలో అక్కచెల్లెళ్ళు మృతి విచారకరం



ఖానాపూర్ మే 4 (ప్రజాజ్యోతి) : గిరిజన సామాజిక వర్గానికి చెందిన మధ్యతరగతిలోని ఒకే కుటుంబంలో అక్కాచెల్లెళ్లు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని తమ హృదయం కలచి వేసిందని అన్నారు.

- ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా అండగా ఉంటాం
- 20 వేల ఆర్థిక సహాయం - ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం
- ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్

ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాజీ ఎమ్మెల్యే రేఖ శ్యాం నాయక్‌తో కలిసి బాధిత కుటుంబాన్ని ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలోని పెంబి మండలంలోని లోతర్ర తాండకు చెందిన విద్య కుసుమాలు పరీక్షలు రాసి తిరుగు ప్రయాణంలో నిజామాబాద్ జిల్లా జక్రాన్ పల్లి మండలం అర్గుల్ గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో బాణావత్ అశ్విని, మంజుల మృతి కుటుంబానికి తీరని లోటు అన్నారు. శోకసముద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి, 20వేల ఆర్థిక సహాయం అందజే శారు ప్రభు



త్వపరంగా అన్ని విధాల ఆదుకుంటామని ఇందిరమ్మ ఇల్లును కేటాయిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పడగల భూమన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు పుప్పాల శంకర్ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్‌ల కేటాయింపులలో అవినీతి

ఇందిరమ్మ ఇండ్లయినా సజావుగా లబ్ధిదారులకు అందేనా

ఖానాపూర్ మే 4( ప్రజా జ్యోతి) : తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో సరైన లబ్ధిదారులకు అందేనా అని ఖానాపూర్ ప్రాంత వాసులు ఆరోపిస్తున్నారు గతంలో పట్టణంలోని కొమరం భీం చౌరస్తాలో కేటాయించిన డబుల్ బెడ్ రూమ్లలో అంతులేని అవినీతి జరిగి 50వేల నుండి రెండు లక్షల వరకు లబ్ధిదారుల నుండి సేకరించి నిబంధనలకు వ్యతిరేకంగా ఇల్లు కేటాయించారని విమర్శలు ఉన్నాయి.

ఈ మేరకు లబ్ధిదారులు పట్టణ మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ధర్నాలు చేసి జిల్లా కలెక్టర్ తో పాటు హైకోర్టు కూడా ఆశ్రయించారు ఈ మేరకు కలెక్టర్ ఆదేశానుసారం విచారణ జరిపిన ఇప్పటికీ వాటిని వ్యక్తపరచకపోవడం పట్ల ఇండ్లు అందని అర్హులైన లబ్ధిదారులు ఆవేదన చెందుతూనే ఉన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం మారి పేదింటి వారి సొంతింటి కల నెరవేస్తామన్న దృక్పథంతో ఖానాపూర్ నియోజకవర్గానికి 3వేల 6వందల ఇండ్లు మంజూరు చేశారు దీనికి పట్టణ స్థాయిలో మున్సిపల్, పల్లెలలో పంచాయతీ కార్యదర్శులు స్పెషల్ ఆఫీసర్లు ఎంపీడీవో ఎంపీవో ఆధ్వర్యంలో ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేసి తొలి దశ జాబితాను తయారు చేశారు ఇక ఇండ్ల మంజూరి పూర్తయి శంకుస్థాపనలకు పునాదులు వేస్తున్న తరుణంలో కొంతమంది లబ్ధిదారులు తమకు ఇల్లు రాలేదంటూ వాపోతున్నారు ఇందిరమ్మ ఇండ్లలో సైతం పర్సీకార్లు అవినీతికి పాల్పడుతున్నట్లు ఆరోపణలు పైపైకి వినిపిస్తున్నాయి ఏదేమైనా గతంలో జరిగిన డబుల్ బెడ్ రూమ్ల విధానంల కాకుండా స్వచ్ఛమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని స్థానికులు కోరుతున్నారు.

**ఇందిరమ్మ ఇండ్ల పేరా అవినీతికి పాల్పడితే సహించేది లేదు**
**- ఎమ్మెల్యే బొజ్జు పటేల్ వెల్లడి**

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పథకాన్ని పారదర్శకంగా తీసుకొని అవినీతి అక్రమాలకు తావు లేకుండా లబ్ధిదారులను ఎంపిక చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అన్నారు ఇందిరమ్మ ఇండ్లలో ఎవరైనా అవినీతికి అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని స్పష్టం చేశారు నిరుపేద నిజమైన పూరి గుడిసెల్లో నివసిస్తున్న వారిని మొదటి ప్రాధాన్యంగా తీసుకొని ఇందిరమ్మ కమిటీలతో పాటు సంబంధిత అధికారుల పూర్తిస్థాయి విచారణ అనంతరం ఇల్లు కేటాయిస్తామని ఎమ్మెల్యే అన్నారు నిబంధనకు వ్యతిరేకంగా అధికారులు గానీ ఇందిరమ్మ కమిటీలు కానీ వ్యవహరించినట్లయితే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రతి సమావేశాల్లో నక్కి ఒక్కడిస్తున్న ఎమ్మెల్యే బొజ్జపటేల్ రానున్న ఇందిరమ్మ జాబితా నిర్మాణాల్లో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో ఎమ్మెల్యే ఎలాంటి చర్యలు చేపట్టన్నారో వేచి చూడాల్సిందే నని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు.

# నర్సంపేట మార్కెట్ యార్డ్‌ను సందర్శించిన:జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



నర్సంపేట, మే 4, ప్రజాజ్యోతి : నర్సంపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో గల పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదివారం పరిశీలించారు.

ఇటీవల అకాల వర్షాల కారణంగా ధాన్యం తడిసినట్లు వచ్చిన వార్తల నేపథ్యంలో, మార్కెట్‌లో అధికారులు, రైతులు తీసుకుంటున్న జాగ్రత్తలను కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "అకాల వర్షాల ప్రభావం నుంచి ధాన్యాన్ని రక్షించేందుకు రైతులు టార్పాలిన్ కప్పి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టి, పాడి క్లీనర్ ద్వారా శుభ్రపరచి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ కొనుగోలు కేంద్రాల నిర్వహణ, సిబ్బంది పనితీరు, ధాన్యం నాణ్యత, రైతుల అవసరాలు, డబ్బు చెల్లింపులు తదితర అంశాలను పరిశీలించారు. ధాన్యాన్ని వేగవంతంగా మిల్లులకు తరలించాలని అధికారుల కలెక్టర్ ఆదేశించారు. కేంద్రాలలో ప్యాడి క్లీనర్ లు, గన్ని బ్యాగులు, తాగునీరును అందుబాటులో ఉంచాలని సూచించారు.రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. ధాన్యం రవాణాకు సరిపడా వాహనాలను,ధాన్యం ఎగుమతులు,దిగుమతులు వెంటనే జరిగేలా అవసరమైన హమాలీలను సమకూర్చుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన రెండు రోజుల్లోనే రైతుల ఖాతాలో డబ్బులు జమ



అయ్యేవిధంగా ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి నీరజ, జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, జిల్లా మేనేజర్ సంధ్యారాణి, ఆర్డీఓ ఉమారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, కార్యదర్శి జి.రెడ్డి, తహసీల్దార్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# మెగా ఉచిత వైద్య శిబిరంకు విశేషస్పందన

రావూరి నారాయణ, వరలక్ష్మిల జ్ఞాపకార్థంగా వారి కుమారుడు రావూరి వెంకట్రామయ్య ఆధ్వర్యంలో వైద్యశిబిరం ఏర్పాటు



గార్ల, మే 4 (ప్రజా జ్యోతి) : గార్ల మండలం పరిధి లో గల బుద్దారం గ్రామం లో కీర్తిశేషులు రావురి నారాయణ వరలక్ష్మి జ్ఞాపకార్థంతో వారి కుమారుడు రావూరి వెంకట్రామయ్య, ఆధ్వర్యంలో గార్ల మండలం బుద్ధారం గ్రామంలో స్థంబాద్రి హాస్పిటల్, స్పెషలిస్ట్ డాక్టర్లు మరియు 50 మంది సిబ్బందితో, ఉచిత వైద్యంతో పాటు మందుల పంపిణీ కూడా చేశారు. వైద్యులు క్యాన్సర్, న్యూరాలజీ, కార్డియాలజీ, ఆర్థోపెడిక్, యూరాలజీజనరల్ మెడిసిన్, పాల్గొని అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి చేసి చికిత్స తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. డాక్టర్లు వివిధ రకాల హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీస్, క్యాష్ లెస్ ట్రీట్మెంట్ సౌకర్యం కల్పించేటట్లు సౌకర్యం చేకూర్చారు. ఉచిత మెగా హెల్త్ క్యాంప్ కు వివిధ గ్రామాలు,తండాల నుండి సుమారు 360 మంది వరకు పాల్గొనడం, దాదాపు 65 వేల రూపాయల మందుల పంపిణీ చేశారు. విశేష స్పందన, రావడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు, పెద్దలు, ప్రజా ప్రతినిధులు అధికారులు రిటైర్మెంట్ డిఎం హెచ్ ఓ మాధవరావు, ఎస్.వెంకట్ రెడ్డి, ఎలమంచిలి వెంకటేశ్వరరావు, పి రమేష్ బాబు, ఆళ్ల సాంబశివరావు, జితేందర్ జైన్, తదితరులు గ్రామ పెద్దలు, పాల్గొన్నారు. భవిష్యత్తులో రావూరి వారిచే ఇంకా ఉచితంగా వైద్య సహాయ సహకారాలు ఇతర సేవా



కార్యక్రమంలో చేస్తామని ప్రజలను ఉద్దేశించి రావూరి కుటుంబీకులు బంధువులు తెలిపారు.

# మోడీ పాలనలో ప్రమాదపు అంచున ప్రజాస్వామ్యం

- ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజా ఉద్యమాలే శరణ్యం
- ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

నర్సంపేట, మే 4, ప్రజాజ్యోతి : బిజెపి మోడీ పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదం అంచున నిలిచిందని భారత రాజ్యాంగ పరిరక్షించి దేశాన్ని కాపాడడానికి, వినాశనకర విధానాలను వ్యతిరేకిస్తూ క్షేత్రస్థాయిలో ప్రజలను అప్రమత్తం చేసేందుకు కార్యకర్తల కృషి చేయాలని ఎంసిపిఐ (యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ కార్యదర్శి పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో వచ్చిన హామీలను అమలు చేయాలని ప్రజలను సమీకరించి ఎక్కడికక్కడ పోరాటాలు చేపట్టాలని కోరారు. ఈరోజు ఎంసిపిఐ(యు నర్సంపేట డివిజన్ కమిటీ సమావేశం డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అధ్యక్షతన నర్సంపేటలోని ఓంకార్ భవన్‌లో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశంలో బిజెపి మోడీ ప్రభుత్వం లౌకిక ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలు ఇచ్చి నియంతృత్వ పోకడలతో మతం పేరుతో రాజకీయాలు చేస్తూ గత ఎన్నికల ముందు ఇచ్చిన




హామీలను తుంగలో తొక్కి ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ ప్రజలపై భారాలు వేస్తున్నారని నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్నారని దేశభద్రతను ప్రజలను కాపాడడం విఫలం చెబుతున్నారని అందుకు ప్రత్యక్ష నిదర్శనమే పహెల్గాంలో పర్యటకులపై ఉగ్రవాదుల దాడి అని అలాగే వ్యవసాయక దేశాన్ని కార్పొరేట్ దోపిడీ దేశంగా మార్చి వేశారని రైతుల కూలీల కార్మిక హక్కులు కాల రాశారని ఆందోళన వ్యక్తం చేశారు.ఇలాంటి పరిస్థితిలో బిజెపి మోడీ పాలన నుంచి దేశాన్ని కాపాడడానికి క్షేత్రస్థాయిలో ప్రజలను చైతన్య పరచాలని పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేయాలని ఎక్కడికి అక్కడ ఆందోళనలు చేపట్టాలని కోరారు. అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న కుసుంభ బాబురావు నాగెల్లి కొంరయ్య డివిజన్ నాయకులు కేశెట్టి సదానందం గాజుల వెంకటయ్య ఏఐసిటియు జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ మాసుక్ ఏఐఎఫ్డిఎస్ జిల్లా నాయకుడు మార్త నాగరాజు లతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుంటాల మండలంలో భూభారతి పైలట్ ప్రాజెక్ట్

**- 16 గ్రామాల్లో ఈనెల 5 నుంచి 20వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు**



నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 4, (ప్రజాజ్యోతి) : భూభారతి నూతన రెవెన్యూ చట్టం అమలులో భాగంగా కుంటాల మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు మండలంలోని 16 గ్రామాల్లో ఈ నెల 5వ తేదీ నుంచి 20వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు మూడు ప్రత్యేక బృందాలను నియమించామని తెలిపారు. భూములకు సంబంధించిన సమస్యలు, పాత రికార్డుల సమస్యలు, పేరుమార్పులు వంటి అంశాలను స్థానిక ప్రజలు ఈ సదస్సుల్లో దరఖాస్తుల రూపంలో ఇవ్వొచ్చని సూచించారు. ప్రతి రోజు ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు రెవెన్యూ అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. జూన్ 2వ తేదీ వరకు పైలట్ ప్రాజెక్ట్ కింద అందిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు నిరంతరం కృషి చేయాలని, అవసరమైన కార్యాచరణను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. భూభారతి అమలుతో ప్రజలకు తక్షణ సత్వర సేవలు అందేలా చర్యలు చేపడతామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు..

**- ఘనంగా సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్..**
**- సింగరేణి పాఠశాల గొప్పతనాన్ని గుర్తు చేసుకున్న విద్యార్థులు..**




మందమర్రి, మే 04 (ప్రజాజ్యోతి) : మందమర్రి పట్టణంలోని సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరుపుకొన్నారు. 1999 -2000 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు తమ సిల్వర్ జూబ్లీ వేడుకలకు ముందుగా ఎక్కడెక్కడో ఉన్న స్నేహితులు స్థానిక పాఠశాలకు చేరుకున్నారు. గురువులు కూడా వారి విద్యార్థుల బాగోగులు తెలుసుకోవడానికి వారికి ఆశీస్సులు అందించడానికి పాఠశాలకు చేరుకున్నారు. గురువులకు వందనాలు తెలుపుతూ వారిని ఘనంగా సత్కరించారు. సింగరేణి పాఠశాలలో చదువుకొని 25 వసంతాలు పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అత్యంత ఘనంగా నిర్వహించారు. సింగరేణి పాఠశాల గొప్పదనాన్ని, వారు చదువుకున్న నాటి స్మృతులను గుర్తు చేసుకుంటూ అందరూ ఆహ్లాదంగా ఆనందంగా గడిపారు.

# సమ్మర్ క్యాంపుని వినియోగించుకోవాలి

**సింగిల్ విండో చైర్మన్ అలీ బిన్ హైమద్**





కొమరం భీం జిల్లా ప్రతినిధి మే 4 ప్రజా జ్యోతి : వేసవికాలంలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని నెట్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సింగిల్ విండో చైర్మన్ అలీ బిన్ అహ్మద్ జిల్లా కేంద్రంలోని గిరిజన మోడల్ స్పోర్ట్స్ స్కూల్లో నెట్ బాలన్స్ సమ్మర్ క్యాంప్ ను ప్రారంభించారు సందర్భంగా మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులు సెల్ ఫోన్ లకు అలవాటు కాకుండా ఆటలు ఎంతో దోహదపడతాయని తెలిపారు కార్యక్రమంలో నెట్ బ్యాలెన్స్ కార్యదర్శి తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# గద్దర్ ఐకాన్ అవార్డు అందుకున్న అంతడుపుల నాగరాజు..



మందమర్రి, మే 04 ( పజాజ్యోతి) : మందమర్రి తెలంగాణ ధూమ్ ధామ్ వ్యవస్థాపకులు నల్ల నేల ముద్దు బిడ్డ అంతడుపుల నాగరాజు గద్దర్ ఐకాన్ అవార్డు అందుకున్నట్లు ప్రకటన ద్వారా తెలిపారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో తమ ఆట పాటలతో తెలంగాణ ఉద్యమాన్ని ఉధృతం చేసిన ప్రజా కవులను కళాకారులను గుర్తించి సాయి అలేఖ్య సాంస్కృతిక సంఘ సేవ సంస్థ ఆధ్వర్యంలో శనివారం భాస్కర ఆడిటోరియం వేదికగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాల చారి, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల గద్దర్, అలేఖ్యలు పాల్గొన్నారు. పట్టణానికి చెందిన అంతడుపుల నాగరాజు గద్దర్ ఐకాన్ అవార్డ్ అందుకున్నారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ప్రజా యుద్ధ నౌక గద్దర్ అవార్డును అందుకోవడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.


# ఆధ్యాత్మికత చింతనతోనే ప్రశాంతత

**- బోనాలు, నవగ్రహ ధ్వజ స్తంభ ప్రతిష్టాపన మహోత్సవంలో**
**- ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్**



ఖానాపూర్ మే 4(ప్రజా జ్యోతి) : ఆధ్యాత్మిక చింతన భక్తి భావనతోటే మానవాళికి ప్రశాంతత కలుగుతుందని ఎమ్మెల్యే బొజ్జో పటేల్ అన్నారు. ఖానాపూర్ నియోజకవర్గంలోని కడెం మండలంలోని పెద్ద బెల్లాల్ గ్రామంలో జరిగిన శ్రీ ఆంజనేయ స్వామి నవ గ్రహ,ధ్వజ స్తంభం ప్రతిష్టాపన అదే విధంగా ఎల్లగడప గ్రామంలో బోనాల పండుగలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల అభివృద్ధి తో పాటు పునరుద్ధరణకు నూతన ఆలయాల నిర్మాణాలకు ధూప దీప నైవేద్యాలకు స్వామివారి పూజలకు కృషి చేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లి వేడుకల్లో పాల్గొన్న ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్



ఖానాపూర్ మే 4 (ప్రజా జ్యోతి) : ఖానాపూర్ నియోజకవర్గం లోని ఖానాపూర్ పట్టణానికి చెందిన మాజీ సర్పంచ్ నేరళ్ల సత్యనారాయణ కుమారుని వివాహ వేడుకకు ఆదివారం ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాజీ ఎమ్మెల్యే రేఖ శ్యాం నాయక్ తో కలిసి పాల్గొన్నారు నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో ఖానాపూర్ పట్టణ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ జర్నలిస్ట్ అవార్డ్ అందుకున్న క్రాంతి



మందమర్రి, 04 (ప్రజాజ్యోతి) : మందమర్రి పట్టణానికి చెందిన పాత్రికేయుడు క్రాంతి కుమార్ ఉత్తమ జర్నలిస్ట్ అవార్డ్ అందుకున్నారు. తెలుగు సంస్కృతి సాహితి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ కేంద్రంగా నిర్వహించిన కార్యక్రమంలో క్రాంతి కుమార్ జాతీయ అవార్డ్ అందుకున్నారు.

ఉత్తమ జర్నలిస్ట్ అవార్డ్ అందుకున్న క్రాంతి కుమార్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చిన నేపథ్యంలో అవార్డ్ అందుకోవడం జరిగిందని ఈ అవార్డ్ మరింత బాధ్యతను పెంచిందని అన్నారు.

# పాముకాటుతో వివాహిత మృతి



కడెం, మే 4 (ప్రజా జ్యోతి) : పాముకాటుకు గురై వివాహిత మృతి చెందిన ఘటన కడెం మండలంలో చోటుచేసుకుంది. ఆదివారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కడెం మండల కేంద్రంలోని పెద్దూరు గ్రామా నికి చెందిన నేరెళ్ల రజిత(31) అనే వివాహిత ఆదివారం ఉదయం ఆమె ఇంటి సమీపంలో తోటకూర తెంపుతున్న క్రమంలో కుడిచేతు చూపుడు వేలు కు గుర్తుతెలియని పాము కా టు వేసింది. ఈ పాము కాటు వేయడాన్ని గమనించిన కు టుంబీకులు వెంటనే రజిత ను ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించి చికిత్సలు అందించారు. చికిత్స పొందుతూ రజి త మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతు రాలు రజిత భర్త దాసు,ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి వెల్లడించారు. ఎమ్మెల్యే ఆర్థిక సాయం : పాము కాటు గురై రజిత మృ తి చెందిన విషయం తెలుసు కున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు ప టేల్, తక్షణ సహాయంగా కాం గ్రెస్ నాయకుల ద్వారా ఆర్థిక సాయం అందచేశారు. పెద్దూర్ లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, పిల్లల పై చదువులకు తన వంతుగా బాధ్యతలు తీసు కుంటానని హామీ ఇచ్చారు. వా రి కుటుంబానికి ప్రగాఢ సాను భూతి వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో మార్కెట్ కమిటీ చై ర్మన్ పడగల భూషణ్, సతీష్ రెడ్డి, తుమ్మల మల్లేష్ తదిత రులు పాల్గొన్నారు.

# వేసవిలో వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు పాటించాలి

– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి టౌన్, మే 04 (ప్రజా జ్యోతి):** వేసవిలో భానుడి ప్రతాపం రోజు రోజుకి తీవ్రరూపం దాల్చి ప్రజలను అనారోగ్యానికి గురయ్యేలా చేస్తున్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడొక ప్రకటనలో తెలిపారు. వేసవికాలం ఎక్కువగా ఇబ్బంది పెట్టే సమస్య వడదెబ్బ, అధిక ఉష్ణోగ్రతలు, ఉక్కపోత కారణంగా బయట పనికి వెళ్లే వాళ్లే కాకుండ ఇంట్లో ఉండే వృద్ధులు, పిల్లలు సైతం వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా కొన్ని జాగ్రత్తలు పాటించి వడదెబ్బ తగలకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని కలెక్టర్ సూచించారు. ఉదయం నుండి 12 గంటల లోపే బయటి పనులు పూర్తి చేసుకోవాలని, అత్యవసరం అయితే తప్ప మధ్యాహ్న వేళల్లో బయటకు వెళ్లకపోవడం మంచిదని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వెళ్లవలసివస్తే నెత్తికి టోపి లేదా గొడుగు వెంట తీసుకువెళ్లాలనీ అన్నారు. వడదెబ్బ లక్షణాలు (తలనొప్పి, వాంతులు, మైకము, అధిక జ్వరం, తల తిరగడం, స్పృహ కోల్పోవడం) కనిపిస్తే వెంటనే వైద్య సహాయం తీసుకోవాలన్నారు. వడదెబ్బకు గురైనప్పుడు సరైన చర్యలు తీసుకోకపోతే ప్రాణాలు కూడా కోల్పోయే ప్రమాదం ఉంటుందనీ వేసవిలో వడదెబ్బ తగలకుండా ఉండాలంటే ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలన్నారు. ముఖ్యంగా చల్లటి నీరు, ఓఆర్ఎస్ ద్రావణం, పండ్ల రసాలు తీసుకోవడం, తేలికైన దుస్తులు ధరించడం చాలా ముఖ్యమన్నారు. పిల్లలు వృద్ధులు ఎండలో ఎక్కువసేపు ఉండకూడదనీ వీలైనంతవరకు ఇంట్లోనే ఉండటం మంచిదని సూచించారు.

# భగీరథుడి స్ఫూర్తితో సగరులు అభివృద్ధి చెందాలి

– బిసి సంక్షేమాధికారి శ్రీ రాములు

**నాగర్ కర్నూల్, మే 04 ప్రజా జ్యోతి** భగీరథుడి స్ఫూర్తితో సగరులు అభివృద్ధి చెందా లని బిసి సంక్షేమాధికారి శ్రీ రాములు అన్నారు. ఆదివారం భగీరథ మహర్షి జయంతి సందర్భంగా నాగర్ కర్నూల్ కలెక్టరేట్లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భగీరత మహర్షి జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో బిసి సంక్షేమాధికారి శ్రీ రాములు ముఖ్య అతిధిగా పాల్గొని భగీరథుడి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భగీరథుడి స్ఫూర్తితో సగరులు అభివృద్ధి చెందాలని, భగీరథుడి ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో నగరసంగం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**అడ్డాకుల. మే 004 (ప్రజా జ్యోతి)** అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు జహంగీర్ ఘోరి నూతన గృహ ప్రవేశము, విందు కార్యక్రమములో ఆదివారం దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ జడ్పిటిసి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో చైర్మన్ మద్దూరి జితేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు టి. శ్రీనివాస్ రెడ్డి, మండల మాజీ రైతు బంధు అధ్యక్షులు తిరుపతిరెడ్డి, మండల మాజీ కో ఆప్షన్ ఖాజాగోరి, నాయకులు చక్రపాణి రెడ్డి, భీమ్ రెడ్డి, బొడ్డు రమేష్, నరేందర్ రెడ్డి, ఆంజనేయులు, రఫీ, రాజు నాయక్, మన్నెంకొండ, ఎలుసరి బాలరాజు, డి.శ్రీనివాస్ యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, మహేష్ యాదవ్, కాటం శ్రీనివాస్ గౌడ్, శ్రీను, పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల తప్పుడు ప్రచారంపై సిఐ కనకయ్యకు ఫిర్యాదు



**నాగర్ కర్నూల్, (టౌన్)04 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియాలో కాంగ్రెస్ నాయకులపై,ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని టీ పి సి సి సభ్యుడు వల్లభ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు సి ఐ కనకయ్య కు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు చేసిన వారిలో మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎండి.హబీబ్, కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# అరుణాచల గిరి ప్రదర్శనకు ప్రత్యేక బస్సు

– డిపో మేనేజర్ యాదయ్య

**నాగర్ కర్నూల్, టౌన్ – మే 04 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూలు జిల్లా కేంద్రం నుండి అరుణాచల గిరి ప్రదర్శనకు ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సును నడుపుతున్నట్లు డి.ఎం యాదయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 10వ తేదీన సాయంత్రం 8 గంటలకు నాగర్ కర్నూల్



బస్ స్టేషన్ నుండి బస్సు బయలుదేరి కాణిపాకం, గోల్డెన్ టెంపుల్, అరుణాచలానికి చేరుకుని, తిరిగి 12 వ,తేది సాయంత్రం 6 గంటలకు బస్సు బయలుదేరుతుందని తెలిపారు. టిక్కెట్టు ధరలు పిల్లలకు 2,400,౼ ఎద్దలకు 3,600 ఉన్నట్లు ఆయన తెలిపారు.

# ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకే ఆపరేషన్ కగార్

– సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ




**నాగర్ కర్నూల్, మే 04 ప్రజా జ్యోతి** దేశంలో అటవీ ప్రాంతంలో ఉన్న ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకే ఆపరేషన్ కగార్ ను నిర్వహిస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మావోయిస్టులు శాంతి చర్చలకు సిద్ధమని పదేపదే చెబుతున్న బిజెపి ప్రభుత్వం పట్టించుకోకుండా మావోయిస్టులను అంతం చేయడమే లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. కర్రెగుట్ట చుట్టూ భారత బలగాలను దింపి మావోయిస్టుల పేరుతో ఆదివాసులను పొట్టన పెట్టుకుంటుందని,ఇప్పటికే 400 మంది పైగా ఆదివా సులను చంపివేశారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కుల జన గణన చేపడుతామని చెప్పినప్పటికీ నిర్దిష్ట సమయం చెప్పకపోవడం అంతర్యం ఏమిటో చెప్పాలని చిత్తశుద్ధితో ఎప్పటి లోపు చేస్తారో ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. వక్ఫ్ బోర్డ్ ఆస్తులను పరిశ్రమ నేతలకు అప్పగించేందుకే సవరణలు తీసుకువచ్చిందని ఆయన అన్నారు. అదేవిదంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి మహిళలకు ఉచిత బస్సు పథకం ఒకటే పూర్తిస్థాయిలో అమలు చేసిందని మిగతా వాటిని అమలు చేయడం లేదని అన్నారు. మే7 నుండి రాష్ట్రంలో ప్రపంచ అందాల పోటీలు నిర్వహిస్తామని దాని ద్వారా రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయని చెప్పడం సిగ్గుచేటని అందాల పోటీల ద్వారా పాశ్చాత్య సంస్కృతి రాజ్యమేలుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్. శ్రీనివాస్,దేశనాయక్,గీతలు పాల్గొన్నారు.

# జిల్లాలో నేటి నుంచి విద్యార్థులకు వేసవి శిబిరాలు

– జిల్లా వ్యాప్తంగా 29 పాఠశాలలు ఎంపిక, ఒక్కో పాఠశాలలో 100 మంది విద్యార్థులకు అవకాశం

– ఒక్కో పాఠశాలకు 50 వేలకు రూపాయలను రాష్ట్ర ప్రభుత్వ కేటాయింపు

– నాగర్ కర్నూలు జిల్లా డీఈవో రమేష్




**నాగర్ కర్నూల్ మే 4 ( ప్రజా జ్యోతి ప్రతినిధి)** నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో ఈనెల 5 నుంచి 19 వరకు విద్యార్థులకు వేసవి శిబిరాలు నిర్వహించనున్నారు. ఇందుకోసం జిల్లాలో 29 పాఠశాలలను ఎంపిక చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు. 6 నుంచి 9వ తరగతి విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లిష్, ఇండోర్ గేమ్స్, చిత్రలేఖనం, పెయింటింగ్స్, యోగా, కంప్యూటర్ విద్య, ఆర్ట్ అండ్ క్రాఫ్, కమ్యూనికేషన్ స్కిల్స్, యోగా, చేతిరాత తదితర అంశాల్లో శిక్షణ ఇవ్వనున్నారు.

**ఉదయం 8 నుంచి 11 గంటల వరకు**

వేసవి శిబిరాల కోసం జిల్లాలో 29 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను ఎంపిక చేసిన, ఒక్కో శిబిరంలో 100 మంది విద్యార్థుల చొప్పున, 2900 మంది విద్యార్థులకు అవకాశం కల్పిస్తారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రతిరోజు ఉదయం 8 నుంచి 11 గంటలవరకు శిబిరాలు కొనసాగుతాయి. విద్యార్థులకు అవసరమైన ఉపకరణాలను నిర్వాహకులే సమకూర్చుతారు.

**ఒక్కో శిబిరానికి నలుగురు వలంటీర్లు**

ఒక్కో వేసవి శిబిరంలో నలుగురు వలంటీర్లనుని యమించనున్నారు. హెచ్ఎం, సీనియర్ టీచర్ పర్యవేక్షణలో ఈశిబిరం కొనసాగనుంది. డీఈఓ, మండల విద్యాశాఖాధికారులు కూడా శిబిరాన్ని పర్యవేక్షిస్తారు. ఒక్కో వలంటీర్కు మూడు. 3వేలు చొప్పున చెల్లిస్తారు.

**విద్యార్థులకు స్నాక్స్**

వేసవి శిబిరాలకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టరేట్ సమగ్రశిక్ష నిధుల నుంచి రూ.14 లక్షల 50వేల నిధులు కేటాయించింది. ఒక్కో శిబిరానికి రూ.50 వేల చొప్పున నిధులు ఇవ్వనున్నారు. ఒక్కో విద్యార్థికి రోజుకు రూ.15 చొప్పున కేటాయించి స్నాక్స్ అందించనున్నారు. ఉడకపెట్టిన పల్లీలు, పండ్లు అందజేస్తారు. కుక్ను కూడా నియమించుకొని వీటిని అందించాల్సి ఉంటుంది. కుక్కు కూడా రెమ్యునరేషన్ చెల్లిస్తారు.డ్రాయింగ్కు కావాల్సిన చార్టులు, ఇండోర్ గేమ్స్కు సంబంధించిన ఉపకరణాలకు ఒక్కో విద్యార్థికి రూ.100 చొప్పున కేటాయించి ప్రధానోపాధ్యాయులు ఖర్చు చేస్తారు.

**ఈ పాఠశాలల్లో వేసవి శిబిరాలు..**

అచ్చంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జడ్పీహెచ్ఎస్ అచ్చంపేట బాలుర ఉన్నత పాఠశాల, జడ్.పి.హెచ్.ఎస్ అమ్రాబాద్ బాలుర, జడ్.పి.హెచ్.ఎస్ బల్మూర్, జడ్పీహెచ్ఎస్ చారగొండ, జడ్పీహెచ్ఎస్ జూపల్లి, జడ్.పి.హెచ్.ఎస్ మాచర్ల, జడ్పీహెచ్ఎస్ తాండ్ర, జడ్.పి.హెచ్.ఎస్ కోడేరు, జడ్పీహెచ్ఎస్ రాజాపూర్, జడ్పీహెచ్ఎస్ జిఎం కొల్లాపూర్, జడ్పీహెచ్ఎస్ బాలికల కొల్లాపూర్, జడ్పీహెచ్ఎస్ లింగాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల నాగర్ కర్నూల్, జడ్పీహెచ్ఎస్ బాలుర నాగర్ కర్నూల్, జడ్.పి.హెచ్.ఎస్ పదరా, జడ్.పి.హెచ్.ఎస్ నంది వడ్డేమాన్, జడ్.పి.హెచ్.ఎస్ దేవల్ తిరుమలాపూర్, జడ్పీహెచ్ఎస్ సాతాపూర్, జడ్పీహెచ్ఎస్ బాలుర పెంట్లవెల్లి, జడ్.పి.హెచ్.ఎస్ తాడూర్, జడ్పీహెచ్ఎస్ తెలకపల్లి, జడ్పీహెచ్ఎస్ తిమ్మాజీపేట తెలుగు మీడియం, జడ్.పి.హెచ్.ఎస్ ఉప్పునుంతల, జడ్.పి.హెచ్.ఎస్ ఘుజురా, జడ్పీహెచ్ఎస్ పోల్కంపల్లి, జడ్పీహెచ్ఎస్ పెద్దాపూర్, జడ్పీహెచ్ఎస్ వెల్దండ ఎంపిక చేసిన 29 పాఠశాలల్లో విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నారు.

**విద్యార్థులు వినియోగించుకోవాలి**

వేసవి శిబిరాలను 6 నుంచి 9వ తరగతి విద్యార్థులు వినియోగించుకోవాలి. శిబిరాలను సజావుగా నిర్వహించేలా ప్రధానోపాధ్యాయులు, సీనియర్ టీచర్లు చర్యలు తీసుకోవాలి. ఈ వేసవి శిక్షణా తరగతులను జిల్లాలో పకడ్బందీగా నిర్వహిస్తాం. జిల్లాలో 29 ప్రభుత్వ పాఠశాలలో ఎంపిక చేసిన ఒక్క పాఠశాలల్లో 100 విద్యార్థులకు అవకాశం కల్పించాం. ఒక్కో పాఠశాలకు 50 వేల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఆరు నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇచ్చేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం.గ్రామీణ ప్రాంత విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి షర్భద్దీన్**

**వేసవి శిఖరాలు స్పష్టమైన లక్ష్యాలను సాధించాలి**

ఈ వేసవి శిబిరం ద్వారా పిల్లలు ఏమి నేర్చుకోవాలి, ఏమి చేయగలరు, మరియు శిబిరం ముగిసే సమయానికి వారిలో ఎలాంటి మార్పులు రావాలి అనేవి స్పష్టంగా ఉండాలి. ఆసక్తికరమైన కార్యకలాపాలు,పిల్లల వయస్సు, ఆసక్తులకు అనుగుణంగా విభిన్న కార్యకలాపాలను నిర్వహించాలి. శిబిరం జరిగే స్థలం సురక్షితంగా ఉండాలి మరియు పిల్లలకు ఏ ప్రమాదం లేకుండా చూసుకోవాలి. తల్లిదండ్రులతో సమన్వయం శిబిరం గురించి తల్లిదండ్రులకు పూర్తి సమాచారం అందించాలి మరియు వారి అభిప్రాయాలను తెలుసుకోవాలి.సిబ్బంది పిల్లలతో ఎలా వ్యవహరించాలో, వారికి ఎలా సహాయం చేయాలనే దానిపై శిక్షణ ఇవ్వాలి. శిబిరం గురించి పిల్లలకు మరియు తల్లిదండ్రులకు తెలియజేయడం ద్వారా వారిని ఆకర్షించాలని డీఈవో రమేష్ పేర్కొన్నారు.

# భానుడి భగభగ !

– 45 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు

– జూన్ వరకు వడగాల్పుల ముప్పు

– డిజాస్టర్ మేనేజ్మెంట్ హెచ్చరిక





**నాగర్ కర్నూల్, మే 04ప్రజా జ్యోతి** భానుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు ఉదయం 9 -10 గంటలకే 38 నుంచి 40 డిగ్రీల వేడితో ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాడు.జిల్లాలో గత నాలుగు రోజులుగా సూర్యడు తన ప్రభావాన్ని చూపడమే గాక గరిష్టస్థాయిలో ఊష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.శనివారం పెద్దకొత్తపల్లి మండలంలో అత్యధికంగా 41.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది.ఒకవైపు ఎండలు,మరోవైపు కొన్ని చోట్ల ఈదురుగాలులతో కూడిన చిన్నపాటి అకాల వర్షాలు కురిస్తున్నాయి.అచంపేట్ నియోజకవర్గం పదరలో మండలంలో12.6 మిల్లీ మీటర్ల వర్షం కురువగా,వెల్దండ మండలంలో 7.0 మిల్లీమీటర్లు, కల్వకుర్తిలో 6.4 మిల్లీమీటర్లు,అమ్రాబాద్లో 1.8, తెలకపల్లి,తాడూరు మండలాలలో చిరుజల్లు కురిసాయి.ఎండ వేడిమి నుంచి తట్టుకోవడానికి గొడుగులు,తెల్లటి వస్త్రాలు వాడాలని వైద్యులు సలహాలు ఇస్తున్నారు,శరీరం డీ–హైడ్రేషన్ కు గురికాకుండా నీటిని ఎక్కువగా తాగాలని, ఎక్కువగా డీ–హైడ్రేషన్ అయినప్పుడు వెంటనే ఆసుపత్రికి వెళ్లాలని అధికారులు చెబుతున్నారు. ఎండ వేడినుండి ఉపశమనం పొందెందుకు ప్రజలు శీతల పానియాలు,కొబ్బరి బోండాలను తీసుకుంటున్నారు. -జూన్ వరకు తీవ్ర వడగాల్పుల ముప్పు :-ఇదిలాఉండగా రాష్ట్రంలోని 13 జిల్లాల్లో జూన్ వరకు తీవ్ర వడగాలుల ముప్పు ఉంటుందని డిజాస్టర్ మేనేజ్మెంట్ తెలిపింది. వడగాల్పుల ప్రభావం తీవ్రస్థాయిలో ఉంటుందని గర్భిణీలు, పిల్లలు,బాలింతలు, వృద్ధులు,రోగులు జాగ్రత్తలు తీసుకోవాలని డిజాస్టర్ మేనేజ్మెంట్ హెచ్చరికలు జారీ చేసాయి.ఉదయం 11-00 గంటల నుంచి మధ్యాహ్నం 3-00 గంటల మధ్య బయటకు వెళ్ళవద్దని నిపుణులు సూచిస్తున్నారు.గడచిన 24 గంటల్లో నాగర్ కర్నూల్ జిల్లా కిష్టంపల్లిలో 40.7 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత నమోదయింది. పెద్దకొత్తపల్లి మండల చిన్నపురావుపల్లిలో 40.6 డిగ్రీలు,నాగర్ కర్నూల్ మండలం తూడుకుర్తిలో కల్వకుర్తి లో 40.4 డిగ్రీలు,పెద్దకొత్తపల్లిలో 40.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.

# నీటి పరీక్ష కేంద్రాల వద్ద భద్రతను పరిశీలిస్తున్న మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ డి జానకి

విద్యార్థులు నిర్భయంగా పరీక్ష కేంద్రాలకు హాజరు కావాలి



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) ఏప్రిల్ 4:హా** నీట్ పరీక్ష కేంద్రం వద్ద భద్రతను పరిశీలిస్తున్న మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి.మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఎంవీఎస్ డిగ్రీహా కళాశాలలో ఎన్టీఆర్ డిగ్రీ కళాశాలలో ఆదివారం నాడు జిల్లా ఎస్పీ డి. జానకి నీట్ పరీక్ష కేంద్రాలను పరిశీలించి అనంతరం వారు మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా చూసుకోవాలని ఆమె తెలిపారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రత్యేక ట్రాఫిక్ సిబ్బందిని నియమించామని పరీక్ష కేంద్రాల వద్దహాశాంతి భద్రతలను కాపాడేందుకు అవసరమైన పోలీస్ సిబ్బందిని నియమించామని. విద్యార్థులు నిర్భయంగా పరీక్ష రాసుకోవచ్చునని ఎలాంటి వాటికి భయపడే అవసరం లేదని విద్యార్థులు నీట్ పరీక్ష కేంద్రాలకు హాజరయ్యేందుకు పోలీస్ శాఖ అన్ని రకాలుగా సహకరిస్తుందని ఆమె తెలిపారు.



# ఉరి వేసుకుని వ్యక్తి మృతి

**నాగర్ కర్నూల్, మే 04.ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ బీసీ కాలనీ లో ఉత్తరప్రదేశ్ కు చెందిన



ఒక వ్యక్తి ఫ్యాన్ కు ఉరి వేసుకుని చనిపోవడం సంఘటన చోటు చేసుకుంది.ఆదివారం ఉదయం స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# యువతిని కాపాడిన స్థానికులు



**నాగర్ కర్నూల్ -మే 04 (ప్రజా జ్యోతి)** ఇంటి వాళ్ళు తీవ్రంగా కొట్టడంతో తప్పించుకుని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బస్ స్టాండ్ పరిసర ప్రాంతాల్లో దిక్కుతోచని స్థితిలో తిరుగుతున్న ఓ మహిళను స్థానికులు గుర్తించి సఖి సెంటర్ కు సమాచారం ఇవ్వడం తో సఖి కేంద్రం సభ్యులు చేరదీసిన సఖి కేంద్రానికి తరలించారు.వివరాలు తెలియాల్సి ఉంది.

# పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలి

– పెద్దకొత్తపల్లి ఎస్ఐ వి సతీష్



**నాగర్ కర్నూల్, మే 04 ప్రజా జ్యోతి** వేసవి సెలవుల అదృష్ట పిల్లలపై తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పెద్ద కొత్తపల్లి ఎస్ఐ వి.సతీష్ అన్నారు.గురువారం పోతినేని చెరువులో ఈత కోసం సరదాకి వెళ్ళిన ముగ్గురు పసికందులు మరణించడం జరిగిందని, పిల్లలు సరదా కోసం ఈతకు,ఏదైనా పర్యాటక ప్రాంతానికి వెళ్లేటప్పుడు తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# బీసీల హక్కులను అణిచివేయడం బీసీల రిజర్వేషన్లు అనిచివేయడమే కాంగ్రెస్ చరిత్ర!



**భీమదేవరపల్లి మే 4 ప్రజా జ్యోతి :** భారతీయ జనతా పార్టీ భీమదేవరపల్లి మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముల్కనూర్ అంబేద్కర్ సర్కిల్ లో ప్రధాని నరేంద్ర మోడీ బీసీ కులగణన జనగణన చేసిన సందర్భంగా మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికీ పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ దేశంలో చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ని మించిన నాయకుడు లేరు, మోదీ కేంద్ర క్యాబినెట్ లో కులగణన, జనగణన చెపెట్టేందుకు ఆమోదం చేసినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలియజేసి 60.ఏండ్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ ఏనాడు దేశంలో కుల గణన చేపట్టలేదు. బీసీల హక్కులను కాలరాయడం. బీసీల హక్కులను అణిచివేయడం. బీసీల రిజర్వేషన్లు అనిచివేయడమే కాంగ్రెస్ చరిత్ర. కానీ నరేంద్ర మోదీ ప్రభుత్వం దేశంలో ఉన్న కులాల లెక్కలను జనాభా లెక్కలను తేల్చేందుకు కేంద్ర క్యాబినెట్ లో కులగణన - జనగణన చేసేందుకు ఆమోదం తెలిపి సంచలన నిర్ణయాలు తీసుకొని 78.ఏండ్ల స్వతంత్ర భారత్ లో రాజ్యాంగంలో దక్కవలిసిన కులాల ప్రాతిపదికన వాటా అట్టడుగు స్థాయి నోచుకోని అనేక చిరు కులాల గణనను లెక్కించి వారికి దక్కవలిసిన హక్కులను కట్టబెట్టేందుకు తీసుకొన్న చారిత్రాత్మక నిర్ణయం ప్రధాని నరేంద్ర మోదీ కి దేశంలోని సబ్బండ వర్గాల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపల్లి పృథ్వీరాజ్, జిల్లా నాయకులు ఊస కోయిల కిషన్ మండల నాయకులు దొంగల వేణు, కంకల సదానందం, సిద్ధమల్ల రమేష్, గంప సురేష్ మహిళా మోర్చా నాయకురాలు అంబీర్ కవిత, ములుగు సంపత్, అయితే సాయి, దొంగల రాణా ప్రతాప్, కాలేరు వికాస్, ముద్దసాని వీరన్న, బొల్లంపల్లి శ్యామ్, గద్ద రాజేందర్, సింగం రాజేందర్, రచ్చ జ్ఞానేశ్వర్, బైక్ అని అఖిల్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# రామ నామాన్ని జపించండి 'సర్వం రామ మయం' అవుతుంది

- బాల మానస మహా విద్యా పీఠం వ్యవస్థాపకులు శ్రీ లక్ష్మినారాయణ గురుభవాని - దామెర మండలం పులుకుర్తిలో 1,116 దంపతులచే భక్తులతో మహాయజ్ఞం
- వైభవంగా హనుమాన్ మహాయజ్ఞం - మహాయజ్ఞం లో పాల్గొన్న ప్రముఖులు







**దామెర, మే 04 (ప్రజాజ్యోతి) :** రామ నామాన్ని జపించండి 'సర్వం రామ మయం' అవుతుందని శ్రీ బాల మానస మహా విద్యా పీఠం వ్యవస్థాపకులు శ్రీ లక్ష్మినారాయణ గురుభవాని తమ భక్తులకు తెలిపారు. ఆదివారం హనుమకొండ జిల్లా దామెర మండలం పులుకుర్తి గ్రామ శివారులో 1,116 మంది దంపతులచే ధన్వంతరి సహిత హనుమాన్ మహా యజ్ఞం ఎంతో వైభవంగా నిర్వహించారు. గత మూడు రోజులు పూజలు నిర్వహించి.. ఈ కార్యక్రమాన్ని ఆదివారం శ్రీ హనుమాన్ శోభాయాత్ర తో ముగించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహా యజ్ఞం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల మానస మహావిద్య పీఠం వ్యవస్థాపకులు శ్రీ లక్ష్మీనారాయణ గురుస్వామి మాట్లాడుతూ.. మా గురువు దండి పీఠాదిపతి ఆశీర్వాదంతో ఇప్పటికీ ఆరుసార్లు విజయవంతంగా మహా యజ్ఞం పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. లోక కళ్యాణార్థం ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి మహా యజ్ఞం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ మహా యజ్ఞంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేస్తున్నారని పేర్కొన్నారు. పులుకుర్తి గ్రామంలో శ్రీ చక్రం నిర్మిస్తున్నామని తెలిపారు. ఆ శ్రీ చక్రంలో అనేక మంది దేవతలు కొలువై ఉంటారు. ఆ శ్రీ శక్తిని భక్తులు గ్రహించి ఆయురారోగ్యాలతో సుఖ శాంతులతో వర్ధిల్లాలని పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహా యజ్ఞ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెసరు విజయ చందర్ రెడ్డి డి.ఎస్.పి జూపల్లి శివరామయ్య తదితరులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. భరతనాట్య బృందం చేసిన నృత్యాలు ఆకర్షణగా నిలిచాయి. చిన్నారులు చేసిన భరతనాట్యం మరియు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో ఆకర్షించాయి. నృత్యాలు చేసిన చిన్నారులను పలువురు అభినందించారు. ఈ యజ్ఞంలో భక్తులకు సేవ చేయుటకు కరీంనగర్, హైదరాబాద్ తదితర దూర ప్రాంతాల నుండి స్వామీజీ శిష్య బృందం విచ్చేసి యజ్ఞంలో పాల్గొన్న భక్తులకు సేవ చేశారు. సేవలు చేసిన భక్తులకు ట్రస్ట్ తరఫున ప్రశంస పత్రాలు అందించి మహిళా భక్తులను మరింత ప్రోత్సహించారు. మహా యజ్ఞం ముగింపు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# సమాజాన్ని మీడియా ప్రతిబింబించాలి

కేయూ దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ప్రో. బి సురేష్ లాల్





**వరంగల్ సిటీ, మే 04(ప్రజాజ్యోతి) :** సమాజంలో చోటు చేసుకున్న పరిణామాలు, సంఘటనలను, రాజకీయం యొక్క చిత్రాన్ని ప్రజల మనోగతాన్ని మీడియా ప్రతిబింబించాలని కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం సంచాలకులు ప్రొఫెసర్ బి సురేష్ లాల్ చెప్పారు. కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం 2022-24 జర్నలిజం కోర్సు ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమానికి దూర విద్య కేంద్రం సమావేశం మందిరంలో ఆదివారం జర్నలిజం విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ సంగని మల్లేశ్వర్ అధ్యక్షత వహించారు. సమావేశానికి ముందుగా పహల్గం లో ఉగ్రవాదుల దాడుల్లో మరణించిన వారికి సంతాపం తెలిపి రెండు నిమిషాలు మౌనం పాటించారు. పేదరికం, నిరక్షరాస్యత, ఆకలి లాంటి రుగ్మతలు లేని సమాజం ఉండాలని జర్నలిస్టులు తపనపడాలని ప్రొఫెసర్ బి సురేష్ లాల్ ఆకాంక్షించారు. జర్నలిస్టులు మంచి సమాజం కోసం నిరంతరం నిఘా వేసుకొని ఉండాలన్నారు. ప్రస్తుత ఆధునిక సమాజంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు సామాజిక మధ్యమాల విస్తృతి మూలంగా ప్రపంచంలో ఏ సంఘటన జరిగిన కణాల్లో శరవేగంగా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు అందిస్తున్నాయని ఆయన గుర్తు చేశారు. జర్నలిస్టులకు సృజనాత్మకత ఉండాలని ఆచార్య బి సురేష్ లాల్ సూచించారు. జర్నలిజంలో విస్తృత అవకాశాలు ఉన్నాయని వాటిని అందిపుచ్చుకోవడానికి జర్నలిజం విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్ తో పాటు కాలంతో పోటీ పడి పనిచేసే తత్వం ఉండాలని ఆయన చెప్పారు. ప్రపంచీకరణ నేపథ్యంలో శాస్త్ర సాంకేతిక రంగంలో వచ్చిన మార్పు మూలంగా గుర్తించిన మేధ (ఏఐ) మిషన్ లర్నింగ్ (ఎంఎల్) మీడియా స్వరూపంలో మార్చేశాయనీ బి సురేష్ చెప్పారు. గౌరవ అతిథిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ప్రజా సంబంధాల అధికారి, ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజం పట్ల కుటుంబం పట్ల బాధ్యతగా వ్యవహరించాలన్నారు. జర్నలిస్టులు సత్ప్రవర్తనతో మెలగాలని చెప్పారు. జర్నలిజం కోర్స్ చదివితే సమాజాన్ని చదివినట్టుగా ఉంటుందని డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి చెప్పారు. తెలంగాణలోని వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల మట్టి వాసన తెలిసిన వ్యక్తిగా ఈ ప్రాంతానికి వచ్చానని ఆయన తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయంకు చెందిన డాక్టర్ వెంకట రమణ మాట్లాడుతూ వరంగల్ ఉమ్మడి జిల్లా నుంచి దేశ, రాష్ట్ర నలుమూలల్లో ప్రముఖ జర్నలిస్టులు వివిధ రంగాల్లో పనిచేస్తున్నారని ఆయన చెప్పారు. వరంగల్ లోని జనధర్మ, వరంగల్ వాణి దినపత్రికలను తాను లెటర్ ప్రెస్‌లో చూసానని ప్రస్తుతం డిజిటల్ మీడియాను చూస్తున్నానని డాక్టర్ వెంకటరమణ గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జర్నలిజం విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ జర్నలిజం కోర్స్ చదివిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలకు కొదవ లేదన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిజం విభాగం అధ్యాపకులు కంజర్ల నరసింహారాములు, పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, ఈర్ల సురేందర్, చిరంజీవి, డాక్టర్ శంకర్, సిబ్బంది ప్రనుప్, విద్యార్థులు ఈర్ల కుమార్, దుబాసి రవీందర్, బికమలాకర్, పున్నం చందర్, సునీత, మహోన్నత, కే.బాబురావు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి హై స్కూల్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





**రాయపర్తి మే 4 ప్రజా జ్యోతి :** మండలంలోని మైలారం గ్రామంలో శ్రీ సాయి హై స్కూల్‌లో 2004-2005 బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు 20 సంవత్సరాల అనంతరం ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయికగా పేరుపొందిన ఈ కార్యక్రమం ఒక మైలురాయి మిగిలింది. పూర్వ విద్యార్థులు తమ బాల్య స్నేహితులను 20 ఏళ్ల తర్వాత మళ్లీ కలుసుకుని, చిన్ననాటి జ్ఞాపకాలు పంచుకున్నారు. వారు తమ గురువులకు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించగా, ఉపాధ్యాయులు అందరికీ ఆశీర్వచనాలు, దీవెనలు అందించారు. ఆటలు, పాటలు, గత అనుభవాల భాగస్వామ్యం, మరియు స్నేహ పూర్వక సంభాషణలతో ఈ సమావేశం ఎంతో అనుభూతిని ఏర్పరచింది. ఈ కార్యక్రమానికి శ్రీ సాయి హై స్కూల్‌కు గతంలో సేవలందించిన ప్రధానోపాధ్యాయులు సిహెచ్.రఘు, రవీందర్, తాళ్ల వెంకటరెడ్డి, జక్కుల కుమార్, ఆరుట్ల రామకృష్ణ చార్యులు, ఏలియా, పి రవీందర్ ఉపాధ్యాయులు, బాల్య మిత్రుడు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు వేసవి ఉచిత శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- హెచ్ఎం జెడ్ పి హెచ్ ఎస్ కొత్తూరు

**రాయపర్తి, మే 04, ప్రజా జ్యోతి :** కొత్తూరు గ్రామంలోని పాఠశాలల విద్యార్థులు ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి అనీ పాఠశాల హెచ్ఎం ఉపాధ్యాయ బృందం కోరారు. కొత్తూరు జడ్పీ హెచ్ ఎస్ స్కూల్లో మే 5 నుండి మే 19 వరకు 15 రోజుల వేసవి ఉచిత శిక్షణ శిబిరం. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారము వేసవిలో విద్యార్థులకు ఉచిత శిక్షణ అందించడం జరుగుతుంది. ఈ శిక్షణ శిబిరంలో గ్రామంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలో చదువుతున్న బాలబాలికలే గాక ఇతర ప్రభుత్వ పాఠశాలలకు, హాస్టల్లో ఐదవ తరగతి పూర్తి చేసుకుని ఆరో తరగతి నుండి 9వ తరగతి పూర్తి చేసుకుని 10వ, తరగతికి వెళ్ళిన విద్యార్థినీ విద్యార్థులు శిబిరంలో శిక్షణ పొందడానికి అరులు. ఈ శిబిరం ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు ఆటలు, పాటలు, యోగా, స్పోకెన్ ఇంగ్లీష్, నృత్యం, చిత్రలేఖనం, జీవన నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుంది అలాగే బాలబాలికలకు రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం స్నాక్స్ (అల్పాహారం)కూడా ఇవ్వడం జరుగుతుంది. కావున రాష్ట్ర ప్రభుత్వం మొదటిసారి నిర్వహిస్తున్నటువంటి ఉచిత శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాం.

## ఆదివాసీల ఖనిజ సంపదను దోచుకుంటున్న దళారీ వ్యవస్థ

- ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్

**వెంకటాపురం, మే 4 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆదివారం తుర్సవానిగూడెం గ్రామంలో తుర్స కృష్ణ బాబు అధ్యక్షన ఆదివాసి సంక్షేమ పరిషత్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ పాల్గొని మాట్లాడుతూ..భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 244(1),ఐదవ షెడ్యూల్డ్ ద్వారా ఆదివాసులకు ప్రత్యేకంగా ఎన్నో హక్కులు ఉన్నాయని,వాటిని అమలు చేయడంలో అధికారులు విఫలమయ్యారని ఆరోపించారు.ఆదివాసీల దశాబ్దాల పోరాటాల ఫలితంగా 1996లో రూపొందించబడ్డ స్వయం పాలన గ్రామసభ చట్టం స్వర్గీయ డా,బి.డి.శర్మ ఐ.ఏ.ఎస్ ఆలోచనతో రూపొందించబడిందని తెలిపారు.షెడ్యూల్ ప్రాంతాలలో గ్రామ సభలకు సహజ వనరులపై అధికారం ఉంటుందని,దురదృష్టవశాస్తూ ఏజెన్సీలో బానిసత్వ రాజకీయ వ్యవస్థ వేళ్ళు పాతుకపోయిందని మండిపడ్డారు.ఏజెన్సీలో స్వయం పాలన గ్రామసభ విధానం బానిస రాజకీయ వ్యవస్థగా మార్పు చెందిందని,దానికి నిలువుటద్దం ఏజెన్సీలో విలువైన వందల కోట్ల రూపాయల ఇసుక మాఫియా విధానాన్ని చూడొచ్చని అన్నారు.గ్రావెల్,ఇసుక దళారులు డా,బి.డి.శర్మ ఆశయాలకు నీళ్లు చల్లారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం,మైనింగ్,రెవెన్యూ అధికారులు అక్రమ గ్రావెల్, ఇసుక దళారీ వ్యవస్థకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు.షెడ్యూల్డ్ ప్రాంతాల చట్టాల పరిరక్షించుటకై ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో మే 5న కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి పోలీస్ శాఖ అనుమతి లేనందున వాయిదా వేయడం జరిగిందని,ఆదివాసి ప్రజలకు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల అధ్యక్షులు తుర్స కృష్ణబాబు,ఉపాధ్యక్షులు తాటి రాంబాబు,బొగ్గుల ప్రశాంత్,కుర్సం శంకర్,సున్నం నరసింహ,తుర్స శంకర్,నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.







## వింత ప్రకృతి ఘటన ఉసిరి చెట్టుకు కల్లు పారిన అబ్బురం!

**భీమదేవరపల్లి, మే 4 ప్రజాజ్యోతి :** పెద్ద ప్రకృతి ఘటన ఉసిరి చెట్టుకు కళ్ళు పారిన సంఘటన మండలంలోని చంటయ్యపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. మండలం లోని చంటయ్యపల్లి గ్రామంలో ప్రకృతి ఓ కొత్త రహస్యం బయటపెట్టింది. పూర్వం బ్రహ్మంగారు చెప్పిన విధంగా కాలజ్ఞానంలో చెప్పిన విధంగా ఉసిరి చెట్టుకు కల్లుపారడం వింతగా ఉందన్నారు. సాధారణంగా తాటి, ఈత, వేప చెట్లకే కల్లు రావడం మనం చూస్తుంటాం. కానీ ఇటీవల చంటయ్యపల్లి గ్రామంలో ఉన్న ఉసిరి చెట్టుకు కల్లు వలె స్వచ్ఛమైన ద్రవం రావడం స్థానికులను ఆశ్చర్యంలో ముంచెత్తింది. గ్రామస్తులు చెబుతున్న దానిప్రకారం, ఆ చెట్టు నుండే రోజూ ఉదయం గంటల పాటు ఏదో మధురమైన సుగంధ ద్రవం చుక్కలుగా కింద పడుతుంటుంది. కొంతమంది దీన్ని రుచి చూసిన తర్వాత ఇది తాటి కల్లును తలపిస్తున్నదని అంటున్నారు. ఇది వింత మాత్రమేనా? లేక ఏదైనా అరుదైన జీనెటిక్ పరిణామమా? ఇది పరిశోధకుల ప్రశ్నగా మారింది. ప్రకృతిలో అద్భుతాలు ఎన్నో ఉన్నాయన్న మాటకు ఇది మరో ఉదాహరణగా మారింది..

## గట్లనర్సింగపూర్‌లో కాంగ్రెస్ పార్టీ నుంచి నలుగురు బహిష్కరణ



**భీమదేవరపల్లి మే 4 ప్రజాజ్యోతి :** కాంగ్రెస్ పార్టీ నలుగురి కార్యకర్తలను పార్టీ నుండి బహిష్కరించినట్లు గ్రామ శాఖ నాయకులు తెలిపారు. మండలంలోని గట్లనర్సింగపూర్ గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. పార్టీ సిద్ధాంతాలకు, కార్యకలాపాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న నలుగురు సభ్యులను పార్టీ నుండి బహిష్కరించింది. వారిలో బొల్లంపల్లి కాంతారావు (రాజు), అంబాలరాజ్‌కుమార్, వెంకటయ్య బొల్లంపల్లి రాజయ్య (షడ్రక్) లను పార్టీ నుంచి తొలగిస్తున్నట్లు గట్ల నర్సింగాపూర్ కాంగ్రెస్ గ్రామ శాఖ ప్రకటించింది.ఈ నలుగురు సభ్యులు గత కొంతకాలంగా పార్టీలో ఉంటూ పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా వ్యవహరించారని, కార్యకర్తలను, ఇందిరమ్మ కమిటీ సభ్యులను బెదిరిస్తూ, దుర్భాషలాడుతూ పార్టీ ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేశారని గ్రామ శాఖ ఆరోపించింది. ఈ నేపథ్యంలో, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కమిటీ పార్టీ కార్యకర్తలు కలిసి ఈ నలుగురిని పార్టీ నుంచి బహిష్కరించాలని నిర్ణయించారు. ఈ రోజు నుండి వారికి, కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని గ్రామ శాఖ స్పష్టం చేసింది. పార్టీ పేరు చెప్పి వారు ఎలాంటి కార్యక్రమాలు చేపట్టినా తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఈ సమావేశంలో గూళ్ళ పూర్ణ, పొన్నాల మురళి, నగరబోయిన నాగరాజు, పెద్ద బోయిన హరికృష్ణ, బొల్లంపల్లి సంజీవ్,బొల్లంపల్లి ప్రకాష్, సట్ల మధు, రంగు మగదీష్, మాద్గుల అమర్, బొల్లంపల్లి రంజిత్ ,తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం





**భీమదేవరపల్లి మే 04 ప్రజా జ్యోతి :** మండలంలోని కొత్తకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1999...2000 సంవత్సరము లో పదవ తరగతి చదివిన విద్యార్థుల అపూర్వ సమ్మేళనం సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన సిల్వర్ జూబ్లీ వేడుకలలో పూర్వ విద్యార్థులు పాల్గొని 25 సంవత్సరాల క్రిందట తాము చదువుకున్న పాఠశాల రోజులు గుర్తు చేసుకున్నారు. ఒకరికొకరు కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఆటపాటలతో రోజంతా ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు .రాబోయే రోజుల్లో ఆరోగ్యం గురించి మెలకువలు పాటించాలని గుర్తు చేసుకున్నారు .కలిసి సహపంక్తి భోజనం చేశారు. మృతి చెందిన ,చదువు చెప్పిన గురువులు తోటి మిత్రులకు నివాళులర్పించి మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థిని నాళ్ళ సరిత కూతురు సాయి నిహిత చేసిన పలు నాట్యాలు పలువురిని మంత్రముగ్ధులను చేశాయి. ఇకనుండి అందరూ అందుబాటులో ఉండి ప్రతి ఒక్కరి కష్టసుఖాల్లో పాలుపంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులతో పాటు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పైరవీలు లేకుండా నిరుపేదలకు ఇల్లు అందించాలి

- బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రాజు



**భీమదేవరపల్లి మే 04 ప్రజాజ్యోతి :** ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు గృహ నిర్మాణ సాయం అందించేందుకు ప్రారంభించింది. అయితే, ఈ పథకం అమలులో హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉండే వ్యక్తులకు, ఒకే సామాజిక వర్గానికి చెందిన పలువురికి ప్రాధాన్యత ఇవ్వడం, దళారుల ద్వారా డబ్బులు వసూలు చేయడం వంటి ఆరోపణలు వెలువడుతున్నాయి. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో కాంగ్రెస్ అనుకూలులకు ప్రాధాన్యత ఇవ్వడం, అలాగే, సర్వేలు నామమాత్రంగా జరిగి, అధికారుల విచారణ పేరుతో కాలయాపన జరుగుతున్నట్లు అనుమానాలు ఉన్నాయని బిఆర్ఎస్ నాయకులు కొత్తకొండ గ్రామ శాఖ అధ్యక్షులు కోక్కర కొండ రాజు ఆరోపించారు. మండలంలో ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇండ్లు మంజూరు చేయాలని రాజు కోరారు.మొత్తంగా, ఇందిరమ్మ ఇల్లు పథకం అమలులో మండల వ్యాప్తంగా రాజకీయ దళారుల దందా వంటి సమస్యలు ఎదురవుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పార్టీ నేతలే కొందరు ఇండ్ల మంజూరు పై విమర్శలు చేయడం నిదర్శనం అన్నారు. ప్రభుత్వం ఈ అంశాలను పరిగణనలోకి తీసుకొని, పారదర్శకతతో కూడిన విధానాలను అమలు చేయడం అవసరమని సూచించారు.

## రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపనలో మాజీ మంత్రి



**కోడకండ్ల రూరల్, మే 04 (ప్రజా జ్యోతి) :** మండలంలోని చెరువు ముందు తండ గ్రామ పంచాయతీలోనీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి గ్రామ బీఆర్ఎస్ నాయకుల పిలుపు మేరకు ఆదివారం ముఖ్య అతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని వేద పండితుల సాక్షిగా అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేసి విగ్రహ ప్రతిష్ఠాపన చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా, మండల, గ్రామ ముఖ్య సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సోషల్ మీడియా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనలో ఝాన్సీ రెడ్డి

- కంఠ మహేశ్వర స్వామి వారి వార్షిక పండుగకు హాజరైన ఇంచార్జీ





**కొడకండ్ల రూరల్, మే 4 (ప్రజాజ్యోతి) :** మండలంలోని చెరువు ముందు తండా గ్రామంలో నిర్వహిస్తునటువంటి శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి హాజరై అమ్మవారికి తండా వాసులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి పండుగలు మన భౌతిక అభివృద్ధికి ఆధ్యాత్మిక శాంతికి మూల స్తంభాలాంటివి అని గ్రామదేవతల పూజల ద్వారా మన ఆచారవ్యవస్థ, సంస్కృతికి నిలిచిపోతుందని అన్నారు .సమాజంలో ఐక్యత సౌభ్రాత్రతకు ఇది దోహదపడతాయని అన్నారు. అలాగే గ్రామ అభివృద్ధిపై దృష్టి సాధించాలని వెల్లడించారు తండాల్లో త్రాగునీరు ,విద్య ,ఆరోగ్య రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలియజేశారు.అలాగే మండలంలోనీ గౌడ కులస్తులు ఆరాధ్య దైవమైన శ్రీ కంఠ మహేశ్వర స్వామి వారి వార్షిక పండుగకు ముఖ్య అతిథిగా హాజరై అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొడకల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేశ గాని నాగరాజు, శ్రీనివాస్ గౌడ్, మండల యూత్ అధ్యక్షులు, గ్రామ ముఖ్య నాయకులు ,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలి...!

– కరపత్ర ఆవిష్కరణలో మల్లేష్

మిర్యాలగూడ, మే 04,( ప్రజాజ్యోతి ): కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల ను నిరసిస్తూ ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డబ్బికార్ మల్లేష్ కోరారు. ఆదివారం స్థానిక సిఐటియుకార్యాలయంలో సార్వత్రిక సమ్మె కరపత్రాల ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు ఉపసంహరించుకోవాలని కోరారు.ఎనిమిది గంటల పని



విధానాన్ని రద్దుచేసి 12 గంటల పనిని చట్ట బద్ధం చేయాలని చూస్తు న్నారని ఆరోపించారు. కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ ను కఠిన తరం చేసి కార్మిక సంఘాలను రద్దు చేసేందుకు ప్రభుత్వా లు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. వాటిని తిప్పికొట్టేందుకు కార్మికులు ఐక్య ఉద్యమాలు చేయాల ని పిలుపునిచ్చారు. కార్పొరేట్ అనుకూల కార్మిక ప్రజావ్యతిరేక విధానాలనుతిప్పికొట్టాలని పోరాడి సాధించుకున్న చట్టాలను హక్కులను కాపాడుకోవాలని కోరారు. ఈ దేశభక్తి సార్వత్రిక సమ్మెకుఐఎన్టీయూసీ,ఏఐటియుసి, సిఐటియు, బిఆర్టియు, టియుసిఐ, ఐఎఫ్టియు, హెచ్ఎంఎస్, టిఎన్టియుసి,ఏ ఐయుటియుసి, కేంద్ర రాష్ట్ర ఉద్యోగ సంఘాల అసోసియేషన్లు మద్దతు తెలుపుతున్నట్టు తెలిపారు. కార్మికులు ఈ సమ్మె ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డా. మల్లు గౌతమ్ రెడ్డి, హమాలి వర్కస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, సిఐటియు నాయకులు తెలుకుంట్ల పాపిరెడ్డి, కార్మిక సంఘం నాయకులు వేణు, శ్రీను, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## వడ్డే ఓబన్న జీవితం భావితరాలకు స్ఫూర్తి దాయకం

కోదాడ టౌన్ ,మే 4 (ప్రజా జ్యోతి):
వడ్డే ఓబన్న జీవితం భావితరాలకు స్ఫూర్తి దాయకం అని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. కోదాడ పట్టణంలోని బస్టాండ్ ఆవరణ



ప్రాంతంలో వడ్డెర కులస్తులు ఏర్పాటుచేసిన వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని విగ్రహానికి పూలమాలవేసిన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బొల్లం మాట్లాడుతూ ప్రథమ స్వాతంత్ర సంగ్రామానికంటే ముందే వడ్డే ఓబన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సేనాధిపతిగా బ్రిటిష్ వారి సేనలపై సమరసింహంలా విరుచుకుపడి 3000 మంది బ్రిటిష్ సైనికులను మట్టు పెట్టారన్నారు.సమాజం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయని ఆయన వ్యక్తిత్వం భావితరాలకు ఆదర్శం అన్నారు. వడ్డెరలు ఆర్థికంగా సామాజికంగా ఎదగడానికి ప్రభుత్వ పరంగా అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గుంజ సైదులు, చింతల లింగయ్య, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్, చింతల నాగేశ్వరరావు, షేక్ ఇమ్రాన్ ఖాన్, సంపేట ఉపేందర్, బత్తుల ఉపేందర్, వేముల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నిడమనూర్ పోలీస్ స్టేషన్ కు వాటర్ కూలర్ పంపిణీ

నిడమానూరు,మే04(ప్రజాజ్యోతి)ః
లయన్స్ క్లబ్ ఆఫ్ నిడమనూరు మాజీ ప్రెసిడెంట్ ,మాజీ ఎంపీపీ చేకూరి హనుమంతరావు ఆధ్వర్యంలో పోశబోయిన లింగయ్య దాత సహకారంతో





ఆదివారం లయన్స్ క్లబ్ ఆఫ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ యారాల ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా నిడమానూరు పోలీస్ స్టేషన్ కు 60 లీటర్ల వాటర్ కూలర్ ను అందజేశారు .

ఈసందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ యారాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు మరువలేనివి కోనియాడారు.ఈకార్యక్రమంలో అశోక్ రెడ్డి , కోడె సతీష్ కుమార్ వీరయ్య , పాంపాటి శ్రీనివాస్,నేతల వెంకటేశ్వర్లు , మట్టా రెడ్డి ,పోషం వెంకట్ రెడ్డి ,బెలిదె అశోక్ , మెరుగు మధు, వంక బ్రహ్మన్న ,కాసోజు తిరుపతా చారి, అధ్యక్షులు పోలే డేవిడ్ , కార్యదర్శి చిత్రం అశోక్ , కోశాధికారి మేక సత్తిబాబు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

- -మహిళల జీవితాలలో వెలుగులు నింపడం ప్రభుత్వ సంకల్పం
- -మహిళలను సుసంపన్నం చేసేందుకే వడ్డీ లేని రుణాలు
- -ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు నిరంతర కృషి
- -విద్యార్థి యువతకు ఉపాధి కల్పనకై ఐ. టి.ఐ,అడ్వాన్ ట్రైనింగ్ సెంటర్ల ఏర్పాటు
- -12 కోట్లతో జూనియర్, డిగ్రీ కళాశాలల కొత్త భవనాల నిర్మాణం
- -వేల కోట్లతో ఎత్తిపోతల పథకాల నిర్మాణాలు
- -చివరి అంచు వరకు సాగు నీరు అందించేందుకు చర్యలు
- -వందల కోట్లతో మారు మూల గ్రామాలకు రహదారుల నిర్మాణాలు
- -ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పారదర్శకంగా ఉంటుంది
- -అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణానికి ఐదు లక్షలు
- -సన్న బియ్యం పంపిణీ ఇక్కడ ప్రారంభం కావడం చారిత్రాత్మక సందర్భం

### 231 మంది లబ్ధిదారులకు 2 కోట్ల 30 లక్షల కళ్యాణాలక్ష్మి/షాధి ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హుజూర్ నగర్ మే 04 (ప్రజా జ్యోతి):
కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో జరుగుతున్న అభివృద్ధిలో ప్రతీ ఒక్కరు భాగస్వామ్యం కావాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. హుజూర్ నగర్, కోదాడ నియోజకవర్గాలకు చెందిన ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. తన జీవితాన్ని ప్రజా జీవితానికి అంకితం చేసి నిబద్ధత, నిజాయితీతో పారదర్శకంగా ఈ ప్రాంత అభివృద్ధికి పాటు పడుతున్నానని ఆయన అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం నందు నియోజకవర్గ పరిధిలోని 231 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ/షాధి ముబారక్ పథకంలో భాగంగా రెండు కోట్ల ముప్పయి లక్షల రూపాయల చెక్ లను ఆయన లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు మహిళల జీవితాలలో వెలుగులు నింపడం ప్రభుత్వ సంకల్పమని ఆయన పేర్కొన్నారు. మహిళలను సుసంపన్నం చేసేందుకే వడ్డీలేని రుణాలు అందజేసినట్లు ఆయన తెలిపారు. సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు ఈ ప్రాంత విద్యార్థి యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు వీలుగా ఇక్కడ ఐ.టి.ఐ తో పాటు అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ ను నెలకొల్పినట్లు ఆయన వివరించారు. అంతే గాకుండా ప్రభుత్వ కళాశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు గాను హుజుర్నగర్ లో 7.50 కోట్ల వ్యయంతో జూనియర్ కళాశాల భవనం,4.50 కోట్లతో డిగ్రీ కళాశాల భవనాలను నిర్మిస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు హుజుర్నగర్, కోదాడ ప్రాంతాలను సస్యశ్యామలం చేసేందుకే వేల కోట్ల వ్యయంతో ఎత్తిపోతల పథకాలను నిర్మిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. అందుకు గాను త్వరితగతిన భూసేకరణ పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. చివరి అంచు వరకు సాగు నీరు అందించాలని నీటిపారుదల రంగంపై పెట్టె



ప్రతి పైసా రైతాంగానికి ఉపయోగ పడాలి అన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. పెరుగుతున్న రవాణాకు తగిన రీతిలో మారుమూల గ్రామాలలో వందల కోట్లు వెచ్చించి రహదారుల నిర్మాణం చేపట్టామని ఆయన గుర్తు చేశారు హుజుర్నగర్ పట్టణంలోనీ రామస్వామి గుట్ట వద్ద నిర్మించిన 2,000 ఇండ్లను అర్హులైన లబ్ధిదారులకు కేటాయించాలని అధికారులను ఆయన ఆదేశించారు లబ్ధిదారులు మొత్తానికి మొత్తంగా హుజుర్నగర్ పట్టణంతో పాటు హుజుర్నగర్ మండలానికి చెందిన వారై ఉండాలని ఆయన సూచించారు. అయితే ఇళ్ల కేటాయింపులలో ఎటువంటి వత్తిడికి లొంగొద్దని పూర్తిగా పారదర్శకంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు మిగిలిన మండలాల్లో ఇళ్లు లేని నిరుపేదలకు ఐదు లక్షల రూపాయలు అందించే ప్రక్రియ త్వరలోనే ప్రారంభం అవుతుందని ఆయన ప్రకటించారు అర్హులైన నిరుపేదలకు ఉచితంగా అందించే సన్న బియ్యం పంపిణీ హుజుర్నగర్ లో ఉగాది పర్వదినం రోజున ప్రారంభించడం ముమ్మాటికీ ఒక చారిత్రాత్మకమైన సందర్భంగా ఆయన అభివర్ణించారు అటువంటి అత్యంత ప్రతిష్టాత్మకమైన కార్యక్రమానికి తాను మంత్రిగా విధులు నిర్వర్తించడం తన పూర్వ జన్మసుకృతంగా భావిస్తున్నానన్నారు. రాష్ట్ర జనాభాలో 84 శాతానికి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేసి పేదోళ్ల జీవితాల్లో వెలుగులు నింపడం మించిన సంక్షేమ పథకం మరోటి ఉండదన్నారు. యావత్ భారతదేశంలో ఈ తరహా కార్యక్రమం ఒక్క తెలంగాణా రాష్ట్రంలో అదీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభం కావడం విశేషమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, ఎమ్మార్వో నాగార్జున రెడ్డి,ఎంపీడీవో లావణ్య,మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రాధిక దేశ్ ముఖ్, పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

భువనగిరి,మే 5ప్రజా జ్యోతి:
భువనగిరి,పట్టణం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల జూనియర్,కళాశాల లో 2003-2004,బ్యాచ్ లో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించడం జరిగింది. అలాగే పాఠశాల పూర్వ విద్యార్థి ఎండి అబ్దుల్ అలీం మాట్లాడుతూ మేము పాఠశాలలో చదువు కున్న రోజుల్లో,మా ఉపాధ్యా యులు చదువుతో పాటు, మమ్మల్ని, దండించి సరైన మార్గంలో నడిపారని అన్నారు.ఆ నాడు మా గురువుల మాటలు వినకపోతే



ఈ సందర్భంగా విద్యార్థులు తమ పాత జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు.ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్న, అధ్యాపకులు నాగయ్య, బి,ఎన్,రెడ్డి లు,మాట్లాడుతూ గురువుల మాటలు విని ఆ రోజు చక్కగా చదువుకున్న విద్యార్థులు, నేడు వివిధ,రంగాలలో స్థిర పడి హాయిగా బ్రతుకు తున్నారని,10మందికి జీవనోపాధి కల్పిస్తున్నారని అన్నారు.అదే విధంగా ఆ నాడు విద్యార్థుల కు చదువుతో పాటు సమాజం, పట్ల కూడ అవగాహన కల్పించి,ఆపదలో ఉన్నవారికి అండగా నిలబడాలని చెప్పడం జరిగిందని.ఈరోజు మా విద్యార్థులు తమకు తోచిన సహాయాన్ని అందిస్తూ అందరి మా నాన్నలు పొందుతు న్నారని ఈరోజు మా విద్యార్థులను చాలా సంవత్స రాల తర్వాత కలుసు కోవడం చాలా ఆనందంగా ఉందని, గర్వం గా ఉందని అన్నారు. ప్రస్తుత,సమాజంలో మా పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారయ్యేదని అన్నారు. ఏదేమైనా ఆ నాటి గురువులు మాకు విద్య బుద్దులు నేర్పించి సరైన మార్గం లో నడిపించడం తమ అదృష్టంగా భావిస్తు న్నట్లు తెలిపారు.అలాగే ఇప్పటి విద్యార్థులు గురువులు ఒక్క మాట అనగానే తల్లిదండ్రులకు చెప్పడం, ఎదురు తిరగడం పోలీస్ కంప్లైంట్ ఇవ్వడం వంటివి చేస్తూ తమ జీవితాన్ని సర్వ నాశనం చేసుకుంటు న్నారనిఅన్నారు.అలా కాకుండా గురువుల మాటలు విని తమ చదువు మంచిగా చదువుకొని ఉన్నతమైన ఉద్యోగాలు స్థిరపడాలని అన్నారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యా యులు కోటయ్య, ప్రసాద్ వెంకట్ రెడ్డి,పూర్వ విద్యార్థులు శేషు,కృష్ణ, వెంకటేష్,పూర్ణ చందర్,ప్రదీప్ విజయ్ పాండు తదితరులు పాల్గొన్నారు.

## మొగల్ రాజులను ఎదిరించిన గొప్పవీరుడు పాపన్న గౌడ్

గరిడేపల్లి,మే 04(ప్రజా జ్యోతి):
మొగల్ రాజులను ఎదిరించిన గొప్పవీరుడు పాపన్న గౌడ్.ఆది వారం సూర్యాపేట జిల్లా గరిడే పల్లి మండలం పోనుగోడు గ్రామంలో సర్దార్ నిర్మాణ ఏర్పాటు గౌడ మరియు బహుజన సమాజం అధికంగా కలిగిన పోనుగోడు గ్రామంలో ఏర్పాటు కృషి చేయడం మా అదృష్టం అన్నారు.నూతనంగా ఏర్పడిన కమిటీలో గౌరవ అధ్యక్షులు బత్తిని



పాపన్న గౌడ్ విగ్రహ నిర్మాణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది.అధ్యక్షుడిగా అనంత కరుణాకర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి నేలపట్ల అశోక్, కోశాధికారి పోలంపల్లి ఆంజనేయులు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బానిస బ్రతుకులు వద్దు బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని పన్నెండు మంది ఉన్న సైన్యాన్ని పన్నెండు వేల మంది సైన్యంగా ఏర్పర్చి మొఘలాయి పెత్తనాన్ని ధిక్కరించి ఢిల్లీ పీఠాన్ని గడగడలాడించిన ఘనుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు.సమ సమాజ స్థాపన కోసం తన ప్రాణాన్ని తేజించిన గొప్ప పోరాట యోధుడన్నారు. గోల్కొండ కోటని ఏలిన బహుజన చక్రవర్తి విగ్రహ రాంబాబు,చామకూరి అంజి,ఉపాధ్యక్షులు కానుగు గురుస్వామి,విరమల్ల సాయి, మండవ రవి,కార్యదర్శులుగా బండి విజయ్,రాయికింది గురునాథం,గుడిపూరి శోభన్, సంయుక్త కార్యదర్శులుగా అనంతు శ్రీనివాస్,సోమగాని వెంకన్న,కార్యవర్గ సభ్యులు మెలుసు ఉపేందర్,బత్తిని శివ,బూర రవి,పోలంపల్లి సైదులు,కారింగుల సతీష్, అనంతు సతీష్,మామిడి నాగరాజు,నెలపట్ల సైదులు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువజన నాయకులు అంజనేయులు, నాగయ్య,మహేష్,గోపి, అజయ్, గురుస్వామి, వీరస్వామి,శివ,గురుస్వామి, బాల సైదులు,పవన్,నవీన్, రాకేష్,వీరబాబు,నాగరాజు,మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానం

కోదాడ టౌన్ ,మే 4 (ప్రజా జ్యోతి):
కోదాడ నయా నగర్ బాప్టిస్ట్ చర్చిలో పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు పాముల కీర్తన, లిన్సీ అలెన్, మోహన్ ప్రియా



అభినాయక్, పింకీ,చరణ్ పాస్టర్ యేసయ్య ఆధ్వర్యం లో అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోదాడ మున్సిపాలిటీ క్రిస్టియన్ సభ్యురాలు జానకి ఏసయ్య బల్లి కొండ కోటయ్య, జగ్గు నాయక్, కానిస్టేబుల్ జాన్, రాంబాబు, మోసెస్, శారా, భాగ్యశీ తబిత పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌లో ఇంటర్ అడ్మిషన్లకు దరఖాస్తుల స్వీకరణ

గరిడేపల్లి,మే 04(ప్రజా జ్యోతి):
మోడల్ స్కూల్ లో ఆంగ్ల మాధ్యమం ఇంటర్ ఫస్టియర్



ఎంపీసీ,బైపీసీ,ఎంఈసీ,సీఈసీ కోర్సులో చేరడానికి ఈ రోజు నుంచి 20వ తేదీ వరకూ దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డా,జె.ప్రసన్న కుమారి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు.ప్రతి గ్రూపులో 40 సీట్ల చొప్పున 160 సీట్లు ఉన్నాయని తెలిపారు. ఎటువంటి ఫీజు లేకుండా దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.మే 26 న మెరిట్,రిజర్వేషన్ల ప్రకారం ఎంపికైన విద్యార్థుల జాబితా తెలియజేస్తామని,మే 27 నుంచి 31 వరకు ఒరిజినల్ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ నిర్వహిస్తామన్నారు.జూన్ 2 నుంచి తరగతులు ప్రారంభం ప్రారంభమవుతాయని తెలిపారు.దరఖాస్తు చేసుకోవడానికి పూర్తి వివరాలకు https://183.82.97.97/mstg వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

### వడ్డెర ఓబన్న విగ్రహ దాత వేముల వెంకయ్య ను అభినందించిన పలువురు నాయకులు

కోదాడ టౌన్, మే 4 ( ప్రజా జ్యోతి):
కోదాడ పట్టణంలోని బస్టాండ్ ముందు ఏర్పాటుచేసిన వడ్డెర ఓ బన్న విగ్రహానికి దాతగా ఒక లక్ష రూపాయలు విరాళాలు అందజేసినందుకు ఆదివారం పలువురు నాయకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా దాత వేముల వెంకయ్య మాట్లాడుతూ తమ కులానికి పేరు తెచ్చిన గొప్ప నాయకుడని ఆయన ఆశయ సాధన కోసం కోదాడ పట్టణంలో విగ్రహం ఏర్పాటుకు నా వంతు కృషి చేసినందుకు నాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.



## పూర్వ విద్యార్థుల అ"పూర్వ" కలయిక.. 15 సంవత్సరాల తర్వాత కలిసిన విద్యార్థులు

నేరేడుచర్ల,మే 04(ప్రజా జ్యోతి):
తల్లీ,తండ్రీ,గురువు దైవంతో సమానమని అంతటి గురువులను కలుసుకోవడం సంతోషంగా ఉందని పూర్వ విద్యార్థులు అభిప్రాయపడ్డారు.సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2009-10 సంవత్సరం బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బిక్షమయ్య, కరీం,ఉమాశంకర్, చిన్నయ్య, చంద్రశేఖర్,వెంకట్ నారాయణ నాయక్,సువర్ణ, కాటయ్య, వెంకట మహేష్,శ్రీనివాస్,శ్రీను, శంకర్ నాయక్,ఎండి హసీన్, విజయ్ కుమార్,చైతన్య, లక్ష్మారెడ్డి హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏ వ్యక్తికైనా తల్లిదండ్రులు మొదటి గురువులైతే,విద్యను బోధించిన గురువు రెండవ గురువని,నవ మాసాలు మోసి కనీ పెంచితే,భాహ్య ప్రపంచానికి క్రమశిక్షణ,మంచి నడవడిక ఎలా ఉండాలో తెలియజేసేది గురువు అని, జీవితంలో మరపురాని రూపం బాల్యం అని అలాంటి బాల్యంలో చదువు చెప్పిన గురువులను సన్మానించడం గొప్ప



విషయమని అన్నారు.పదిహేను సంవత్సరాల తర్వాత కలుసుకున్న స్నేహితులు చిరునవ్వులతో,ఆత్మీయ పలకరింపులు,ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు.తమకు విద్యాబుద్ధులు చెప్పిన నాటి గురువులను పూర్వ విద్యార్థులు శాలు వాలతో ఘనంగా సన్మానించారు.వివిధ వృత్తులలో ప్రభుత్వ,ప్రైవేటు ఉద్యోగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలలో కలసి తిరిగి తమ అనుబంధాలను స్మరించుకున్నారు.తమ విద్య, వైవాహిక,ఉద్యోగ జీవిత విశేషాలు కుటుంబ నేపథ్యాల విషయాల గురించి తెలుసుకొని, ఆనందోత్సాహాలతో గడిపారు.ఈ కార్యక్రమములో అధ్యాపకులతో పాటు 35 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా భగీరథ మహర్షి జయంతి





ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్, మే 04 : శ్రీ భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలను ఆదివారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన ఈ వేడుకలకు అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధ్యక్షత వహించగా, వివిధ శాఖల అధికారులు, ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి, భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఆనాడు భగీరథుడు ఘోర తపస్సు ద్వారా అవిశ్రాంతంగా కృషి చేసి ఆకాశ గంగను ఆకాశం నుండి భూమికి తెచ్చాడని పురాణ ఇతిహాసాలలో పేర్కొనబడిందని అన్నారు. ఏదైనా కష్టమైన కార్యం సాధించాలంటే మహర్షి భగీరథుడి కృషిని ప్రస్తావిస్తూ, ఆ స్ఫూర్తితో ముందుకు సాగాల్సిందిగా ఇప్పటికీ పెద్దలు సూచిస్తారని గుర్తు చేశారు. మహనీయులను స్మరించుకుంటూ వారి స్ఫూర్తితో సమాజ హితానికి పాటుపడేందుకు వీలుగా ప్రభుత్వం మహనీయుల జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తోందని అన్నారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా మహనీయుల ఆలోచనా విధానాలతో నేడు మనమంతా ముందుకు సాగితే సమాజం సత్వర అభివృద్ధి సాధించేందుకు, రుగ్మతలు దూరం అయ్యేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారిణి స్రవంతి, సహాయ అధికారి నర్సయ్య, బీసీ సంఘాల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శార్మిక నగర్ బోర్గాం పిలో 139 వ మేడే వారొత్సావాము



ప్రజాజ్యోతి నిజామాబాదు ఈ రోజు 139 వ మేడే వారొత్సావాల భాగంగా శార్మిక నగర్ బోర్గాం పి లో ఉదయం 9గంటలకు సిపిఐ మాల్ ఆన్ డి నిజామాబాద్ డివిజన్ కార్యదర్శి కా పరుచూరి శ్రీధర్ ఎర్రజెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మాల్ జిల్లా నాయకులు కా వేల్పూరు భూమయ్య, నగర్ కార్యదర్శి కా నీలం సాయిబాబా, నగర కమిటి సభ్యులు కా రమేశ్ , పిడిఎసు జిల్లా కార్యదర్శి కా రాజేశ్వర్, ఇఫ్ట్ జిల్లా ఉపాధ్యక్షులు కా దేవరాజ్ మల్లిఖార్జున్, కా గాదేపాక నతన్, దండెం పొచయ్య, గదరాజ్ మల్లేష్, నిర్మల, కొమ్ము లక్ష్మి, గడ్డల ఎలిశమ్మా, కరుణాకర్, కొంగరి బాబు, రొడ్డ నరేష్, గోల్కొండ సుధాకర్, గడ్డల రాజు, కిషన్, సుబ్రమాన్యామ్ 50మంది కాలనివాసులు పాల్గొన్నారు

## రాష్ట్ర జూనియర్ సాఫ్ట్ బాల్ బాలికల పోటీలలో జిల్లా జట్టు ప్రథమ స్థానం





ప్రజాజ్యోతి న్యూస్ నిజామాబాదు రూరల్ ఆర్ సి ఈనెల 2 నుండి 4 వరకు వివేకానంద స్టేడియం జగిత్యాల జిల్లాలో జరిగిన 11వ రాష్ట్ర జూనియర్ బాలికల చాంపియన్షిప్ పోటీలలో జిల్లా జట్టు ఫైనల్ మ్యాచ్ లో సిద్దిపేట జట్టుపై 01-0 పరుగుల తేడాతో విజయం సాధించి టోర్నమెంట్ ఛాంపియన్ గా నిలిచినట్లు జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు వి ప్రభాకర్ రెడ్డి మరియు ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్ తెలిపారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగిత్యాల మున్సిపల్ కమిషనర్ స్పందన, సాఫ్ట్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సంయుక్త కార్యదర్శి కే శోభన్ బాబు మరియు తెలంగాణ రాష్ట్ర సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్ లు విచ్చేసి బహుమతులు అందజేశారు. టోర్నమెంట్లో ఉత్తమ క్యాచర్ గా డి లిఖిత ప్రత్యేక బహుమతిని అందుకుంది జిల్లా జట్టుకు కోచ్ మేనేజర్లుగా ఈ.నరేష్, ఎం సుజాత, జి.వినయ్ మరియు తిరుపతి లు వ్యవహరించారు. నిజామాబాదు టీమ్ మొదటి బాయుమతి ఉత్తమ క్యాచర్ గా ప్రత్యేక బహుమతిని అందుకుంటున్న డి లిఖిత.

# వాలీబాల్ సమ్మర్ కోచింగ్ క్యాంప్



ప్రజాజ్యోతి న్యూస్ ప్రభుత్వ పాఠశాల బడా బీంగల్ పాఠశాలలో కొనసాగుతున్న వాలీబాల్ శిక్షణ శిబిరం 20 రోజులపాటు శిబిరం కొనసాగుతుందని పాఠశాల పిడి భూపతి తెలిపారు విద్యార్థులు బాలురు, బాలికలు, 20 నుండి 30 మందిపాలుగోంటున్నారు ప్రతి ఒక విద్యార్థి నేర్చుకో వాలని, క్యాంప్ వినియోగించు కోవాలని ప్రధానా ఉపధ్యాయుడు, ఉపాధ్యాయులు తెలియజేశారు.

# అందగత్తె ఆటకు వందనం..అన్నదాత చేతికి సున్నం



హైదరాబాద్, మే5ప్రజాజ్యోతి నిజామాబాదు ఖాళీ ఖజానా అంటూ పదేపదే పేద ఏడ్పులు ఏడ్చే కాంగ్రెస్ ప్రభుత్వం మిస్ వరల్డ్ పోటీల కోసం అందగత్తెలకు రెడ్ కార్పెట్ పరుస్తూ దేశానికి అన్నం పెట్టే అన్నదాతల చేతికి సున్నం పెట్టడం దుర్మార్గమని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి మండిపడ్డారు. సర్కారు పెద్దలకు అందం హిందోళం కాగా రాష్ట్రంలో వ్యవసాయం గందరగోళంగా మారిందని ఆయన వ్యాఖ్యానించారు.ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యం కొనే దిక్కు లేక రోడ్లపాలైన రైతులను పట్టించుకోకపోవడం విచారకరమని ఆయన ధ్వజ మెత్తారు. కొనుగోలు కేంద్రాలు అలంకార ప్రాయం. రైతులకు కనిపించని అధికారుల దర్శనభాగ్యం. తూకం వేయడానికి కాంటాలు, కొన్న ధాన్యం తరలించడా నికి లారీలు లేని పరిస్థితి. పైగా ఇది ప్రజాపాలనంటూ కాంగ్రెస్ నీతులు చెబుతోంది అని జీవన్ రెడ్డి నిప్పులు చెరిగారు. ఒక్క మాటలో చెప్పాలంటే గన్నీ బ్యాగ్ లకే గతిలేదు, రేవంత్ సర్కార్ కు మతిలేదు అని ఆయన ఎద్దేవా చేశారు. రైతు భరోసా రాక రైతులు నానా పాట్లు పడుతుంటే ఏ మాత్రం అక్కరకు రాని అందాల పోటీలు నిర్వహించ డానికి రూ. 200కోట్లు ఖర్చు పెట్టడం ప్రభుత్వ తిరోగమన విధానాలకు పరాకాష్ట అని ఆయన విమర్శించారు.అతివల సౌందర్యం పెట్టుబడిగా తెలంగాణ రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ పెంచి అభివృద్ధి చేస్తామనడం సిగ్గుచేటు అని ఆయన దుయ్యబట్టారు. అది బ్యూటీ కాంటెస్ట్ కాదు, కాంగ్రెస్ లూటీ కాన్సెప్ట్ అని ఆయన ఆరోపించారు. ఇందిరమ్మ రాజ్యమంటే ఇదేనా?. రైతు వ్యతిరేక కాంగ్రెస్ హింసారాజ్యం వద్దేవద్దు. పదేండ్ల పాలనలో వ్యవసాయానికి స్వర్ణ యుగం తెచ్చి రైతును రాజును చేసిన కేసీఆర్ రాజ్యమే ముద్దు అని తెలంగాణ రాష్ట్ర రైతాంగం ముక్తకంఠంతో కోరుకుంటున్నదని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు.

## పెర్కిట్‌లో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



ప్రజాజ్యోతి నిజామాబాదు అప్పటి మధురస్మృతులను. తీపి జ్ఞాపకాలను. గుర్తు చేసుకున్న విద్యార్థులు. ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్ర పరిధిలోని పెర్కిట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని 2002-2003 కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళన కార్యక్రమాన్ని.. ఎన్నాళ్ళ. కేన్నాళ్ళకో.. అన్నట్లుగా.23 సంవత్సరాల తరువాత కోటార్ మూర్ పెర్కిట్ లో ని జి ఆర్ గార్డెన్ లో ఆదివారం పూర్వ విద్యార్థులు అందరూ ఒకచోట కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు వివిధ రాష్ట్రాల్లో వున్నప్పటికి ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమానికి హాజరై ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా ఒకరికొకరు పూర్వ విద్యార్థులు వారి కుటుంబ విషయాలు తెలుసుకొని ఆత్మీయంగా పలకరించుకున్నారు. ప్రస్తుతం ఎవరెవరు ఏం చేస్తున్నారు అనే విషయాలను, వారి వారి పిల్లల చదువుల గురించి తెలుసుకున్నారు. గతంలో పాఠశాల స్థాయిలో అప్పటి చిన్ననాటి తీపి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని, మధురస్మృతులను పూర్వ విద్యార్థులు నెమరు వేసుకున్నారు.1998 నుండి 2003 వరకు బోధించిన ఉపాధ్యాయులు వేణుగోపాల్ చారి సార్, శంకర్ సార్, గుండోజి నరేందర్ సార్, సురేందర్ సార్, నర్సయ్య సార్, ఓబన్న సార్, పసుపుల రఘునాథ్ సార్, రాస దయాకర్ అలాగే అప్పటి ఆఫీసు సబర్డినేట్ సత్తార్ గారినీ కూడా ఘనంగా సన్మానించారు. అనంతరం పూర్వ విద్యార్థులందరూ పలు సినిమా గీతాలపై చేసిన నృత్యాలు అందరిని ఎంతగానో అలరించాయి. తర్వాత పూర్వ గురువులు, విద్యార్థులు అందరూ కలిసి భోజనాలను ఆరగించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తోగర్ల శివప్రసాద్, ఇట్టెడి సంతోష్ రెడ్డి, శశికాంత్, గంగా ప్రసాద్, రాజా గౌడ్, దొంగమంటి నరేష్, జక్కుల స్వప్న, సల్మా భాను, కావేరి, పావని, స్రవంతి, రజిత తదితరులు పాల్గొన్నారు.

## జన గణనతో పాటు కులగనన చెయ్యాలి



నిజామాబాద్ జిల్లా రూరల్ దేశవ్యాప్తంగా జన గణనతో పాటు కులగనన చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్వహించి ఆర్డినెన్స్ జరి చేయడం పట్ల నిజాంబాద్ రూరల్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ సోప్పరీ వినోద్ స్వాగతించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో చేయించిన కులగణన దేశానికి రోల్ మోడల్ గా నిలిచిందని సోప్పరీ వినోద్ అన్నారు తెలంగాణ ప్రభుత్వం బీసీలకు రాజకీయ విద్య ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ శాసనసభలు చేసిన బిల్లును గవర్నర్ ఆమోదించడం పట్ల సొప్పారి వినోద్ హర్షం ప్రకటించారు స్వతంత్ర భారతదేశంలో కులగలన చేయించిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందన్నారు కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పిస్తూ చట్టం చేసిందన్నారు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రాజు గాంధీ ఆలోచనల మేరకు జరిగిందన్నారు

## చిన్నారుల ప్రాణాలను కాపాడడానికి రక్త దాతలు రావడం అభినందనీయం

– ఉప్పల శ్రీనివాస్ గుప్తా 53 వ జన్మదిన సందర్భంగా మెగా రక్తదాన శిబిరం విజయవంతం

– రక్తదాతలను అభినందించిన ఉప్పల శ్రీనివాస్ గుప్తా, దుద్దెల శ్రీనివాస్



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 4. బిబిపేట్ మండల కేంద్రంలో ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త 53 వ జన్మదిన సందర్భంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ టూరిజం కార్పొరేషన్ డెవలప్మెంట్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త, జైళ్ల శాఖ హైదరాబాద్ రేంజ్ డిఐజి దుద్దెల శ్రీనివాస్ లు మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదానానికి ముందుకు వచ్చిన రక్తదాతలందరికీ అభినందనలు తెలియజేస్తూ ప్రశంస పత్రాలను, స్టీల్ వాటర్ బాటిల్స్ ను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ తన జన్మదినానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ భవిష్యత్తులో తలసేమియా చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేస్తామని కామారెడ్డి రక్తదాతల సమూహం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సంయుక్తంగా ఇప్పటివరకు 3 వేల యూనిట్ల రక్తాన్ని చిన్నారుల కోసం అందజేయడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చిన్నారుల ప్రాణాల కాపాడడం కోసం మరిన్ని రక్తదాన శిబిరాలను నిర్వహిస్తామని అన్నారు. ఈ సందర్భంగా జైళ్ల శాఖ హైదరాబాద్ రేంజ్ డీఐజీ దుద్దెల శ్రీనివాస్,ఐవిఎఫ్ సేవాదళ్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు మాట్లాడుతూ ఉప్పల శ్రీనివాస్ గుప్తా చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు ఎంతో ఆదర్శనీయమని ఏడు వేల మంది ఆడపిల్లల పెళ్లిళ్లకు పుస్తె,మట్టెలను అందజేసిన గొప్ప మానవతావాది,అని వాసవి క్లబ్ బీబీపేట్ కు ఐదు కూలర్ల ను తన జన్మదినం సందర్భంగా అందజేస్తానని పేర్కొనడం వారికి ఉన్న సామాజిక సేవా దృక్పథానికి నిదర్శనంగా కనబడుతుందని అన్నారు. జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొనసాగించాలని ఆకాంక్షించారు.ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో కంటి పరీక్షలను అవసరమైన వారికి కళ్లద్దాలను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ హైమద్,ఉపాధ్యక్షులు పర్శ వెంకటరమణ, వాసవి క్లబ్ అధ్యక్షుడు నాగభూషణం, కార్యదర్శి ఉప్పల సాయినాథ్, కోశాధికారి రెడ్డి శెట్టి నాగభూషణం,మాజీ డిప్యూటీ గవర్నర్ దుద్దెల విశ్వప్రసాద్, అంతర్జాతీయ వాసవి క్లబ్ కోఆర్డినేటర్ బాశెట్టి నాగేశ్వర్, బచ్చు చంద్రశేఖర్, పబ్బు యాదగిరి, రెడ్ శెట్టి వెంకటేశం లు పాల్గొనడం జరిగింది.

## హామీ ఇచ్చి అమలు చేసిన పథకాలను ప్రచారం నిర్వహించుకోవడంలో కాంగ్రెస్ విఫలమవుతుంది

– సిపిఐ జిల్లా కార్యదర్శి పి సుధాకర్



కోటగిరి, ఏప్రిల్ 4 , ప్రజా జ్యోతి. కోటగిరి మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ ఆదివారం నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన పథకాలను అమలు చేస్తున్నప్పటికీ ప్రచారం చేసుకోవడంలో విఫలం చెందుతుందని అన్నారు గత ప్రభుత్వం సంబండవర్గాలకు ఎన్నో హామీలు ఇచ్చిందని దళితులకు ముఖ్యమంత్రి ఇస్తామని, ఇంటింటికి ఉద్యోగం, అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డు, రైతాంగానికి లక్ష రుణమాఫీ ఇంకా అనేకమైన హామీలు ఇచ్చి నెరవేర్చలేదని అన్నారు. రాష్ట్రంలో ఒక లక్ష 58 వేల కోట్లు అప్పుతెచ్చి బిఆర్ఎస్ తెచ్చిన అప్పులకు వడ్డీనే ఒక లక్ష 52 వేల కోట్లు చెల్లించిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రైతాంగానికి ఇచ్చిన హామీ మేరకు ఒకేసారి రుణమాఫీ చేసినప్పటికీ ఇంకా రెండు లక్షలపై ఉన్నవారికి రెండు లక్షల రూపాయలు రుణం మాఫీ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు పట్టాదారే కాకుండా కష్టపడ్డ అటువంటి రైతులకు బోనస్ రూపంలో చెల్లించడం శుభపరిణామమణి అన్నారు ఈ ప్రెస్ మీట్ లో సిపిఐ మండల కార్యదర్శి ఏ.విటల్ గౌడ్, నాయకులు బర్ల.సునీల్ కుమార్, శివరాజ్, పండరి పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో రైతులకి అపార నష్టం



కామారెడ్డి రూరల్ ప్రజా జ్యోతి మే 4 కామారెడ్డి జిల్లాలో పలు ప్రాంతాల్లో అకాల వర్షాలు కురిశాయి. కామారెడ్డి మండలం వడ్లూరు ఇస్రోజీవాడి గర్గల్ శాబ్దిపోర్ గ్రామంలో వడగళ్ల వాన పడడంతో వడ్ల కళ్లలో రైతులు ఆందోళనలో ఉన్నారు. కొందరి వడ్లు వర్షానికి తడిసి ముద్ద అయినవి. కొనుగోలు కేంద్రంలో కూడా కొనుగోలు ఆలస్యం కావడంతో రైతులను మరింత ఇబ్బందికి గురిచేసింది. ఇకనైనా ప్రభుత్వం దీనిపై చర్య తీసుకోవాలని రైతులు ఆదివారం కోరారు.

# గొంతు ఎండుతుంది. పట్టించుకోరా?

– ఖాళీ బిందెలతో రోడ్డెక్కిన మహిళలు



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి (బిచ్కుంద) మే 4. కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని స్థానిక 12వ వార్డులో మంచి నీటి కొరత ఏర్పడింది. గుక్కెడు నీళ్లు దొరక్క మహిళలు రోడ్డెక్కారు. ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. బిచ్కుందలోని 12వ వార్డులో బోర్ మోటార్ల ద్వారా నీళ్లందించేవారు. అయితే పంచాయతీ సిబ్బంది ఈ మధ్యకాలంలో పట్టించుకోలేదు. దీంతో గ్రామంలో నీటికి కటకట ఏర్పడింది. తాగునీరు దొరక్క స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఊరికి దూరంగా ఉన్న ప్రాంతాల నుంచి బిందెలతో నీళ్లు తెచ్చుకుని గొంతు తడుపుకుంటున్నారు. ఇప్పటికైనా బోర్ మోటార్ల ద్వారా నీటిని అందించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం పట్టించుకోకపోతే నిరసనను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.



# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

## అన్నదాతలకు అవగాహన కార్యక్రమం

వార్గల్, ప్రజాజ్యోతి:
ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని పరిశోధన ఫలితాలను క్షేత్రస్థాయిలో రైతులకు వ్యవసాయ విజ్ఞానాన్ని అందించాలనే సదుద్దేశంతో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు నేరుగా రైతులకు వ్యవసాయ విజ్ఞానాన్ని అందించడానికి వ్యవసాయ శాఖ సంయుక్త సహకారంతో ఈ నెల ఐదో తేదీ నుండి జూన్ నెల 13వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా అన్నీ గ్రామల్లాలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారిణి శేష శయన తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ వానాకాలం ప్రారంభంలోనే రైతులకు వ్యవసాయ మరియు అనుబంధ రంగాలకు సంబంధించి వివిధ అంశాలపై అవగాహన కల్పించడంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలోని రైతులకు వ్యవసాయంలో వస్తున్నటువంటి నూతన సాంకేతిక అంశాలను అవగాహన పరచడంతో పాటు అధిక దిగుబడులను ఇచ్చేటువంటి నూతన వంగడాలు మరియు రకాల పై శిక్షణతో పాటుగా ముఖ్యంగా యూరియా వాడకం తగ్గించడం, మోతాదుకు మించి రసాయన ఎరువుల వాడకం వల్ల కలిగే నష్టాల గూర్చి, విత్తన కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి, భూగర్భ జలాల పరిరక్షణ కోసం సాగు నీటి వినియోగం పై అవగాహన, పంటల మార్పిడి, చెట్ల పెంపకం పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల గూర్చి విస్తృతంగా రైతులకు అవగాహన కల్పిస్తారు. ఈ కార్యక్రమానికి వర్గల్ మండల పరిధిలోగల రైతులందరూ అధిక సంఖ్యలో పాల్గొని వ్యవసాయ సాంకేతిక అంశాలపై విస్తృత అవగాహన పెంచుకోవాలని రైతులకు సూచించడం జరిగింది.

# ఎల్లాదాస్ నగర్ కాలనీ ఘటనలో ఏడుగురిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు

- దాడికి పాల్పడిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి
- అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షుడు జేరిపోతుల పోతుల పెద్ద లక్ష్మణ్



చిన్నకోడూర్ ,మే4(ప్రజాజ్యోతి):
చేర్యాల మండల పరిధి వేచరేణి గ్రామ శివారు ఎల్లదాసునగర్ కాలనీలోఇటీవల చోటుచేసుకున్న దాడి ఘటనలో ఏడుగురిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి జ్యుడిషియల్ రిమాండ్కు పంపించినట్లు హుస్నాబాద్ ఏసీపీ సతీశ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాల్లోకి వెళితే.. ఎల్లదాసునగర్ కాలనీకి చెందిన వ్యక్తి ఇటీవల మద్యం మత్తులో గ్రామంలోని ఆలయంలో విగ్రహాలను ధ్వంసం చేయగా, స్థానికులు, హిందూ సంఘాల ప్రతినిధులు అతడికి దేహశుద్ధి చేసి, తాళ్లతో కట్టేసి పోలీసులకు అప్పగించారు. అయితే, ఈ విషయంలో వ్యక్తిపై దాడికి పాల్పడిన వీడియో సోషల్మీడియాలో వైరల్ గా మారింది. దళిత సంఘాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టారు. దాడికి పాల్పడిన ఏడుగురిని ఆరెస్ట్ చేసి రిమాండ్కు పంపించామని, మరికొంతమందిని త్వరలో పట్టుకుంటామని ఏసీపీ తెలిపారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు జేరిపోతుల పెద్ద లక్ష్మణ్ మాట్లడుతూ దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు .లేని పక్షాన దళిత సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.

# నిరుపేద కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా

**కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పాల రామ గౌడ్**

**నిరుపేద కుటుంబానికి చెందిన నవ్యకు పుస్తె మట్టెలు అందజేత**

రాయపోల్ మే4 ప్రజా జ్యోతి.
ఉమ్మడి దౌల్తాబాద్ రాయపోల్ మండలంలోని గ్రామాల్లో నిరుపేదలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉండి సేవ చేస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల రామ గౌడ్ స్పష్టం



చేశారు. ఆదివారం రాయపోల్ మండలంలోని మాంతూర్ గ్రామానికి చెందిన పడిగే లక్ష్మి రాములు కూతురు నవ్య వివాహానికి ఆయన ఆదివారం పుస్తె మట్టెలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సేవ చేయడంలో తనకు ఎంతో సంతృప్తి కలుగుతుందని గుర్తు చేశారు. ప్రతి సంవత్సరం పలు గ్రామాల్లో నిరుపేద కుటుంబాలకు చెందిన వదువులకు పుస్తె మట్టలు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. కరోనా సమయంలో కూడా మండల వ్యాప్తంగా ప్రజలకు నిత్యవసర సరుకులు అందించి ఆదుకున్నామని పేర్కొన్నారు. తమకు తోచిన విధంగా నిరుపేదలకు సహసహకారాలు అందించడమే ఏకైక లక్ష్యమని అన్నారు. గ్రామాల్లో నిరుపేద కుటుంబాలకు ఎలాంటి ఆపద వచ్చిన వారిని ఆదుకుంటామని భరోసా కల్పించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. తనకు ఇలాంటి పదవులు లేకున్నా ప్రజలే ముఖ్యమని. ఇందులో భాగంగానే నిరుపేదల అభ్యున్నతికి కృషి చేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల రామా గౌడ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పట్నం యాదగిరి. మండల నాయకులు జీడిపల్లి జనార్ధన్ రెడ్డి. చందు. నర్సింలు. ఈదరమైన యాదగిరి. మాజీ సర్పంచ్ బందారం మల్లేశం. గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గోటి తలంబ్రాల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ తలంబ్రాలు అందిస్తాం

**శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ అధ్యక్షుడు రామకోటి రామరాజు**

**అహ్మదిపూర్ లో భద్రాచల రామయ్య తలంబ్రాల పంపిణీ**

రాయపోల్ మే 4 ప్రజా జ్యోతి
భద్రాచల దేవస్థాన ముత్యాల తలంబ్రాలను పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం నాడు శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వారు గజ్వేల్ మండలం అహ్మదిపూర్ గ్రామంలోని రామాలయలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు తలంబ్రాల విశిష్టత వాటి పవిత్రత తెలియజేసి భక్తులందరికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భద్రాచలం రామయ్య కళ్యానానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గోటి తలంబ్రాలు అందించారన్నారు. వారందరికీ తిరిగి రామయ్య కళ్యాన ముత్యాల తలంబ్రాలు అందిస్తున్నామన్నారు. అందులో అహ్మదిపూర్ గ్రామం నుండి భక్తులు గోటి తలంబ్రాలు పెద్ద ఎత్తున అందించారన్నారు. తలంబ్రాలు అందుకున్న భక్తులు ఈ సందర్భంగా మాట్లాడుతూ మేము భద్రాచలం వెళ్లలేకపోయినా కూడా మా గోటి తలంబ్రాలు కల్యానానికి వెళ్ళాయని తిరిగి మళ్ళీ మాకు ఆ రామయ్య కళ్యాన తలంబ్రాలు అందుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామన్నారు. మమ్మల్ని కూడా రామయ్య సేవలో పాల్గొనేలా చేసిన రామకోటి రామరాజును భక్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.



# వరంగల్ సభకు వెళ్లి వస్తూ తీవ్ర గాయాలు.. చికిత్స పొందుతూ మృతి

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ, ఎఫ్డిసి మాజీ చైర్మన్

వర్గల్, మే 4 ప్రజా జ్యోతి:
బిఆర్ఎస్ రజతోత్సవ సభకు వెళ్లివస్తుండగా, ఒకరు తీవ్ర గాయాలకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి





బాధితులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. వర్గల్ మండలం తునికి మక్తా గ్రామానికి చెందిన చాకలి కనకయ్య (36) (బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త) గత ఆదివారం వరంగల్ లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు వెళ్లి వస్తుండగా, రాత్రి సమయంలో హుస్నాబాద్ వద్ద త్రాగునీటి కోసం కిందికి దిగగా వేగంగా వస్తున్న కారు ఢీ కొట్టింది. దీంతో కనకయ్య తీవ్ర గాయాలకు గురై అపస్మారక స్థితికి చేరుకున్నాడు. దీంతో ఆయనకు అక్కడే ప్రాథమిక చికిత్సలు నిర్వహించి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. కాగా గత వారం రోజులుగా అక్కడ ఆయన చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయనకు బార్య సౌజన్య, ఇద్దరు చిన్న



పిల్లలు శాన్విక, హన్విక ఉన్నారు. అయితే ఈ విషయాన్ని స్థానిక సర్పంచ్ సంతోష వెంకటేష్ గజ్వేల్ లోని ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి దృష్టికి తేగా, వారు గ్రామానికి చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. తక్షణ సహాయంగా రూ 15 వేల అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనకయ్య మృతి బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మంచి క్రమశిక్షణ గల కార్యకర్తను పార్టీ కోల్పోయిందని, బాధిత కుటుంబానికి పార్టీ అన్ని రకాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని పార్టీ అధిష్టానం దృష్టికి ఆదుకోనున్నట్లు వివరించారు.

# దరువు అంజన్నకు గద్దర్ ఐకాన్ 2024 అవార్డు ప్రదానం

**తెలంగాణ ఉద్యమంలో దరువు అంజన్న ది కీలకపాత్ర**

**శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్**

**దరువు అంజన్న మా నాన్నతో కలిసి ఉద్యమంలో ప్రయాణం చేశారు**

**టిఎస్ఎస్ చైర్మన్ వెన్నెల గద్దర్**

**దరువు అంజన్న నికార్సైన ఉద్యమకారుడు**

**అరుణోదయ కళాకారులు విమలక్క**

రాయపోల్ మే 4 ప్రజా జ్యోతి
గద్దర్ ప్రపంచ చరిత్రలో నిలిచిపోయాడని అతని బ్రతుకంతా ప్రజలతోనే గడిపాడని దళిత బహుజన వాడల్లో వెలుగైనాడని



శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ అన్నారు, సాయి అలేఖ్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో భాస్కర ఆడిటోరియంలో జరిగిన గద్దర్ ఐకాన్ అవార్డ్స్ 2024 ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు, కాంగ్రెస్ ప్రభుత్వం గద్దర్ చేసిన సేవలను గుర్తించి ఆయన పేరు మీద గద్దర్ అవార్డులు ఇస్తుందని ఆయన గుర్తు చేశారు, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల గద్దర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం కాంగ్రెస్ ప్రభుత్వం మా నాన్న త్యాగాలను గుర్తించి గద్దర్ అవార్డుల పేరున గొప్ప కార్యక్రమం చేపట్టడం హర్షినియమన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం కళాకారులకు పెద్దపీట వేస్తుందని అన్నారు, టూరిజం శాఖ చైర్మన్ పటోళ్ల రమేష్ రెడ్డి మాట్లాడుతూ గద్దర్ చేసిన సేవలు మరువలేవని ఆయన పేరుమీద అవార్డు ఇవ్వడం హర్షించదగ్గ విషయమని అన్నారు, సాయి అలేఖ్య సాంస్కృతిక సంస్థను అభినందించారు , ప్రజా గాయని విమలక్క మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర వహించిన ఇంతమంది కళాకారులను గుర్తించడం చాలా హర్షించదగ్గ విషయమని అన్నారు, టూరిజం శాఖ మాజీ చైర్మన్ శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ సాయి అలేఖ్య సాంస్కృతిక సంస్థ కళాకారుల పట్ల ఎంతో శ్రద్ధ వహించి వారిలో నిగూఢమైనటువంటి కళను వెలికి తీసే ప్రయత్నం చేస్తుందని వారి సేవలు అభినందనీయమన్నారు. సభకు వేణుగోపాల చారి అధ్యక్షత వహించారు, సీ ఎల్ యాదగిరి, చైతన్య పాటశాలల చైర్మన్ శివరాత్రి యాదగిరి, వీర భోగ వసంత రాయులు అతిథులుగా పాల్గొన్నారు,



ఇందులో భాగంగా ఇంతటి మహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన అరుణ అశోక్ దంపతులను ముఖ్య అతిథులు శాలువా కప్పి సత్కరించారు, అవార్డు గ్రహీత దరువు అంజన్న మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తాను చేసిన త్యాగాన్ని గుర్తించి గద్దర్ ఐకాన్ అవార్డు 2024 కు ఎంపిక చేసిన సాయి అలేఖ్య సాంస్కృతిక సేవా సంస్థ చైర్మన్ అరుణ గారిని పేరుపేరునా అభినందించారు, గద్దర్ అవార్డు అందుకోవడం చాలా గర్వంగా ఉందని అన్నారు ఈ సందర్భంగా కళాకారులు పాడిన పాటలు అలరించాయి.

# అంగరంగ వైభవంగా ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

## పూజలు చేసిన మెదక్ మాజీ పద్మదేవేందర్ రెడ్డి దంపతులు

మెదక్ (ప్రజాజ్యోతి )
హవెలిఘనపూర్ మండలంగాజిరెడ్డిపల్లి గ్రామంలో గౌడ సంఘం



ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన దేవాయలంలో ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి మెదక్ మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి దంపతులు, మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.అమ్మవారి చల్లని చూపు గ్రామ ప్రజల అందరిపై తప్పక ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు ఆయురారోగ్యాలతో



సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నానని అన్నారు. అనంతరం ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. గౌడ సంఘం నాయకులు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డిని,మాజీ ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో హవెలిఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, నాయకులు యామి రెడ్డి, సుభాష్ రెడ్డి,కిష్టా గౌడ్,సాప శ్రీనివాస్. కాయితీ దాసు. అరిగే పోచయ్య. సాప సత్తయ్య. కల్వకుంట్ల పోచయ్య.సాప సాయిలు,కాయితి శ్రీను శ్రీనివాస్, గోండ్ల సత్తయ్య. నర్ర బాలయ్య. గౌండ్ల నాగరాజు. నర నరేష్ రౌతు ప్రతాప్ . ఏసు రెడ్డి,లింగ రెడ్డి, శేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి సాప అంజయ్య గ్రామ గౌడ సంఘం నాయకులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపడి రెండు ఎద్దులు మృతి

చిన్నకోడూర్, మే 4 (ప్రజా జ్యోతి):
మండల పరిధి కిష్టాపూర్ గ్రామానికి చెందిన రైతు చక్రాల బాల్



రాజ్ బావి వద్ద అకాల వర్షాలకు పిడుగు పడి రెండు ఎద్దులు మృతి చెందడం జరిగింది. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ రెండు లక్షల నష్టపరిహారం జరిగిందన్నారు. ప్రభుత్వం వెంటనే ఆదుకొని సహాయ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# అకాల వర్షాలకు తడిసి ముద్దయిన వడ్లను వెంటనే కొనుగోలు చేయాలి

## బిఆర్ఎస్వి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చెట్టుపల్లి భానుచందర్

చిన్నకోడూర్ , మే 4(ప్రజా జ్యోతి):
మండల పరిధిరామునిపట్ల ,గోనేపల్లి,పెద్దకోడూర్,గ్రామాలలోని అకాల వర్షాలకు తడిసి ముద్దయిన వడ్ల కొనుగోలు కేంద్రాలు. అకాల వర్షాలకు తడిసి ముద్దయిపోయిన పట్టించుకునే నాధులే



కరువైపోయారని ఆవేదన వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా బిఆర్ఎస్వి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చెట్టుపల్లి. భానుచందర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రైతులకు పరదలు కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకముందే కొనుగోలు కేంద్రాలకు సరఫరా చేసిందన్నారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచే రైతన్నలకు కన్నీటి బాధలు తప్ప ఎలాంటి ఉపయోగకారాలు పడత లేవని మండిపడ్డారు. వెంటనే రైతులకు కవర్లు ఇయ్యాలి. అకాల వర్షాలకు తడిసి ముద్దయిన వడ్లను వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదివిన విద్యార్థిని విద్యార్థులు విజయకేతనం

## విద్యార్థులకు ఘనంగా సన్మానం

వెల్దుర్తి, ప్రజాజ్యోతి మే 4:
వెల్దుర్తి మండల కేంద్రం ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులు జగ్గ శ్రీ చరణ్ గౌడ్, హనుమాద్రి చంద్రవర్ధన్ గౌడ్, హనుమద్రి పావని, అంగడిపేట శివానిలను డాక్టర్ నాలాచెరువు వెంకటయ్య గౌడ్ సన్మానించారు.



అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులను సన్మానించడం అనేది ఒక గొప్ప విషయమని, ఇది వారి కృషిని, కష్టపడిన విధానాన్ని గుర్తించడానికే కాకుండా, భవిష్యత్తులోనూ వారు మరింత ఉత్తమంగా రాణించేలా ప్రోత్సహించడానికీ దోహదపడుతుం దన్నారు. పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఘనంగా సన్మానం చేయడం ద్వారా, వారు వారి లక్ష్యాలను సాధించగలరని నమ్మకం కలిగించేలా, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచేలా చేయవచ్చున్నారు. సన్మానించడం ద్వారా వారిలో స్ఫూర్తిని, నమ్మకాన్ని పెంచి, వారు భవిష్యత్తులో మరింత ఉత్తమంగా రాణిస్తారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# వేద పాఠశాలకు దరఖాస్తుల స్వీకరణ.. అన్ని వర్ణాల వారు అర్హులే

జహీరాబాద్, మే 04( ప్రజా జ్యోతి న్యూస్)
సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్ గ్రామంలోని దత్తగిరి మహారాజ్ వైదిక పాఠశాలలో ఉచిత ప్రవేశాలు జరుగు తున్నాయని సంస్థాపకులు, మహామండలేశ్వర్ పీఠాధిపతి డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మహ రాజ్, దత్తగిరి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అల్లాడి వీరేశం గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు 14 ఏళ్లలోపు వారు అర్హులని చెప్పారు. వేదంపై ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ, ఏ వర్ణానికి చెందినవారైనా అర్హులేనని తెలిపారు. ప్రస్తుతం ఆశ్రమ పాఠశాలలో 90 మంది విద్యార్థులు కృష్ణ యజుర్వేదంలోని వివిధ కోర్సులు చదువు తున్నారని వారు పేర్కొన్నారు. ఆశ్రమంలో వేదం పఠించే విద్యార్థులకు ఉచిత బోధన, భోజనం, వసతి కల్పిస్తున్నారు. విద్యార్థులకు ఆరేళ్లపాటు శిక్షణ ఉంటుందని వారు అన్నారు. ప్రవేశ, వర, ప్రవర కోర్సులు (అర్చక, పౌరోహిత్య షోడశ సంస్కార విద్య) వేదాంత విజ్ఞానంపై బోధన ఉంటుందని తెలిపారు. విద్యార్థులకు సిద్దేశ్వరానందగిరి మహారాజ్ ఆధ్వర్యంలో వేదాంత, న్యాయ, యోగదర్శనం, ధ్యానం, భజన, గ్రంథపఠనం తదితర తరగతులు ఉంటాయని ట్రస్ట్ చైర్మన్ అల్లాడి వీరేశం పేర్కొన్నారు. ప్రస్తుతం ముగ్గురు ఆచార్యులు పాఠశాలలో పనిచేస్తున్నారు. ఇప్పటికే దరఖాస్తులు ప్రారంభమైనట్లు వివరించారు. ఈ నెల 29న మౌఖిక పరీక్ష నిర్వహిస్తామన్నారు. జూన్ 5న అడ్మిషన్లు జరుగుతాయని, జూన్ 12న లింగదీక్షతో తరగతులు ప్రారంభమవుతాయన్నారు. ఆసక్తి గలవారు దత్తగిరి ఆశ్రమ కార్యాలయాన్ని లేదా మరింత సమాచారం కోసం చరవాణి 9177259329, 8639258008 ద్వారా సంప్రదించాలని కోరారు.





## ప్రశాంతంగా ముగిసిన నీట్ ప్రవేశ పరీక్షలు

### - పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్






**వికారాబాద్ ప్రతినిధి, మే 04(ప్రజా జ్యోతి):** వికారాబాద్ మునిసిపల్ పరిధిలో ఆదివారం నిర్వహించిన నీట్ ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. జడ్పీ బాలికలు, బాలుర ఉన్నత పాఠశాలలు, గురుకుల పాఠశాల కళాశాల, సంఘం లక్ష్మీబాయి గురుకుల, కొత్తగడిలోని గురుకుల పాఠశాల, కళాశాలల్లో జరుగుతున్న నీట్ ప్రవేశ పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి తో కలిసి పర్యవేక్షించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఏర్పాటుచేసిన సౌకర్యాలపై ఆరా తీశారు. 5 పరీక్షా కేంద్రాల్లో 1193 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కావలసి ఉండగా 39 మంది అభ్యర్థులు పరీక్షకు గైర్హాజర్ అయ్యారు. 1154 మంది పరీక్షలకు హాజరు కావడం జరిగింది.

## ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా

### - వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ ప్రతినిధి, మే 04 (ప్రజా జ్యోతి):** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశము హాలు లో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో రేపటి నుండి జరిగే రెవిన్యూ సదస్సులు కార్యక్రమాలు ఉండడంతో ఈ నెల 5న జరగాల్సిన ప్రజావాణిని వాయిదా వేయడం జరిగిందని తెలిపారు. జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని, కలెక్టరెట్ కార్యాలయానికి ప్రజలు ఎవ్వరు కూడా రాకూడదని కలెక్టర్ కోరారు.

## దుర్గం చెరువు గ్రామంలోవృధాగా పోతున్న మంచినీరు వ్యవస్థ రేషన్ షాప్ ముందు బురద మయం

### - రేషన్‌కు వచ్చే జనం ఇబ్బందులు
### - పట్టించుకోని పంచాయతీ అధికారులు






**మోమిన్‌పెట్ మే 4 (ప్రజా జ్యోతి) :** మంచినీరు వృధాగా పోతున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో రేషన్ షాప్ ముందు బురదమయంగా మారిందని రేషన్ బియ్యం తీసుకొని వెళ్ళటానికి వచ్చిన ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారు బోరు నీరు వృధాగా పోవటం గ్రామాలలో ప్రజలు అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు గ్రామంలో పంచాయతీ సెక్రెటరీ ఎవరు అనేది ప్రజలకు తెలియడం లేదని అన్నారు పంచాయతీ సెక్రెటరీ గ్రామము పైన అవగాహన లేకపోవడం తో ప్రజలకు ఇబ్బంది పెడుతుందని అన్నారు సంబంధిత అధికారులు పట్టించుకోని వృధాగా పోతున్న నీటి వ్యవస్థను బాగు చేయాలని గ్రామస్తులు అన్నారు ప్రజలకు ఇబ్బందులకు గురి చేయకూడదని కోరారు.

## కోడంగల్‌లో ఘనంగా ఎంపీ డీకే. అరుణ జన్మదిన వేడుకలు



**కొడంగల్ మే 4 ప్రజా జ్యోతి న్యూస్ :** కొడంగల్ మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ జన్మదిన వేడుకలను బిజెపి నాయకులు గంటి సర్వేశ్వర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, కోడంగల్ లో బిజెపి నాయకులు కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా బిజెపి నాయకులు బసవరాజ్, గంటి సర్వేశ్వర్ లు మాట్లాడుతూ ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని రాజకీయాలలో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో సాయికుమార్. పాండురంగం. మహేష్. దత్తు తదితరులు పాల్గొన్నారు.

## యన్‌యన్‌జి యువ సేనా ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు




**పటాన్ చెరు, మే 04 ప్రజాజ్యోతి :** వేసవిలో ప్రజలకు చల్లదనం అందించేందుకు సామాజిక బాధ్యతతో అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బాలాజీ నగర్‌లో యన్ యన్‌జి యువ సేనా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మున్సిపల్ తాజా మాజీ వైస్ చైర్మన్ నందరం నరసింహ గౌడ్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు "తీవ్రమవుతున్న వేళ వేసవి వేడి నుంచి ఉపశమనం కలిగించేందుకు ఈ చలివేంద్ర బాగా ఉపయోగపడుతుందని ప్రజలకు స్వచ్ఛమైన తాగు నీరు అందించాలన్న సంకల్పంతో ఈ చలివేంద్ర ఏర్పాటయ్యింది" అని తెలిపారు. కార్యక్రమంలో లింగం గౌడ్, రవి, రాజు, గోవింద్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కాలనీలలో సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తా

### కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్ మే 4(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్‌లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, కాలనీల సభ్యులు, మహిళలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వారి ప్రాంతాలలో నెలకొన్న మంచినీటి, కరెంట్, మంజీర నీటి డ్రైనేజీ మరియు తదితర సమస్యలు పరిష్కరించాలని పలువురు విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. గౌరవనీయులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టి అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

## రాఘవేంద్ర కాలనీలో రోడ్డు, డ్రైనేజీ సమస్యలపై కాలనీ వాసులతో కలిసి పర్యటించిన బీజేపీ నేత చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి



**కుత్బుల్లాపూర్ మే 4(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి రాఘవేంద్ర కాలనీ లో రోడ్డు,డ్రైనేజీ మరియు శానిటైజేషన్ సమస్యలతో ఇబ్బంది పడుతున్నామని కాలనీ వాసులు తెలియజేయడంతో కాలనీ వాసులతో కలిసి కాలనీ లో పర్యటించి కాలనీ లో ఉన్న సమస్యల యొక్క వివరాలను కాలనీ వాసులను అడిగి తెలుసుకున్న బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు బీ.వీ నారాయణ,132 జీడిమెట్ల డివిజన్ బీజేపీ అధ్యక్షులు జోగిని రాజు, ఏ.ఉమాపతి రావు,బి. సతీష్, ఆర్. చంద్రమౌళి,వి.శ్రీకాంత్, సతీష్ చక్రవర్తి, పి.వి.శ్రీనివాస్, ఉపేంద్ర, ఎం.కోటేశ్వర్ రావు, రాములు గౌడ్, మహేందర్ రెడ్డి, మల్లేష్ గౌడ్, మాధవ రెడ్డి, జ్ఞానేశ్వర్ గౌడ్, రామానుజం, ఎచ్.డి.ఎఫ్.సి. రాజు తదితరులు పాల్గొన్నారు.

## దరువు అంజన్నకు గద్దర్ ఐకాన్ 2024 అవార్డు ప్రదానం

### - తెలంగాణ ఉద్యమంలో దరువు అంజన్న ది కీలకపాత్ర
### - గడ్డం ప్రసాద్ శాసనసభ స్పీకర్
### - దరువు అంజన్న మా నాన్నతో కలిసి ఉద్యమంలో ప్రయాణం చేశారు : వెన్నెల గద్దర్ టి ఎస్ ఎస్ చైర్మన్
### - దరువు అంజన్న నికార్సైన ఉద్యమకారుడు : విమలక్క



**కుత్బుల్లాపూర్ మే 4 (ప్రజా జ్యోతి) :** గద్దర్ ప్రపంచ చరిత్రలో నిలిచిపోయాడని అతని బ్రతుకంతా ప్రజలతోనే గడిపాడని దళిత బహుజన వాడల్లో వెలుగైనాడని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ అన్నారు, సాయి అలేఖ్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో భాస్కర ఆడిటోరియంలో జరిగిన గద్దర్ ఐకాన్ అవార్డ్స్ 2024 ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు, కాంగ్రెస్ ప్రభుత్వం గద్దర్ చేసిన సేవలను గుర్తించి ఆయన పేరు మీద గద్దర్ అవార్డులు ఇస్తుందని ఆయన గుర్తు చేశారు, తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ వెన్నెల గద్దర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం కాంగ్రెస్ ప్రభుత్వం మా నాన్న త్యాగాలను గుర్తించి గద్దర్ అవార్డుల పేరున గొప్ప కార్యక్రమం చేపట్టడం హర్షినియమన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం కళాకారులకు పెద్దపీట వేస్తుందని అన్నారు, టూరిజం శాఖ చైర్మన్ పటోళ్ల రమేష్ రెడ్డి మాట్లాడుతూ గద్దర్ చేసిన సేవలు మరువలేవని ఆయన పేరుమీద అవార్డు ఇవ్వడం హర్షించదగ్గ విషయమని అన్నారు, సాయి అలేఖ్య సాంస్కృతిక సంస్థను అభినందించారు , ప్రజా గాయని విమలక్క మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర వహించిన ఇంతమంది కళాకారులను గుర్తించడం చాలా హర్షించదగ్గ విషయమని అన్నారు, టూరిజం శాఖ మాజీ చైర్మన్ శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ సాయి అలేఖ్య సాంస్కృతిక సంస్థ కళాకారుల పట్ల ఎంతో శ్రద్ధ వహించి వారిలో నిగూఢమైనటువంటి కళను వెలికి తీసే ప్రయత్నం చేస్తుందని వారి సేవలు అభినందనీయమన్నారు. సభకు వేణుగోపాల చారి అధ్యక్షత వహించారు, సీ ఎల్ యాదగిరి, చైతన్య పాటశాలల చైర్మన్ శివరాత్రి యాదగిరి, వీర భోగ వసంత రాయులు అతిథులుగా పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఇంతటి మహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన అరుణ అశోక్ దంపతులను ముఖ్య అతిథులు శాలువా కప్పి సత్కరించారు, అవార్డు గ్రహీత దరువు అంజన్న మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తాను చేసిన త్యాగాన్ని గుర్తించి గద్దర్ ఐకాన్ అవార్డు 2024 కు ఎంపిక చేసిన సాయి అలేఖ్య సాంస్కృతిక సేవా సంస్థ చైర్మన్ అరుణ పేరుపేరునా అభినందించారు, గద్దర్ అవార్డు అందుకోవడం చాలా గర్వంగా ఉందని అన్నారు ఈ సందర్భంగా కళాకారులు పాడిన పాటలు అలరించాయి.

## వి వ్రాప్ గిఫ్టింగ్ స్టూడియోన ప్రారంభించిన కొమిరిశెట్టి సాయిబాబా



**శేరిలింగంపల్లి, మే 04 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడ చిత్రపురి కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన వి వ్రాప్ గిఫ్టింగ్ స్టూడియో ను ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు,గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ... నూతనంగా ఏర్పాటు చేసిన వి వ్రాప్ గిఫ్టింగ్ స్టూడియో వారికి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. ఎక్కడెక్కడికో వెళ్లి గిఫ్ట్ ఐటమ్స్,ఇతర వస్తువులు తెచ్చుకునేవాళ్ళం నేటి అత్యాధునిక టెక్నాలజీ తో మారుతున్న కాలంతో అన్ని మనకి దెగ్గర్లోనే దొరకడం సంతోషకరమైన విషయం అని ఆయన అన్నారు.అదే విధంగా ప్రజలకు అందుబాటు ధరలు ఉంచి దిగువ మధ్య తరగతి వారికి కూడా అందుబాటులో ఉండేలా చూసుకోవాలి అని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు హరి కృష్ణ %ఇ% స్నేహ,డిఎస్ఆర్ గ్రూప్ డైరెక్టర్ అమూల్య రెడ్డి తదితరులుపాల్గొన్నారు.

## సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రంక్ డ్రైవింగ్



**శేరిలింగంపల్లి, మే 04 (ప్రజాజ్యోతి):** ఈ వారాంతంలో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రంక్ డ్రైవింగ్ పరీక్షను నిర్వహించారు, దీని ఫలితంగా 238 మంది నేరస్థులు పట్టుబడ్డారు. మొత్తం 187 ద్విచక్ర వాహనాలు, 04 త్రిచక్ర వాహనాలు, 45 నాలుగు చక్రాల వాహనాలు, 02 భారీ వాహనాలు.35 ఎం జి/100 ఎమ్ ఎల్, 200 ఎం జి/100 ఎం ఎల్ మధ్య బ్లడ్ ఆల్కహాల్ సాంద్రతలు (ఏబిసి) కలిగిన 220 మంది నేరస్థులు పట్టుబడ్డారు,200 ఎం జి/100 ఎం ఎల్ 300 ఎం జి/100 ఎం ఎల్ మధ్య బ్లడ్ ఆల్కహాల్ సాంద్రతలు (ఏ బి సి) కలిగిన 13 మంది నేరస్థులు పట్టుబడ్డారు,301 ఎం జి/100 ఎం ఎల్ నుండి 500 ఎం జి/100 ఎం ఎల్ మధ్య బ్లడ్ ఆల్కహాల్ సాంద్రతలు (ఏబిసి) కలిగిన 5 మంది నేరస్థులు పట్టుబడ్డారు.పట్టుకున్న వారందరినీ హై కోర్టు ముందు హాజరుపరుస్తారు.ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణమైతే, భారతీయ న్యాయ సంహిత2023 (హత్యకు సమానం కాని నేరపూరిత నరహత్య) సెక్షన్ 105 కింద వారిని అరెస్టు చేసి జైలుకు పంపుతారు. దీనికి గరిష్టంగా 10 సంవత్సరాల జైలు శిక్ష, జరిమానా విధించబడుతుంది. అని సైబరాబాద్ పోలీసులు తెలిపారు.

## 2004- 2005 సంవత్సర పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) మే 04 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004 2005లో చదువుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వైభవంగా నిర్వహించారు.పూర్వ విద్యార్థులు కలుసుకుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.ఈ సందర్భంగా పలు సాంస్కృతిక,సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అప్పటి ఉపాధ్యాయులను సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు అంజయ్య, రమేష్, వెంకట్ రెడ్డి,సంగీత,వీరేషం,కృష్ణయ్య,సందీప్,శ్రీశైలం,శ్రీనివాస్ రెడ్డి, మల్లికార్జున్, శేషిదర్, తదితరులు మాట్లాడుతూ, అంతంత మాత్రమే సదుపాయాలు ఉన్న నాటి రోజుల్లో చదువుకున్న విద్యార్థులు నేడు ఉన్నత స్థాయిలో ఉండడం తమకు గర్వకారణంగా ఉందన్నారు. 20 ఏళ్ళ తరువాత కూడా తమను గుర్తుంచుకుని సత్కరించడం ఎంతో సంతోషం కలిగిస్తుందన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయం చేశారు. చౌడాపూర్ హైస్కూల్లో 2004–2005 విద్యా సంవత్సరంలో చదివిన విద్యార్థులు ఆదివారం అదే పాఠశాలలో కలుసుకున్నారు. పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి

### - సిపిఎం పార్టీ డిమాండ్



**తాండూర్, మే 4 ప్రజా జ్యోతి :** గత ప్రభుత్వం పేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పూర్తి చేసి ఇండ్లు లేని పెద ప్రజలకు పంపిణీ చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వం గా చెబుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని పేదల కోసం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లే, అర్హులైన పేదలకు హైదరాబాద్ రోడ్డు మార్గంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తి చేసి అర్హులైన నిరుపేదలను గుర్తించి పంపిణీ చేయాలన్నారు. ఎంతో మంది నిరుపేద ప్రజలు కిరాయి ఇండ్లలో ఉంటూ కూలి పనులు చేసుకొని బ్రతుకు తెరువు కొనసాగిస్తున్నారని గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు పేద ప్రజలకు ఇచ్చిన అనేక హామీలను ఇప్పటి వరకు అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లను అంగన్వాడీ టీచర్స్,వర్కర్స్, గ్రామపంచాయతీ వర్కర్స్, మున్సిపల్ వర్కర్స్, కూడా ప్రాధాన్యత ఇవ్వాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సిపిఎం నాయకులు బాలస్వామి సంజీవ్ వినోద్ ఎల్లయ్య పాండు పాల్గొన్నారు.

## పిల్లల భవిష్యత్తుః ప్రభుత్వ బడిలోనే పునాది





**పరిగి, మే 04 (ప్రజాజ్యోతి) :** విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాదులు ప్రభుత్వ బడిలోనే ప్రారంభమవుతాయి అదేవిధంగా విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకత కళలు ప్రభుత్వ బడులలో పని చేస్తున్న ఉపాధ్యాయుల నిరంతర కృషి చేత వెలికి తీయబడతాయని పరిగి మండలంలోని ప్రాథమిక పాఠశాల మిట్ట కోడూరు ప్రధానోపాధ్యాయులు ఎండి ఉస్మాన్ అలీ అన్నారు. జిల్లా శిక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మిట్ట కోడూరు ప్రాథమిక పాఠశాలలో గత పది రోజుల నుంచి సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నారు, గత పది రోజుల నుండి విద్యార్థులు నేర్చుకున్న కళలు, ప్రకృతి – పచ్చదనం చిత్రలేఖనం, మట్టితో వివిధ ఆకృతులు ప్రదర్శించారు. ఉపాధ్యాయులు ఎన్ నర్సింలు, గ్రామ మహిళా సంఘాల అధ్యక్షురాలు అనిత, గ్రామ యువ నాయకుడు వేమన్న గ్రామ యువకులు తల్లిదండ్రులు విద్యార్థులను అభినందిస్తూ శిక్షణ ఫౌండేషన్ మెంటర్ హనుమంతు ను శాలువాతో సన్మానించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చూసి తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ యువకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

### -వెల్లడించిన తాండూర్ తహశీల్దార్ తారా సింగ్



**తాండూర్ మే 4 ప్రజా జ్యోతి :** నేడు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసినట్లు తాండూర్ తహశీల్దార్ తారా సింగ్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు పూర్తి అయిన ఆడపడుచు వివాహానికి ప్రభుత్వం ద్వారా అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని పొందడం కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను తాండూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ద్వారా లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగుతుందని వివరించారు. ఇట్టి కార్యక్రమానికి తాండూరు మండలం తో పాటు తాండూరు మున్సిపల్ పరిధికి సంబంధించిన కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులు హాజరుకావాలని కోరారు.

## సమస్యల పరిష్కారానికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాదయాత్ర



**శేరిలింగంపల్లి, మే 04 (ప్రజా జ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ లోగల రాజీవ్ గృహకల్పలో నూతనంగా చేపట్టే సీసీ రోడ్డు పనులను,స్థానికప్రజలు ఎదుర్కోంటున్న పలు సమస్యలను పరిష్కరించే దిశగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ నేరుగా మార్నింగ్ వాక్ లో భాగంగా పాదయాత్ర చేపట్టారు.రాజీవ్ గృహకల్ప పరిసర ప్రాంతల్లో విస్తృతంగా పర్యటించి,స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.స్థానికంగా నెలకొన్న పలు సమస్యలు కార్పొరేటర్ దృష్టికి తీసుకురావడంతో వాటిని సకాలంలో పరిష్కరించేలా తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.అనంతరం గోపిచెరువులో ప్రధాన నాలా పనులు మధ్యలో నిలిపివేసిన కారణంగా కార్పొరేటర్ సందర్శించి హైడ్రా సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి నాలా పనులను త్వరితగతిన పూర్తిచేయమని, గోపిచెరువులో ఉన్న మురికి నీటిని తొలిగించమని ఆదేశించారు.తద్వారా డ్రైనేజీ నీరు చెరువులో నిల్వకుండ ఉంటుందని, డ్రైనేజీ నీటి వల్ల చెరువులో గుర్రపుడెక్క పేరుకుపోయిందని, దోమల బారి నుండి ఉపశమనవుతుందని, శాశ్వతంగా సమస్య పరిష్కారమవుతుందని తెలిపారు.

డివిజన్‌లోని ఏ సమస్యనైనా తన దృష్టికి తీసుకువస్తే అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ ఎఈ భాస్కర్, పాపిరెడ్డి నగర్ ప్రెసిడెంట్ బద్దం కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, సందయ్య నగర్ కాలనీ ప్రెసిడెంట్ బస్వరాజ్, సురభి కాలనీ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, బసవయ్య, కుటుంబరావు, యోగేశ్వర్రావు, షఫీ, నర్సింలు, సారయ్య గౌడ్, మహేందర్, కుమార్, కొండల్ రెడ్డి, రవీందర్, మల్లికార్జున, శివ, గోపాల్, నారాయణ, కమలాకర్, బాబ్జి, శాంతరావు, రాములు, మహిళలు సుజాత, కుమారి, సుధారాణి, లక్ష్మి, జయ,జయలక్ష్మి, సునీత, ఛాయదేవి, సౌజన్య, సత్యవతి, గౌసియా స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

## రాశి సీడ్స్ వారి పత్తి రకం రాశి స్విఫ్ట్‌పై రైతు సంవృద్ధి సదస్సు

### - రీజినల్ క్రాప్ మేనేజర్ ఎల్. వి ప్రసాద్





**మోమిన్ పేట్. మే4 (ప్రజా జ్యోతి) :** మోమిన్ పే ట్ రాశి సీడ్స్ వారు పత్తి పంట పైరైతు సమృద్ధి సదస్సు ఆదివారం వికారాబాద్ జిల్లా మోమిన్ పెట్ మండల పరిధిలోని మేక వనం పల్లి జెకె ఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాశి కంపెనీ రీజినల్ మేనేజర్ ఎల్. వి ప్రసాద్ టెరిటరీ మేనేజర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ రాశి స్విఫ్ట్ అధిక దిగుబడి నచ్చే రకం అని మరియు పత్తి పంటలను ఆశించే చీడపీడలు మరియు తెగుళ్లపై రైతులకు అవగాహన కల్పించారు అలాగే కొత్త రకమైన రాశి అమేజు హైబ్రిడ్ ను రైతుల సమక్షంలో ఆవిష్కరించారు అలాగే గత సంవత్సరం రాశి స్వి ఫ్ట్ పండించి అధిక దిగుబడి లు పొందిన రైతులను సన్మానించి ప్రశాంశ పత్రాలు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో రైతులు అంజయ్య మల్లేశం సంద్ర బాలయ్య పులిగారి లక్ష్మయ్య ఎం కృష్ణ య్య మాట్లాడుతూ రాశి స్విఫ్ట్ మాకు తొందరగా పంట చేతికొచ్చి రెండవ పంట వేయడానికి అ%బీ%నుకూలంగా ఉందని ఎకరానికి16 నుంచి18 క్వింటాళ్ల దిగుబడి వచ్చిందని మరియు గుడ్డి ప్రతిలేని పంట పొందామని చెప్పారు ఈ రకం రసం పీల్చే పురుగులను తట్టుకొని పత్తి ఏరడానికి సులువుగా ఉందని మరియు పెట్టుబడి ఖర్చు బాగా తగ్గిందని చెప్పారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గొ వర్ధన్ రెడ్డి 250 మంది రైతులు కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు శ్రీ మల్లికార్జున ఫర్టిలైజర్ సీడ్స్ డీలర్ నాగన్న శ్రీ సాయి సీడ్స్ డీలర్స్ నీలి రాములు మల్లేశం ఆయా గ్రామాల రైతులు పాల్గొని విజయవంతం చేశారు.

## వేతనములు హెచ్చింపు ఉత్తర్వులను అందజేసిన విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి (మే 04)ప్రజా జ్యోతి : జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంలో పనిచేయుచున్న ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ సిబ్బందికి గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న



వేతనములను ధర్మపురి శాసనసభ్యులు–ప్రభుత్వ విప్ అడ్డూరి లక్ష్మణ్ కుమార్ కృషితో వేతనములు హెచ్చింపు చేయుటకు దేవదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేసినారు. ఈ వేతనముల హెచ్చింపు ఉత్తర్వులు ఆదివారం రోజు ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ సిబ్బందికి వేతనములు హెచ్చింపు ఉత్తర్వులను అందజేయుట జరిగినది. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ జక్కు రవీందర్, ధర్మకర్తల మండలి సభ్యులు, దేవస్థానం సూపరిండెంట్ కిరణ్, సిబ్బంది అర్చకులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షునిగా లెసెట్టి మహేష్

ధర్మపురి (మే 04)ప్రజా జ్యోతి : ఆదివారం రోజు జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణ టాక్టర్ యూనియన్ అసోసియేషన్ ఎన్నికలు





నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికల్లో అధ్యక్షునిగా లశెట్టి మహేష్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షునిగా సంపంగి రవి, కోశాధికారిగా అయ్యోరి లక్ష్మి నరసయ్యలు ఎన్నికయ్యారు.

## వైభవంగా నరసింహ నవరాత్రి ఉత్సవాలు

ధర్మపురి(మే 04)ప్రజా జ్యోతి : జగిత్యాల జిల్లా ధర్మపురి పుణ్యక్షేత్రం లోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం నందు జరుగుచున్న శ్రీ నరసింహ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 2వ రోజు అయి ఆదివారం రోజు న ఉదయం 5 గంటల నుండి వేద పండితులు పురోహితులు, ఆలయ అర్చకులచే







పురుష సూక్త, శ్రీ సూక్త, కల్పోక్త న్యాసకపూర్వక షోడశ ఉపచార పూజ, సహస్రనామార్చన, పంచోపనిషత్తులతో రుద్రాభిషేకం, సామవేద పారాయణంతో అభిషేక పూజలు, వాస్తు, యోగిని, క్షేత్రపాలక నవగ్రహ సర్వతోభద్ర మండల స్థాపిత దేవత పూజలు, సహస్ర వరణ కళశ స్థాపన పూజలు, స్థాపితా దేవత హెూమాలు నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమాలలో కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస, దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్, ధర్మకర్తలు బ్రాహ్మణోత్తములు, వేద పండితులు, పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దేశాయిపేటలో శివలింగం, నంది విగ్రహాలు లభ్యం

చొప్పదండి, మే 4(ప్రజా జ్యోతి): చొప్పదండి మండలం దేశాయిపేట (గ్రామ చెరువు దగ్గర ఆదివారం నంది, శివలింగం విగ్రహాలు లభ్యమయ్యాయి. విషయం తెలిసిన గ్రామస్తులు విగ్రహాల దగ్గర కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. విగ్రహాలు లభ్యమైన చోటనే శివాలయం నిర్మించాలని కొందరు అభిప్రాయం వ్యక్తం చేయగా పూజారులను సంప్రదించి నిర్ణయం తీసుకోవాలని మరి కొందరు అన్నారు. ఆలయ నిర్మాణానికి వేరే స్థలం తీసుకొని విగ్రహాలు ప్రతిష్ఠించాలని గ్రామంలోని నాయకులు అన్నారు. ఈ



కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ గుంట రవి, తాజా మాజీ ఉపసర్పంచ్ సింగిరెడ్డి వెంకట్ రాం రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రవీందర్, పెరుమాండ్ల వీరేశం గౌడ్, కనకం శ్రీనివాస్, పాకాల మహేష్ గౌడ్, మాజీ సర్పంచ్ బాబు, దుబ్బాక మల్లేశం, కాశపాక గంగ స్వామి, సుద్దాల శ్రీనివాస్ గౌడ్, వడ్లకొండ కొమురయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

## భాను సప్తమి సందర్భంలో శ్రీ సూర్య ధన్వంతరి ఆలయంలో ప్రత్యేక పల్లకి సేవ

జగిత్యాల, మే 04, (ప్రజాజ్యోతి): జగిత్యాల పట్టణములోని మంచినీళ్ల బావి సమీపంలో గల శ్రీ సూర్య ధన్వంతరి ఆలయంలో పల్లకి సేవ నిర్వహించారు భాను సప్తమి (భానువారసేే) అరుదైన ఆదివారం సందర్భంగా. శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ కార్యక్రమాన్ని భక్తుల మధ్య ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా చిలుక ముక్కు నాగరాజు మాట్లాడుతూ సర్వ దేవాత్మకుడు ఆదిత్యుడు ప్రాతః కాలాన్నే స్నానం చేసి, శుచిగా ' సూర్యుని నమస్కరిస్తే చాలు – పాప నిర్మూలనం జరిగి, పవిత్రుల మవుతామని మహా భారతం లో శ్రీ కృష్ణుడు బోధించాడు అని అన్నారు అలాగే ప్రతి ఆదివారం రోజున మందు మాంసాహారం తినకుండా ఉండాలి కేవలం ఆకుకూరలతో చేసిన పదార్ధాలను తినడం వలన ఆరోగ్యం అనుకూలంగా ఉండి మంచి, సకల లాభాలు జరుగుతాయి అని చెప్పుకొచ్చారు ఈ ఆదివారం నాడు మాత్రమే కాకుండా ప్రతిరోజు సూర్యోదయ సమయంలోని రోగహరణ శక్తి ఉష సూర్య కిరణాల వలన కలిగే వికసన శక్తి చేతనే సర్వ జగతి చేతనత్వం పొందుతోంది. ఇవ్వడం, లాలించడం, పాలించడం, కర్మ చేయడం చేతుల లక్షణం. సూర్య కిరణాలు ఈ నాలుగు పనులతో



విశ్వానికి హితాన్ని, రమ్య తని అందిస్తాయి. కనుక హిరణ్యబాహువు అని కీర్తించారు. ఈ కిరణాలను ప్రపంచమంతా పరచి వాటి ద్వారా సకల చరాచరాలకు ప్రాణశక్తిని అందిస్తున్న వ్యాపకత్వం ఈయనదే విష్ణువు అన్నారు. కిరణాల కున్న గమన లక్షణం బట్టి గరుత్మంతుడని పేర్కొన్నారు. కిరణాలనధిష్టించిన ఆదిత్యుడు గరుడ వాహనారూఢుడు. ప్రాణశక్తి ప్రదానంతో సృష్టిని నిర్వహిస్తాడు..కనుక బ్రహ్మ, స్థితి, పోషణ కలిగించే శ్రీహరి వారం అంటే సర్వ జీవసమూహం . వారికి శక్తి నిచ్చే ఆత్రయ శక్తి (ఆయనం) ఈతడే కనుక సూర్య నారాయణుడు. ఉత్తరాయణ పుణ్యవేళ, దైవీ యమైన సూర్య కాంతులు మన ప్రాంతాలకు సమృద్ధిగా లభిస్తాయి. ఈ కాంతిగమన పరిణామాన్ని రథం మారడంగా చెప్పి, సప్త సంఖ్య ప్రధానత చేత సప్తమి తిథిని రథసప్తమిగా సూర్యారాధనకు వినియో గించడం మన సంప్రదాయం. వారంలో తొలి దినమైన ఆదివారం తిథుల్లో సప్తమి సూర్యారాధనకు ప్రశస్తం. ఈ సందర్భంగా పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగవానుకి, ప్రత్యేక పూజలు అనంతరం, ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో ఫౌండర్ %డా%వైద్యన్ డాక్టర్ వడ్డె గట్ట రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రెటరి వొద్దార్ల శ్రీనివాస్, ధర్మకర్త భారతాల రాజ సాగర్, శ్రీధర్, పెద్ది శ్రీనివాస్, నాగేశ్వర్, పెగడపల్లి సత్యనారాయణ సతీష్, మల్లారెడ్డి, నల్ల వెంకటేశం, శశి భూషణ్, హిమవంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ట్రాక్టర్ మెకానిక్ కూతురు స్టేట్ ఐదవ ర్యాంక్

జగిత్యాల అర్బన్, మే04, ప్రజాజ్యోతి: జగిత్యాల పట్టణం లోని శంకుల పల్లె కు చెందిన నిరుపేద కూతురు పూసల రక్షితకు గత నెలలో వెలువడిన ఇంటర్ మీడియట్ పరీక్ష ఫలితాల్లో 1000 మార్కులకు గాను 989 మార్కులు పొంది స్టేట్ ఐదవ ర్యాంక్ సంపాదించి తల్లి తండ్రుల పేరు నిలబెట్టింది రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితుల్లో తండ్రి పూసల రమేష్ ట్రాక్టర్ మెకానిక్ గా పనిచేసుకుంటు తల్లి బీడీలు చుట్టూటు బిడ్డని చదివించి అభివృద్ధికి తీసుకొచ్చారు ట్రాక్టర్ మెకానిక్ కూతురు పూసల. రక్షితకు ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో స్టేట్ ఐదవర్యాంకు పొందడం చూసి కాలనీ వాసులు అభినందనలు తెలిపారు ఈ విషయం తెలియగా మా ప్రతినిధి వారిని సంప్రదించగా రక్షిత కు మంచి విద్యను అభ్యసించి సమాజానికి సేవ చేయాలనే ఒక దృఢ సంకల్పం ఉన్నది అని తండ్రి రమేష్ చెప్పారు రక్షిత తల్లి మాట్లాడుతూ మేము నిరుపేదలము మా రక్షిత కు మును ముందు మంచి చదువు కొరకు ప్రభుత్వం కూడా తమ వంతు సహాయ సహకారాలు అందించాలని మేము కోరుకుంటున్నాం అని తెలిపారు స్టేట్ ఐదవ ర్యాంక్ సాధించిన రక్షిత మాట్లాడుతూ మా కొరకు మా తల్లిదండ్రులు నిద్ర హారాలు మాని నేను చదువులో ముందు వుండాలని నా కొరకు కష్టపడడం చూసి నేను వారు పడుతున్న కష్టాలను చూసి చదువుకొని ఈ రోజు స్టేట్ ఐదవ ర్యాంక్ సాధించి మా తల్లిదండ్రులు తల ఎత్తుకునే విధంగా సాధించి చూపించాను అని తెలిపారు ఇష్ట పడి చదివితే కష్ట పడితే సాధించని ఏది ఉండదు అని అన్నారు నా కొరకు వారి జీవితాన్ని త్యాగం చేసి నా చదువుకు నా అభివృద్ధి కి పాటు పడిన నా తల్లిదండ్రుల కు రుణ పడి ఉ





oటాను అని అన్నారు నేను వారి కొరకు ఏమీ చేసిన తక్కువే అని వివరించారు అలాగే కాలేజీలో కానీ చిన్నప్పటినుండి చదువు చెప్పిన గురువులకు రుణపడి ఉంటాను అని తెలిపారు మును ముందు ఉన్నతమైనటువంటి విద్యను అభ్యసించి మా తల్లిదండ్రులు గర్వపడే స్థాయిలో ఉండి వారి కలలు నిజం చేస్తాను అని తెలిపారు.

## రోడ్డెక్కి రైతుల నిరసన

కొనరావుపేట:మే. 4(ప్రజా జ్యోతి) మండలంలోని మామిడిపల్లి గ్రామంలో ఏనుగల్ రోడ్డు పై రైతులు నిరసన వ్యక్తంచేశారు. మామిడిపల్లి, ఎనగల్ గ్రామాల మధ్యలో బీటీ రోడ్డు నిర్మించాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఏళ్ళు గడుస్తున్న రోడ్డు నిర్మాణానికి



నోచుకోలేదన్నారు దీంతో పంట పొలాలకు వెళ్ళాలంటే ఇబ్బందులకు గురవుతున్నమన్నారు. గత ప్రభుత్వం రోడ్డు నిర్మాణానికి ప్రొసీడింగ్ అందించి నిధుల మంజూరు చేయగా ఇప్పటివరకు రోడ్డు పనులు చేయలేదని విమర్శించారు. మరి నిధులు ఎమైనవని రైతులు ప్రశ్నించారు అలాగే రెండు మండలాల మధ్య వారధిగా వున్న ఈ రోడ్డుపై పాలకులు చిన్న చూపు చూస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ చూపి రోడ్డు నిర్మించాలని రైతులు కోరారు.

## జూల రాజయ్య మరణం తీరనిలోటు

### సమతా సైనిక దళ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్వల్ దుర్గం నరేష్

ఎల్లిపిసి, (ప్రజా జ్యోతి), మే 4 :





స్థానిక రామగుండం మూడవ డివిజన్ అన్నపూర్ణ కాలనీకి చెందిన జూల రాజయ్య మరణం వారి కుటుంబానికి తీరని లోటని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమత ఫౌండేషన్ చైర్మన్ దుర్గం నరేష్ అన్నారు. ఆదివారం స్థానిక ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీలో నిర్వహించిన జూల రాజయ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మూడవ డివిజన్ అధ్యక్షులు ఈదునూరి మల్లేష్, నాలుగో డివిజన్ అధ్యక్షులు బొడిగె భరత్ గౌడ్ లతో కలిసి దుర్గం నరేష్ హాజరై రాజయ్య చిత్ర పటానికి పూలు వేసి జోహార్లు అర్పించారు.. అనంతరం మాట్లాడుతూ జూల రాజయ్య సేవలు గుర్తు చేశారు. మంచికి మానవత్వానికి మారుపేరు రాజయ్య అని, అందరి తలలో నాలుకలా మెదిలే ఆయన మన మధ్యలో లేకపోవడం బాధాకరమన్నారు. వారి వారసత్వంలో వచ్చిన అవినాష్ కూడా సేవలో ముందుంటున్నాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల, కాంగ్రెస్ పార్టీ మూడో డివిజన్ మహిళా అధ్యక్షురాలు నాసా సునీత, తాళ్లపల్లి జయ, నాసా నరేష్, ఆరే రాజన్న, రాము, రాజేష్, శ్రావణ్ శ్రీకాంత్, రెడ్డి, రాజయ్య కుటుంబ సభ్యులు కుటుంబ సభ్యులు జూలా రమేష్, శ్రీను, విజయ్ జూల అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## గురువులు దేవుళ్లతో సమానం

### వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి

కాల్వ శ్రీరాంపూర్, ప్రజా జ్యోతి మే 4: విద్యా బోధన చేసిన గురువులు దేవుళ్లతో సమానమని వాళ్లను పూజించడం



మన సాంప్రదాయమని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి అన్నారు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఆదివారం రోజున పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు విద్యా బోధన చేసిన గురువులను శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉద్దేశపూర్వకంగానే కేంద్ర ప్రభుత్వం ఆదివాసులను చంపుతుంది

### సామాజిక విశ్లేషకులు ఎరుకల రాజన్న

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) మే 4: మధ్య భారతంలో కేంద్రం కేంద్ర ప్రభుత్వం ఉ ద్దేశపూర్వకంగానే ఆదివాసి ప్రజలను చంపుతుందని సామాజిక విశ్లేషకులు ఎరుకల రాజన్న ఆదివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీలు భారత పౌరులు కాదా అని ప్రశ్నించారు. ఐదు నెలల కాలంలో 300 మంది ఆదివాసీలను కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అక్రమ యుద్ధంలో చనిపోయారని ఆవేదన చెందారు. భారతదేశంలో కులాన్ని పట్టి స్పందన నిరసన న్యాయం దొరుకుతుందా! కాశ్మీర్ ప్రాంతంలో ఉగ్రవాదులు పర్యాటకులను దారుణంగా చంపిన ఉగ్రవాదులు ఈ వార్త మనందరం చూసి బాధపడి నిరసన వ్యక్తం చేసేమన్నారు. ఎవరైనా చనిపోతే నిరసన తెలపడం ప్రజల హక్కు !! సంవత్సరం కాలం నుంచి కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులను మించిన అరాచకాలకు ఉ గ్ర దాడులకు పాల్పడుతూ 303 మంది ఆదివాసి ప్రజలను చంపిన ఈ భారతదేశంలో కనీసం మూడు కంటి చుక్కలు కూడా రాలని భారత పెద్ద కులాలు , భారతదేశంలో 25 నుంచి 30 రాష్ట్రాలలో. ఏ ఒక్క భారత పార్లమెంటు ప్రజాస్వామ్య పార్టీలు ఈ ఆదివాసులకు ఈ అనాథలకు ! ఈ అభాగ్యులకు భారత సైన్యం చేత అత్యాచారాలు చేయబడుతున్న ఈ మహిళలకు ఎందుకు సంఘీభావం దొరుకులేదు .ఆదివాసులు భారతదేశంలో వాళ్లు అన్యాయులా ఏ అక్రమాలకు పాల్పడ్డారని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఎందుకు చంపుతుందని భారత పౌర సమాజం ప్రధానంగా మధ్యతరగతి ధనిక వర్గాలు ఎందుకు వీరి చావుల గురించి చర్చ జరగడం లేదు . భారతదేశంలో ప్రజల పక్షాన నిలబడి పోరుబాట పట్టిన మావోయిస్టులే ఆదివాసుల హత్యల గురించి ఆలోచించి బాధపడి దుఃఖపడి తాను దీర్ఘకాలిక సాయుధ పోరాటం తాత్కాలికంగా గన్ డౌన్ ప్రకటించారు. ఇది భారత దేశ చరిత్రలో మావోయిస్టులు కాల్పులు విరమణ కోరడం ఇదే ప్రథమ అయి ఉంటుంది. ఇది మాత్ర భూమిపై మావోలకు ఉన్న అంకితభావం ప్రజల ప్రాణాలపై ప్రజల జీవితాలపై తెలియజేస్తుంది ! ప్రజల ప్రాణాలకు రక్షణ చర్యలు లేసందున



మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ప్రజల ముద్దుబిడ్డ అభయ్ రూపేష్ లు , గన్ డౌన్ చేస్తూ శాంతి చర్చలు కోరుకుంటున్నారు. పార్టీ ప్రకటన విడుదల కావడంతో తెలుగు రాష్ట్రాలలో ప్రజాసంఘాలు మానవత్వం వాదులు పెద్ద ఎత్తున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి నిరసన రోజు రోజుకు పెంచుతున్నారు. మిత్రులారా కానీ ప్రస్తుతం భీష్మంగా ఉండి చర్చలకు కేంద్రంలో ఉన్న ఎన్డిఏ కూటమి భాగస్వామ్యం పక్షాలు , భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారత హోం మంత్రి అమిత్ షా లు సిద్ధంగా లేరు. భారతదేశ పాలకవర్గాలు చర్చలకు రాకపోవడానికి బలమైన కారణం ఉంది . 1990 భారత పాలకవర్గాలు వరల్డ్ బ్యాంక్ ఘాట్ ఒప్పందాల్లో అనేకమైన అంశాలు ఏ ఒక్కటి ఈరోజు వరకు పరిష్కారానికి నోచ్చేదు దానికి కారణం మధ్యభారతం ప్రాంతంలో మావోయిస్టు పార్టీ బలమైన ప్రత్యామ్నాయ రాజ్యం కోసం తీవ్రమైన పోరాటాలు సాగుతున్నాయి , యూపీఏ టు ఎన్నో నిర్బంధాలు ప్రయోగించిన మావోయిస్టు పార్టీ ప్రజల మద్దతుతో తిప్పి కొట్టింది .భారత ప్రజల తరఫున పోరాడుతున్న మావోయిస్టులపై మానవ రహిత యుద్ధం 2010 ఏప్రిల్ 14 ప్రారంభించారు , ప్రపంచ పోలీస్ అమెరికా తయారీ టీ– హెచ్ ఎంవీ రకం మానవ రహిత విమానాన్ని భాస్కర్ పై ఎనిమిది గంటలు పెరియల్ సర్వే నిర్వహించడం జరిగింది దీనితో పెద్ద ప్రయోజనం లేకపోవడంతో , 2011 డిసెంబర్ ఇజ్రాయిల్ దేశం నుండి హెరాన్ మానవ రహిత విమానాలను అప్పుడున్న ప్రభుత్వం కొనుగోలు చేయడం జరిగింది చకన్ గడ్ , ఒరిస్సా , గడ్ చిరోలి ఏటూరు నాగారం అడవులపై ప్రయోగించి కొన్ని ఫలితాలు వెలువడటంతో హెరాన్ రకం మానవ రహిత విమానాలను భారత ప్రభుత్వం మావోయిస్టు వేట కోసం అప్పటినుండి ప్రయత్నాలు మొదలు చేయడం జరిగింది ! ఏదో విధంగా భారత పాలకులపై ప్రధానంగా ప్రపంచ సామ్రాజ్యవాదం ఒత్తిడి పెంచింది డబ్బులు విమానాలు ఆయుధాలు ఎంత అవసరం ఉంటే అంత పంపిస్తా మావోయిస్టు ఉద్యమాన్ని అంతం చేయండి అని ప్రపంచ సామ్రాజ్యవాదులు నాటి నుంచి నేటి వరకు భారత దోపిడి పాలకవర్గాలకు 100% సహాయ్యా కొనసాగుతున్నారు ! అనుకోకుండా భారతదేశంలో 2014 నుంచి మతం ఆయుధంగా రామ రాజ్యం లక్ష్యంగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారాన్ని చేపట్టింది , బిజెపి లక్ష్యం ప్రధానంగా మావోయిస్టు ఉన్నంతకాలం రామరాజ్య నిర్మాణం జరగడం కల్లని భావించి మావోయిస్టు పార్టీ నిర్మూల లక్ష్యంగా బిజెపి ప్రభుత్వం ప్రధానంగా ముందుకు సాగుతుంది , మతవాదికి తోడుగా ప్రపంచ సామ్రాజ్యవాదం ఎదురుచూస్తున్న పరిస్థితి అంటే కాలం కలిసి వస్తే నడిసివచ్చే కొడుకు ఎదురు వచ్చినట్టు బిజెపికి అనుకూలంగా మారింది , సామ్రాజ్యవాదులు డబ్బులతో మూడోసారి కేంద్రంలో గద్దెనెక్కిన ఎన్డిఏ కూటమి భాగస్వామ్య పక్షాలు రెండు శక్తులు బలంగా చేతులు కలుపుకొని కగార్ అంటే అంతిమయుద్ధం నిర్ణయించడం జరిగింది , అందుకే కేంద్రం ప్రభుత్వం చర్చల ప్రతిపాదన సామ్రాజ్యవాదుల చేతుల్లో ఉందని భావిస్తున్నట్లు తెలిపారు ప్రజా ఉద్యమాల మిత్రులకు ముఖ్య విషయం ఏమిటంటే ప్రపంచ చరిత్రలో నియంతలు అందరూ ప్రజా ఉద్యమాల ద్వారానే ఓటమి చెందడం జరిగింది ! కేంద్ర ప్రభుత్వం చేస్తున్న భారత ప్రజల పై యుద్ధాన్ని భారతదేశంలో అన్ని రాష్ట్రాలలోకి అన్ని జిల్లాల్లోని అన్ని అన్ని మండలాల్లోకి అన్ని గ్రామాల్లోకి తీసుకుపోవాలి , ఆ పని వెంటనే ప్రారంభించాల్సిన అవసరం ఉంది ఉంది ! ఎక్కడికక్కడ ప్రజలే వేల లక్షల సంఖ్యలో రోడ్లపైకి ఇచ్చి నిరసన ప్రదర్శన ర్యాలీలు చేయడమే ఏకైక మార్గంగా మిగిలింది అని నేను విశ్వసిస్తున్నాను అందరూ ఆమోదిస్తారని ఆశిస్తున్నాను !!! లక్ష ఉదాహరణలు అక్కరలేదు ఢిల్లీ రైతాంగ పోరాటాలు ఇండియన్ హిట్లర్ ఫాసిస్టు దుర్మార్గమైన మోడీని కేంద్ర ప్రభుత్వాన్ని రైతుల కాళ్ళ కాడికి వచ్చే విధంగా ఆందోళన జరిగింది ! ప్రజా ఆందోళనలు నమ్ముకొండి ప్రజలను నమ్ముకొండి ప్రజల్లోకి వెళ్లి శక్తిని మించిన శక్తి పంచని లేదందా ఎక్కడికక్కడ ప్రతిపక్షాలను కలిసి వచ్చే రాష్ట్ర ప్రభుత్వాలను, ప్రజలను కలిసి వచ్చే వామ పక్షాలను కలుపుకొని ప్రజా ఉద్యమ ద్వారానే భారత దేశంపై పాలకుల మనుషులపై సంపదపై రాజ్యాంగం పై , భూమి పై హెలికాప్టర్లతో జరిగే కగార్ యుద్ధంను 100% ఓడించి తీరుతుందని పేర్కొన్నారు.

## ఎంపీ వద్దిరాజు సోదరులు కృషి జెవెల్స్ ప్రారంభోత్సవం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన అన్నలు వద్దిరాజు కిషన్,వద్దిరాజు దేవేందర్ తదితర ప్రముఖులతో కలిసి హైదరాబాద్ కేపీహెచ్బీ కాలనీలో ఆదివారం కృషి జెవెల్స్ కు ప్రారంభోత్సవం చేశారు.వద్దిరాజు కిషన్ కూతురు-అల్లుడు సునీత-డాక్టర్ జంగిలి వెంకట్ ల కుమారుడు రిశ్వంత్ తన



సన్నిహితుడు రామకృష్ణతో కలిసి ఈ జెవెల్స్ షాప్ నెలకొల్పారు.ఈ కార్యక్రమానికి ఎంపీ రవిచంద్ర హాజరై తన అన్నలు కిషన్, దేవేందర్,స్వామిజీతో కలిసి కొబ్బరికాయలు కొట్టి పూజలో పాల్గొని రిబ్బన్ కత్తిరించి దీనిని ప్రారంభించి, రిశ్వంత్,ఆయన తల్లిదండ్రులు వెంకట్-సునీతలకు శుభాకాంక్షలు తెలిపి తమ ఆశీస్సులు అందజేశారు.

## ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షల్లో మొత్తం 470 మార్కులకు గాను 460 మార్కులు సాధించిన అర్చనను రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర



అభినందించి తన ఆశీస్సులు అందజేశారు.ఎంపీ రవిచంద్ర పీఏగా వరంగల్ లో పనిచేస్తున్న వీణవంక కిరణ్ కుమార్ కూతురు అర్చన హన్మకొండ నయీం నగర్ లోని రీజొనెన్స్ జూనియర్ కాలేజీలో చదువుతూ ఏంపీసీ మొదటి సంవత్సరంలో అత్యుత్తమ మార్కులు సాధించారు.ఈ సందర్భంగా కిరణ్ తన సతీమణి కావ్యశ్రీ, కూతురు అర్చన, కుమారుడు ప్రనూన్ తో పాటు ఆదివారం ఉదయం ఎంపీ రవిచంద్రను కలిసి తిరుపతి శ్రీవెంకటేశ్వర స్వామి ప్రసాదాన్ని అందజేశారు.ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షల్లో తన కూతురు సాధించిన మార్కుల గురించి తెల్పగా ఎంపీ రవిచంద్ర అర్చనకు శుభాకాంక్షలు చెప్పి ఆశీర్వదించారు.

## నేడు ఐటిడిఏలో గిరిజన దర్బార్

భద్రాచలం టౌన్, మే 4 ప్రజాజ్యోతి :



భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో సోమవారం గిరిజన దర్బార్ నిర్వహించనున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని, గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని, ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షునిగా రమేష్



ఇల్లందు, మే 4, ప్రజాజ్యోతి:

బిజెపి ఇల్లందు మండల అధ్యక్షునిగా ఇందిరానగర్ కు చెందిన భట్టు రమేష్ ను నియమించారు.. ఆదివారం స్థానిక విలేకరులతో రమేష్ మాట్లాడుతూ బీజేపీ పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్యవంతం చేస్తానని తెలిపారు. తనకు ఈ పదవి వచ్చేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీ విజయ నర్సింగ్ హోమ్ ను ప్రారంభించిన మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే కూనంనేని

పాల్వంచ (రూరల్), మే 04,ప్రజా జ్యోతి:

పాల్వంచ పట్టణంలోని దమ్మపేట సెంటర్లో డాక్టర్ విజయలక్ష్మి,డాక్టర్ డి.శంకర్ రావు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ విజయ నర్సింగ్ హోమ్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఆదివారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లతో



పాటు ఆయన తండ్రి దేవరకట్ల శేషగిరి కి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలువురు డాక్టర్లతోపాటు కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల, పాల్వంచ మాజీ జడ్పిటిసి లు ఎర్రంశెట్టి ముత్తయ్య, బరపాటి వాసుదేవరావు, పాల్వంచ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్,కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, మేడిద సంతోష్ గౌడ్, పులి సత్యనారాయణ, ఉండేటి శాంతి వర్ధన్, ధర్మసోత్ ఉపేందర్, సకినాల రాము, రేగళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# 128 కోట్ల రూపాయలతో మధిర పట్టణానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం

### భూమి పూజ చేసి పనులను ప్రారంభించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక మధిర పట్టణంలోని వైయస్సార్ విగ్రహం సమీపంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదివారం భూమి పూజ నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ మధిర పట్టణంలో అండర్ డ్రైనేజ్ ఏర్పాటు కావాలన్నా ప్రజల చిరకాల కోరిక నెరవేర్చడానికి రూ.128 కోట్లు మంజూరు చేయించి పనులు ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. మధిర పట్టణంలో ప్రజలకు మెరుగైన మౌళిక వసతులకు కల్పనకు ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మధిర పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ప్రాజెక్టు నిర్మాణాన్ని 128 కోట్లతో చేపట్టామని, వీటికి తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా నిధులు సమ కురుస్తున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లో భాగంగా 99.56 కిలో మీటర్ల మేర సీవరేజ్ పైప్ లైన్, 6 వేల 638 గృహాలకు కనెక్షన్, 4 సీవరేజ్



ట్రీట్మెంట్ ప్లాంట్లను నిర్మిస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. పాత డంపింగ్ యార్డ్ వద్ద రాయపట్నం రోడ్డులో 5 ఎం.ఎల్.డీ ఎస్.టి.పి, మడుపల్లిలో 0.9 ఎం.ఎల్.డీ ఎస్.టి.పి, మధిర లేక్ వద్ద అంబర్ పేటలో 0.4 ఎం.ఎల్.డీ ఎస్.టి.పి, ఇల్లందులపాడు సబ్ రిజిస్టర్ ఆఫీస్ వద్ద 0.5 ఎం.ఎల్.డీ ఎస్.టి.పి నిర్మించడం జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.

మధిర పట్టణంలో మేజర్ స్టార్మ్ వాటర్ డ్రైన్, ఆర్.సి.సి రిటైనింగ్ వాల్, ఓ.సి. ఈ.ఎం.ఎస్ పరికరాల అమరిక పూర్తి చేస్తామని, ఈ పనులను రెండు సంవత్సరాల సమయంలో పూర్తి చేయడం జరుగుతుందని, పనులు పూర్తి చేసిన తర్వాత నిర్మాణ సంస్థ 5 సంవత్సరాల పాటు నిర్వహణ చేయాల్సి ఉంటుందని, మధిర పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు నాణ్యతతో చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, నాణ్యత ప్రమాణాలకు ఎక్కడ రాజీ లేకుండా చూడాలని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం వల్ల పట్టణ వాసుల ఆరోగ్యం మెరుగుపడుతుందని, సీజనల్ వ్యాధుల వ్యాప్తి తగ్గిపోతుందని, పట్టణంలో పారిశుధ్యం , గ్రీనరీ పెరిగేందుకు దోహదం అవుతుందని అన్నారు.

మధిర పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేలా అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. అదే విధంగా గ్రామీణ ప్రాంతాల్లో సైతం ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, ఖమ్మం ఆర్డిఓ నరసింహారావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, పట్టణ అధ్యక్షులు వెంకటరమణ గుప్తా, మునిసిపల్ కమీషనర్ సంపత్, మధిర తహసీల్దార్ రాంబాబు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తేమ శాతం వచ్చిన వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

### అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

### వైరా మండలం స్నానాల లక్ష్మీపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:

స్థానిక యాసంగి పంట కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తేమ శాతం రాగానే కొనుగోలు చేసి వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని






అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అధికారులకు సూచించారు. ఆదివారం అదనపు కలెక్టర్, వైరా మండలంలోని స్నానాల లక్ష్మీపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, వైరా మార్కెట్ వ్యవసాయ యార్డ్ గోడౌన్ , వైరా ఎం.ఎల్.ఎస్ పాయింట్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం తేమ శాతం వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ రికార్డు చేయాలని, తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలని సెంటర్ నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు చేసిన ధాన్యం సత్వరమే మిల్లులకు తరలించేందుకు అవసరమైన మేర వాహనాల సంఖ్య పెంచాలని అదనపు కలెక్టర్ తెలిపారు. రైస్ మిల్లులు కొనుగోలు కేంద్రాల వద్ద ఎక్కడా హమాలీల కొరత రాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా నాణ్యమైన ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో జరగాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డ్ గోడౌన్ లో అందుబాటులో ఉన్న స్థలాన్ని అదనపు కలెక్టర్ పరిశీలించారు. వైరా ఎం.ఎల్.ఎస్ పాయింట్ వద్ద రికార్డులను పరిశీలిస్తూ రేషన్ షాపు, అంగన్ వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలకు సకాలంలో సన్న రకం రైస్ డెలివరీ చేయాలని సూచించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో పర్యటించిన మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు

### పలు శుభకార్యాలకు హాజరు తో పాటుగా పలు కుటుంబాలకు ఆత్మీయ పలకరింపు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు విస్తృతంగా రత్నం నివాసానికి వెళ్లి ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకొని పరామర్శించారు. వారి నివాసానికి వచ్చిన మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ను కేవీ రత్నం పూలమాల, శాలువాతో సత్కరించారు.



పర్యటించారు.

అందులో భాగంగా ఆయన స్థానిక నాయకులతో కలసి పలు శుభకార్యాలకు హాజరు కావడం తో పాటుగా పలు కుటుంబాలను పరామర్శించారు. ముందుగా ముదిగొండ మండలం న్యూ లక్ష్మీపురం గ్రామం లో జరిగిన మండల పార్టీ కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు మనవడు పంచకట్టు వేడుకకు హాజరై చిన్నారి టనిష్ ను ఆశీర్వదించారు అలానే ఖమ్మం నగరం లో ఓ ఫంక్షన్ హాల్ నందు జరిగిన కిలారి రాంబాబు, కనకమేడల సత్యనారాయణ మనవడు, కిలారి ఉదయ్, రమ్యకృష్ణ ల కుమారుడు కిలారి వేద విక్షిత్ పంచకట్టు వేడుకకు ఎంఎల్సీ తాతా మధుసూదన్ తో కలసి హాజరై చిన్నారి వేద విక్షిత్ ను ఆశీర్వదించారు అనంతరం గొల్లగూడెం రోడ్డు హనుమాన్ నగర్ లో వనమా రమాదేవి నూతన గృహప్రవేశ కార్యక్రమం లో పాల్గొన్నారు అలానే ఇటీవల మరణించిన యూటీఎఫ్ వ్యవస్థాపక సభ్యులు రావెల రాఘవయ్య నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలు వేసి నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా విద్యా రంగం లో ఆయన చేసిన సేవలను నామ గుర్తు చేసుకున్నారు. అక్కడ నుండి నెహ్రూ నగర్ కు చెందిన సీనియర్ రాజకీయ నాయకులు కేవీ

ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, తాళ్లూరి జీవన్ కుమార్, కార్పొరేటర్లు నాగండ్ల కోటేశ్వరరావు, కమల, సత్తుపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ముదిగొండ మండల పార్టీ అధ్యక్షుడు వాచేపల్లి లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, నాయకులు పోట్ల ప్రసాద్, రావూరి శ్రీనివాసరావు, మొండితోక జయకర్, కనుమూరి వెంకటేశ్వరరావు, రంగిశెట్టి కోటేశ్వరరావు, కొఠారి రాఘవరావు, స్వామి, బాణాల వెంకటేశ్వర్లు, కట్టా కృష్ణార్జునరావు, వనమా విశ్వేశ్వరరావు, గారపాటి సూర్యనారాయణ అనురాధ, మోరంపూడి ప్రసాద్, గొడ్డేటి మాధవరావు, ముత్యాల వెంకట అప్పారావు, నంబూరు సత్యనారాయణ, దనాల శ్రీకాంత్, దనాల శ్రీను, వడ్డే లెనిన్ చౌదరి, గుడిపూడి సుధాకర్, తాళ్లూరు శ్రీనివాస్ చౌదరి, కొడకంటి ఆంజనేయులు, ముదిగొండ మీగడ శ్రీనివాస్ యాదవ్, దానియాకుల వీరాస్వామి, పోట్ల రవి, పంది శ్రీను, భిక్షం, వెంకటేశ్వర్లు, నవీన్, తన్నీరు రవి, బత్తుల శ్రీనివాసరావు, వాకదాని కోటేశ్వరరావు, సుధాకర్ చారి చిత్తారు ఇందుమతి, బిఆర్ఎస్ యువజన నాయకులు పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణ ప్రసాద్, షారూక్, రాజా మౌర్య చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్సి రిజల్ట్స్ లో టాప్ మార్క్స్ సాధించిన త్రివేణి విద్యార్థులను అభినందించిన ఖమ్మం ఎంపి రామసహాయం

ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి:

స్థానిక 2025 పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన త్రివేణి విద్యార్థులను ఖమ్మం ఎం.పి రామసహాయం రఘురాంరెడ్డి తన క్యాంప్




కార్యాలయంలో అభినందించారు.

పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సహకారంతో విద్యార్థులు చేసిన ఉత్తమ కృషి ఫలితంగానే ఈ ఫలితాలను సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఎం.పి కి వివరించారు. ఎం.పి మాట్లాడుతూ క్రమశిక్షణ తో కూడిన చదువుల వల్ల ఇలాంటి విజయాలు సాధ్యమవుతాయి అని భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు సాధించాలని కొనియాడారు. నగరంలోని త్రివేణి పాఠశాలకు సంబంధించి పరీక్షకు హాజరైన విద్యార్థులలో 600 మార్కులకు గాను 587 మార్కులు సాధించి యు వి ప్రణవి టాప్ ప్లేస్ లో నిలిచారని అలాగే వరుసగా ఎస్.కె యాష్మీన్ 586, కే సరయు 584, పూజిత లక్ష్మి 582, జే లోహిత శ్రీ 581, మార్కులు సాధించి టాప్ ప్లేస్ లో నిలిచారని తెలిపారు. అలాగే 570 కి పైగా 9 మంది విద్యార్థులు 560 కి పైగా 20 మంది విద్యార్థులు 550 కి పైగా 38 మంది విద్యార్థులు 500 మందికి పైగా 140 మంది విద్యార్థులు ప్రతి ఇద్దరి విద్యార్థులలో ఒక విద్యార్థి 500 పైగా మార్కులు సాధించారని తెలియజేశారు. కాగా త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి విద్యార్థులు సాధించిన విజయాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. అంకిత భావం గల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థుల నిరంతర పరిశ్రమ కారణంగానే ఉత్తమ ఫలితాలు సాధించగలిగామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు త్రివేణి పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ ,పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్,వైస్ ప్రిన్సిపల్ స్వప్న ,ముస్తఫా, అశోక్ , క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన బ్రాహ్మణ ఉచిత సామూహిక ఉపనయనాలు

భద్రాచలం టౌన్, మే 4, ప్రజాజ్యోతి :

బ్రాహ్మణ అఫీషియల్ ప్రొఫెషనల్స్ వెల్ఫేర్ అసోసియేషన్, బ్రాహ్మణ సంఘాల వేదిక ఆధ్వర్యంలో దివ్య క్షేత్రం భద్రాచలం శృంగేరి మహాసంస్థానం అంబా సత్రంలో ఆదివారం ఉదయం జరిగిన బ్రాహ్మణ సామూహిక ఉచిత ఉపనయన ములుబ్రాహ్మణ సంఘాల వారుఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం 7 గంటల 11 నిమిషములకు వటువులకు ఉపనయన సుముహూర్తం పురోహితులు శాస్త్రోక్తంగా



నిర్వహించారు. యజ్ఞోపవీత ధారణ చేసుకున్న18 మంది వటువులకు గాయత్రీ మంత్రం, బ్రహ్మోపదేశం పౌరోహితులు ఉపదేశించారు. యామిజాల. శశికాంత్ శర్మ వశిష్టునిగా వ్యవహరించి ఉపనయన కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఉపనయన నిర్వాహకులు హరి, రాంప్రసాద్, మోహన్ శర్మ, పలివెల. సాంబశివరావు, పీవీ నరసింహారావు, కృష్ణమూర్తి, రామాచార్యులు, గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామావజ్జల. రవికుమార్, అంబాసత్రం పాఠశాల ఉపాధ్యాయులు శివాజీ శర్మ, పాఠశాల విద్యార్థులు, ఉపనయనం చేసుకున్న వటువుల తల్లితండ్రులు, బంధువులు ఉపనయన వటువులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆదివారం సాయంత్రం బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక కూడా నిర్వహించారు.అంబా సత్రం , కరి వెన బ్రాహ్మణ సత్రం ఈ కార్యక్రమంలో తమ వంతు సహాయ సహకారాలు అందించినందుకు నిర్వాహకులు వారికి ధన్యవాదాలు తెలిపారు.

## పలువురిని పరామర్శించిన మంత్రి తుమ్మల

ఇల్లందు, మే 4, ప్రజాజ్యోతి:

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం ఇల్లందులో పలువురిని పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఇల్లందు ఏబిఎన్ ఆంధ్రజ్యోతి రిపోర్టర్ బొమ్మగాని రమేష్ ను



పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. అనంతరం మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గౌరీశెట్టి సత్యనారాయణ అనారోగ్యానికి గురై వైద్యశాలలో చికిత్స పొంది ఇంటికి రావడంతో పరామర్శించి, ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు సరికొండ ప్రసాద్, అబ్బురి డానియల్, ఎస్. రాజేష్, నందు, తుమ్మల అనుచరులు కనగాల పేరయ్య, ప్రభునాథ్, రాజేందర్, పాలమూరు బాలకృష్ణ, వత్స వెంకన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్.కె. జానీ, కోటగిరి దన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ దుర్గా భవాని జాతర మహోత్సవం

### హాజరైన మాజి మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు

జహీరాబాద్, మే 04( ప్రజా జ్యోతి న్యూస్):
కోహిర్ మండలం నాగిరెడ్డి పల్లి లో జరుగు తున్న శ్రీ దుర్గా భవాని మాత జాతర ఉత్సవాలకు మాజీ మంత్రులు హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మాణిక్ రావు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, మాజి జిల్లా





పరిషత్ చైర్మన్ మంజు శ్రీ జైపాల్ రెడ్డి తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మవారి దయతో రాష్ట్రం బాగుండాలని ఆకాంక్షించారు.రానున్న రోజుల్లో గ్రామ అభివృద్ధికి తమ వంతు సహకారాన్ని అందిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజి మార్కెట్ చైర్మన్ లు గుండప్ప, రామకృష్ణ రెడ్డి, మాజి ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్, కోహిర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరా సంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, పాక్స్ చైర్మన్ స్రవంతి అరవింద్ రెడ్డి, ఆలయ కమిటీ, గ్రామస్థుల తదితరులు పాల్గొన్నారు.

## మిస్ వరల్డ్ పోటీలకు అంతా సిద్ధం

మొదటిపేజీ తరువాయి..

పూలమాల వేసి ఆహ్వానించారు. అనంతరం ఆమెను ఆతిథ్యం ఇచ్చే హెూటల్‌కు తీసుకువెళ్లారు. ఈ నెల 10 నుంచి 31వ తేదీ వరకు హైదరాబాద్ వేదికగా మిస్ వరల్డ్ -2025 పోటీలు జరగనున్నాయి. ఇందులో 120 దేశాల ప్రతినిధులు పాల్గొంటారు. 150 పైగా దేశాల్లో ఈ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం కానుంది. ఇప్పటికే మిస్‌వరల్డ్ సంస్థ %జజూా%, చైర్‌సర్సన్ మిస్ జూలియా ఎవెలిన్ మోర్లీ, మిస్‌వరల్డ్ ప్రతినిధి మిస్ కెర్రి హైదరాబాద్ చేరుకున్నారు. ఇవాళ, రేపు 120 దేశాల నుంచి పోటీదారులు, ప్రతినిధులు నగరానికి చేరుకుంటారు.మిస్‌వరల్డ్ పోటీదారులు, ప్రతినిధులకు శంషాబాద్ విమానాశ్రయంతోపాటు హెూటళ్ల దగ్గర కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని %జూా% రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. హైదరాబాద్ వస్తున్నవారు తెలంగాణలో పర్యాటక ప్రదేశాలను సందర్శించేలా ఆయా ప్రదేశాలను సుందరీకరించాలన్నారు రామకృష్ణారావు.. ఇదిలాఉంటే.. మిస్‌వరల్డ్ పోటీలపై సీఎం రేవంత్ రెడ్డి.. సోమవారం రివ్యూ నిర్వహించనున్నారు. తెలంగాణను మెడికల్ టూరిజం హబ్‌గా ప్రపంచానికి పరిచయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. మిస్ వరల్డ్ పోటీల వేదికగా ఈ విషయం ప్రపంచానికి చెప్పేందుకు అధికారులు



ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. మెడికల్ టూరిజంపై ప్రచారం చేయడం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా హెల్త్ టూరిస్టులను ఆకర్షించాలని ప్రభుత్వం భావిస్తోంది. తక్కువ ఖర్చుతో అందిస్తున్న వైద్య సేవలు, మెడికల్ టూరిజంలో తెలంగాణ సాధిస్తున్న ప్రగతిని తెలియజేసేలా %ూ×+% ఆస్పత్రిలో మెడికల్ టూరిజం ఈవెంట్ నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయిమరో వైపు ఈనెల 13న మిస్ వరల్డ్ పోటీదారులు చార్మినార్ దగ్గర హెరిటేజ్ వాక్ నిర్వహించనున్నారు. ఇందుకోసం మదీనా, పత్తర్‌గట్టి, గుల్జర్ హౌస్, చార్మినార్, లాడ్ బజార్ గాజుల మార్కెట్ నుంచి చౌమొహల్లా ప్యాలెస్ వరకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో షాపులకు కూడా మెరుగులు దిద్దుతున్నారు. రహదారులు, కూడళ్లు, పర్యాటక కేంద్రాలు, ముఖ్యమైన భవాలను అందంగా తీర్చిదిద్దేందుకు జీహెచ్‌ఎంసీ నడుంబిగించింది. అందాల భామలు, అతిథులు తిరిగే రహదారులపై గుంతల్లేకుండా చూసుకోవడం, లేన్ మార్కింగ్, కాలిబాటలు, కూడళ్ల సుందరీకరణ, పచ్చదనం ఏర్పాట్లను యుద్ధప్రాతిపదిన పూర్తి చేయాలని కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ఆదిశగా యంత్రాంగానికి ఆదేశాలు సైతం జారీ చేశారు.ఇప్పుడిప్పుడే ప్రపంచ సుందరి పోటీల్లో పాల్గొనేవారు ఇప్పటికే నగరానికి చేరుకోవడం ప్రారంభించారు.పోటీదారులు, అతిథులు శంషాబాద్ విమానాశ్రయం నుంచి నగరంలోకి చేరుకునే అన్ని రోడ్లను బల్దియా చక్కదిద్దుతోంది. అటువైపు వెళ్లే రోడ్లు, చుట్టుపక్కల ప్రాంతాలను ముస్తాబు చేయాలని నిర్ణయం తీసుకుంది. రోజంతా పారిశుద్ధ్య నిర్వహణకు జోనల్, సర్కిళ్ల స్థాయిలో కమిటీలు వేసింది. 151 కి.మీ. రోడ్లను కేంద్ర కార్యాలయం మ్యాపింగ్ చేసి, పర్యవేక్షణకు ఉన్నతాధికారులను బాధ్యులుగా నియమించింది. ప్రపంచ సుందరి పోటీలకు సంబంధించిన ప్రచార కార్యక్రమాలను సైతం జీహెచ్‌ఎంసీ చేపట్టబోతోంది. నగరంలో ఉన్న 250 బస్టాపులపై ఫ్లెక్సీ బోర్డులు, పలు వారసత్వ కట్టడాలు, రహదారుల్లో రూ.1.8 కోట్లతో ఎల్‌ఈడీ విద్యుద్దీపాల ఏర్పాటు, సెల్ఫీ పాయింట్లు, ఇతరత్రా ఏర్పాట్లు పురోగతిలో ఉన్నాయి. పోటీదారులు, అతిథులు ఆ పరిధిలోని వేర్వేరు ప్రాంతాల్లో విహరించే అవకాశం ఉండటంతో రూ.1.89 కోట్లతో పైవంతెనలపై క్రాష్ బారియర్లు, రోడ్లు విభాగినులు, కాలిబాటలకు రంగులు సైతం వేస్తున్నారు. యూటర్న్‌లు, రహదారులకు మరమ్మతులు,లేన్ మార్కింగ్ చేస్తున్నారు. చౌమహల్లా ప్యాలెస్ ,చార్మినార్, తదితర ప్రాంతాలనూ అతిథులు సందర్శిస్తారని అధికారులు చెబుతున్నారు. అక్కడా మరమ్మతులు చేస్తున్నట్లు జీహెచ్‌ఎంసీ చెప్పింది.

## మునుగోడులో సాగునీరు, ఫ్లోరైడ్ విముక్తికి ప్రాజెక్టులు పూర్తి చేయాలి

- 10 సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రాజెక్టులపై నిర్లక్ష్యం
- ఎదుల రిజర్వాయర్ నుంచే పాలమూరు రంగారెడ్డికి నీటి లభ్యత
- డిండి ఎత్తిపోతల ద్వారానే మునుగోడు, దేవరకొండ లకు సాగునీరు
- శివన్నగూడెం ఎత్తిపోతల తో సంస్థాన్ నారాయణపురం చౌటుప్పల్ మండలాలకు కృష్ణ నీరు
- ఉమ్మడి జిల్లా ప్రాజెక్టుల సమీక్షలో మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం, మే 04, (ప్రజాజ్యోతి) :
సాగునీరు లేక ఎన్నో ఏళ్లుగా ఫ్లోరైడ్ భూతంతో సతమతమవుతున్న మునుగోడు నియోజకవర్గం ప్రజలకు సాగునీటి ప్రాజెక్టులు నిర్మించి విముక్తి కల్పించాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కోరారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా సాగునీటి ప్రాజెక్టుల సమీక్ష సమావేశం ఆదివారం మిర్యాలగూడ పట్టణంలో జరిగింది. జిల్లా లోని మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరైన ఈ సమావేశంలో పాల్గొన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మునుగోడు ప్రజలకు ఫ్లోరైడ్ నుంచి




విముక్తి కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అనేక సంవత్సరాలుగా మునుగోడు ప్రజలు సాగునీటికి నోచుకోలేదన్నారు. సాగునీటి ప్రాజెక్టులు లేకపోవడంతో ఈ ప్రాంత ప్రజలంతా ఫ్లోరైడ్ భూతానికి బలైపోయారని గుర్తు చేశారు. ఫ్లోరైడ్ భూతానికి విరుగుడుగా సాగునీటి ప్రాజెక్ట లు పూర్తిచేసి కృష్ణా నీటిని అందించడమే మార్గం అన్నారు. అందుకోసం పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయాలని ఆ ప్రాజెక్టుకు ఎదుల్ల రిజర్వాయర్ నుంచి నీటిని తీసుకురావాలని సూచించారు. డిండి ఎత్తిపోతల ద్వారా దేవరకొండ, మునుగోడు నియోజకవర్గంలోని 3.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. మునుగోడు నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న లక్ష్మణపురం, చర్లగూడెం ప్రాజెక్టులకు దీని ద్వారా కృష్ణ నీరు వస్తుందన్నారు. చర్లగూడెం ప్రాజెక్టులో ఎత్తిపోతలను ఏర్పాటు చేస్తే ఉపరితలంలో ఉన్న సంస్థాన్ నారాయణపురం, చౌటుప్పల్ మండలాలకు కూడా కృష్ణ సాగునీరు అందుతుందన్నారు. దీనితో మునుగోడు నియోజకవర్గం లోని అన్ని గ్రామాలలోని 501 గొలుసుకట్టు చెరువులకు కాలువలను ఏర్పాటు చేసి కృష్ణా నీటిని నింపాలని కోరారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు లెఫ్ట్ మెయిన్ కెనాల్ నుంచి కాలువలను నిర్మించి మునుగోడు మండలంలోని అన్ని చెరువులకు నీటిని సరఫరా చేయాలన్నారు. వెనకబడిపోయిన మునుగోడు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలంటే సాగునీటి ప్రాజెక్టులకు అధిక నిధులు కేటాయించి సత్వరమే పూర్తి చేయాలని సాగునీటి శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ని రాజగోపాల్ రెడ్డి కోరారు. సమావేశంలో సాగునీటి శాఖ నిపుణులు, ఇతర అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రూ.4.80 కోట్లతో నూతన బస్ స్టేషన్ కు శంకుస్థాపన చేసిన మంత్రులు పొన్నం ప్రభాకర్ సీతక్క

- ములుగు ప్రజల దశాబ్దాల కల నెరవేర్చాం
- గ్రామ గ్రామానికి రవాణా సౌకర్యం కల్పించాం
- హైటెక్ తరహాలో ఆరు నెలల్లో బస్టాండ్ ఏర్పాటు చేయడానికి చర్యలు
- ప్రజాభిప్రాయం మేరకే ప్రజాపాలన కొనసాగింపు
- రాష్ట్ర రోడ్డు రవాణా,బిసి సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్

ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):
ములుగు జిల్లా ప్రజల దశాబ్దాల కళ ములుగు జిల్లా కేంద్రంలో నూతన బస్టాండ్ ఏర్పాటుతో నెరవేర్చబోతున్నామని, హైటెక్ తరహాలో నూతన బస్టాండ్ ను ఆరు నెలల లోపు పూర్తిచేసి ప్రారంభించడం జరుగుతుందని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ,బిసి సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.రాష్ట్రం లోని గ్రామీణ ప్రాంతాలకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నామని వివరించారు.ములుగు జిల్లా కేంద్రంలో ఆదివారం రాష్ట్ర పంచాయితీరాజ్,గ్రామీణ అభివృద్ధి,స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకరలతో కలిసి రూ.4 కోట్ల 80 లక్షల రూపాయలతో చేపట్టనున్న నూతన బస్టాండ్ నిర్మాణ పనులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు.ములుగు జిల్లాకు చేరుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ కు మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర,జిల్లా ఎస్పీ శబరీష్ ఘనంగా స్వాగతం పలికారు.
ముందుగా గట్టమ్మ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రులు భారీ ర్యాలీగా జిల్లా కేంద్రానికి చేరుకోగా



అభిమానులు గజమాలతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రజల అభిప్రాయం మేరకే ప్రజా పాలన ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశ పెడుతుందని,తాము ఇచ్చిన హామీలను కాకుండా నూతన పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు.జిల్లా కేంద్రంలోని బస్టాండ్ 1989లోనిర్మించగా ప్రస్తుతం బస్టాండ్ పరిస్థితి బాగాలేదని మంత్రి సీతక్క తెలుపగానే నూతన బస్టాండ్ నిర్మాణానికి నిధులు కేటాయించామని, మంగపేట మండలంలో 50 లక్షల రూపాయలతో నూతన బస్టాండ్ నిర్మాణ పనులు పూర్తి అవుతున్నాయని అన్నారు. రానున్న రోజులలో మంగపేట మండల కేంద్రంలోని నూతన బస్టాండును ప్రారంభించడమే కాకుండా ఏటూరునాగారం మండల కేంద్రంలో రూ.7 కోట్ల రూపాయలతో చేపట్టనున్న బస్ డిపో పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని వివరించారు.జిల్లా కేంద్రానికి సమీపంలోని ప్రేమనగర్ వద్ద గిరిజన యూనివర్సిటీ,



సమీకృత కలెక్టరేట్ కార్యాలయం,వైద్యకళాశాల ఉన్న కారణంగా ఎకరం స్థలంలో 45 లక్షల రూపాయలతో నూతన బస్టాండ్ నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతుందని హామీ ఇచ్చారు.మహిళలను ఆర్థికంగా బలోపితం చేయడానికి మహిళా సంఘాల వారిచే 600 బస్సులను కొనుగోలు చేసి బస్సు యజమానులుగా చేశామని,ములుగులో చేపట్టనున్న నూతన బస్టాండ్ నిర్మాణ పనులను చేపట్టిన ప్రగతిని ప్రతినెల అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని రోల్ మోడల్ గా తీర్చిదిద్దడానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని అన్నారు.రాష్ట్రంలో తాము కుల గణన చేయడంతోనే కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చి దేశ వ్యాప్తంగా కుల గణన చేయడానికి ముందుకు వచ్చిందని,దీనిపై కేంద్ర మంత్రులు రాద్ధాంతం చేయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ములుగు నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేయడానికి మంత్రి సీతక్క చొరవ చూపడం హర్శించదగ్గ విషయమని కొనియాడారు.అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ..ములుగు ప్రాంతం ఒకప్పుడు గ్రామీణ ప్రాంతంగా అనంతరం మండల ప్రాంతంగా జిల్లా ప్రాంతంగా ఏర్పడిందని, ములుగు గ్రామపంచాయతీ ని మున్సిపాలిటీగా ప్రభుత్వం గెజిటెడ్ నోటిఫికేషన్ విడుదల చేసిందని,ములుగు జిల్లాలో పలు ప్రాంతాలలో నూతన బస్టాండ్ నిర్మాణ పనులు చేయడానికి నిధులు కేటాయించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు.బిసి సంక్షేమ శాఖ మంత్రి నేడు రాష్ట్రంలో బిసిల పాలిట దేవుడుగా మారి 42 శాతం రిజర్వేషన్ సాధించడం గొప్ప విషయమని,జిల్లా కైంద్రాన్ని రోల్ మాడల్ గా తీర్చిదిద్దడానికి రానున్న రోజులలో సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ములుగు ప్రాంతం పర్యాటక ప్రాంతంగా మారడంతో ఎలాంటి పనులకైనా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నిధులు కేటాయిస్తున్నారని,మిస్ వరల్డ్ కార్యక్రమంలో భాగంగా వివిధ దేశాల సుందరీమణులు రామప్పను సందర్శించనున్న దృష్ట్యా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. నూతన బస్టాండ్ నిర్మాణంతో ప్రయాణికుల ఇబ్బందులు తొలగిపోనున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్,ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాల్మన్ రాజ్,డిప్యూటీఆర్ఎం భాను కిరణ్,ములుగు ఆర్డీఓ వెంకటేష్,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాస్కర్,డిపో మేనేజర్లు జ్యోత్స్న,రవి చందర్,ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఉనికి చాటేలా సమ్మెను జయప్రదం చేద్దాం

ఇల్లందు, మే 4, ప్రజాజ్యోతి:
సింగరేణి ఉనికి చాటేలా మే 20 న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జనరల్ సెక్రెటరీ కోమిరి. రాజ్ కుమార్ కోరారు. ఆదివారం విఠల్ రావు భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 44 కార్మిక చట్టాలను, నాలుగు కోడ్ లుగా విభజించి కార్మిక కార్మికులు ఒకప్పుడు 12 వేల మంది ఉంటే నేడు 600 మంది కార్మికులు ఉన్నారన్నారు. జెకె 5 ఓసి మూతపడనుండడంతో 12 మంది ఆపరేటర్లను ఇతర ప్రాంతాలకు బదిలీ చేశారని గుర్తు చేశారు. బొగ్గుకు పుట్టినిల్లుయిన ఇల్లందులో జెకె 5 ఓసి విస్తరణలో భాగంగా పూసపల్లి ఓసిని వెంటనే ప్రారంభించి, కార్మికులను ఇతర ప్రాంతాలకు బదిలీ కాకుండా




సంఘాలు, కార్మికులకు బలహీనపరిచే విధంగా తయారుచేసి, యాజమాన్యానికి లబ్ధి చేకూరే విధంగా నాలుగు కోడ్ లు ఉన్నాయని, దీనికోసం జాతీయ కార్మిక సంఘాలన్నిటిని కలుపుకొని మే 20న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలన్నారు. మే రెండో వారంలో సమ్మె ముందుకు వెళ్లే విధంగా అన్ని కార్మిక సంఘాలతో చర్చలు జరుపుతామని తెలిపారు. కోయగూడెం, సత్తుపల్లి ఓసి లకు 2021-22న టెండర్లు పిలిచినప్పటికి పనులను ప్రారంభించలేదని, టెండర్ పాలసీ ప్రకారం సంవత్సర కాలంలో పనులు ప్రారంభించక పోతే ఆ టెండర్లను వెంటనే రద్దు చేయాలని పేర్కొన్నారు. ఈ విషయంపై కేంద్ర బొగ్గు గనుల కార్మిక శాఖ మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర బొగ్గు గనుల శాఖ మంత్రి భట్టి విక్రమార్కలను కలిసి కోయగూడెం, సత్తుపల్లి ఓబి, కోల్ టెండర్లను సింగరేణికి కేటాయించే విధంగా చూడాలని కొరమన్నారు. తెలంగాణలో భూములు రేట్లు పెరగడంతో కార్మికులు భూమి కొనే పరిస్థితి లేదని, సింగరేణి కార్మిక వర్గానికి భూమిని కొని అందించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వంద వైఖరి వల్ల బొగ్గు గనులు రాకుండా అవుతున్నాయని ఆరోపించారు. సింగరేణిలో 27 అండర్ గ్రౌండ్ మైన్ లు, 17 ఓసిలు ఉంటే 2025 ఆర్థిక సంవత్సరంలో సుమారు రెండు అండర్ గ్రౌండ్ మైన్ లను మూసివేయనున్నారని, అందులో ఆర్ కె 6, కేకే 5 మైన్ లను సంవత్సరంలో మూయనున్నట్లు తెలిపారు. వాస్తవానికి బొగ్గుకు పుట్టినిల్లయిన ఇల్లందులో సింగరేణి చూడాలన్నారు. జెకె 5 ఓసి ఓబి, కోల్ టెండర్ ను ప్రైవేట్ కంపెనీకి అప్పగిస్తే సింగరేణి కార్మికులు లేకుండా ప్రైవేటు వ్యక్తులతో పనులు చేయిస్తారని, ఈ విషయంపై సింగరేణి సిఎండిని కలిసి జెకె 5 ఓసిలో కోల్ టెండర్ ను సింగరేణి సంస్థకు కేటాయిస్తే, సింగరేణి కార్మికులు బదిలీ కాకుండా ఇక్కడే ఉండే అవకాశం ఉంటుందన్నారు. సింగరేణి కార్మికునికి ఇల్లు కట్టుకోవడానికి రూ. 10 లక్షల వడ్డీ లేని రుణం ఇచ్చినట్లు, కోల్ ఇండియా తరహాలో రూ. 30 లక్షలు ఇల్లు కట్టుకోవడానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సింగరేణి అండర్ గ్రౌండ్ మైన్ లు ఉన్నచోట సింగరేణి కార్మికులే క్యాంటీన్ నడిపే విధంగా చూడాలని తెలిపారు. సింగరేణి కార్మికుల వైద్యం కోసం సంవత్సరానికి రూ. 250 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న కార్పొరేట్ హాస్పిటల్ లు కార్మికుల దగ్గర నుండి లక్షల రూపాయల వరకు డబ్బులు వసూలు చేస్తున్నారని, సింగరేణి ఆధ్వర్యంలో ఓ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఏర్పాటు చేసి కార్మికుల వైద్యం కోసం పైసా ఖర్చు లేకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కె. సారయ్య, కార్పొరేట్ కార్యదర్శి ఎస్వీ. రమణ మూర్తి, బ్రాంచ్ కార్యదర్శి యండి. నజీర్ అహ్మద్, ఏఐటీయూసీ ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, సిపిఐ పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య, నాయకులు అజ్మీర కిషోర్, మంచాల వెంకటేశ్వర్లు, ఎస్. రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా ప్రశాంతంగా నీట్-2025 పరీక్ష

మొదటిపేజీ తరువాయి..

వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే జాతీయ అర్హత, ప్రవేశ పరీక్ష నీట్ యూజీ-2025 దేశవ్యాప్తంగా విజయవంతంగా ముగిసింది. జాతీయ పరీక్షల మండలి (%చీూా%) ఈ పరీక్షను భారత్‌లోని 548 నగరాలు, విదేశాల్లోని 14 నగరాల్లో మొత్తం 5,453 కేంద్రాల్లో పకడ్బందీగా నిర్వహించింది. ఈ ఏడాది సుమారు 20.8 లక్షల మందికి పైగా విద్యార్థులు ఈ పరీక్షకు హాజరైనట్లు %చీూా% వర్గాలు వెల్లడించాయి. పరీక్షను అత్యంత పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించేందుకు %చీూా% ఈసారి సమగ్ర విధానాన్ని అనుసరించింది. కేంద్ర విద్యా శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఒక కేంద్రీకృత కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, రక్షణ, హెూం శాఖ, ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖలకు చెందిన అధికారులు ఈ కంట్రోల్ రూమ్ నుంచి క్షేత్రస్థాయిలో పరీక్షల నిర్వహణను నిరంతరం పర్యవేక్షించారు.నిర్వహణా సంసిద్ధతను పరీక్షించేందుకు మే 3న అన్ని కేంద్రాల్లో మాక్ డ్రిల్స్ నిర్వహించారు. మొబైల్ సిగ్నల్ జ్యామర్ల పనితీరు, బయోమెట్రిక్ హాజరు నమోదు, తనిఖీల కోసం అవసరమైన సిబ్బంది లభ్యత వంటి అంశాలను ఈ డ్రిల్స్‌లో క్షుణ్ణంగా తనిఖీ చేశారు. లాజిస్టిక్స్, భద్రతా పరమైన అంశాలను సులభతరం చేసేందుకు చాలా వరకు కేంద్రాలను ప్రభుత్వ, ప్రభుత్వ ఎయిడెడ్ సంస్థల్లోనే ఏర్పాటు చేశారు.వేసవి కాలం, మధ్యాహ్నం పూట పరీక్ష కావడంతో విద్యార్థుల సౌకర్యార్థం అన్ని కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్ సరఫరా, ప్రథమ చికిత్స, మొబైల్ టాయిలెట్ల వంటి కనీస వసతులను అధికారులు కల్పించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అంబులెన్స్ సేవలను కూడా సిద్ధంగా ఉంచారు.పరీక్షకు సంబంధించి తప్పుడు సమాచారం, మోసపూరిత ప్రచారాలను అరికట్టేందుకు %చీూా% ఏప్రిల్ 26న 'సందేహాస్పద ఫిర్యాదుల రిపోర్టింగ్ పోర్టల్'ను ప్రారంభించింది. దీని ద్వారా సుమారు 2,300 ఫిర్యాదులు అందాయని, వీటి ఆధారంగా తప్పుడు ప్రశ్నపత్రాల లీక్ వార్తలను ప్రచారం చేస్తున్న 106 టెలిగ్రామ్, 16 ఇన్‌స్టాగ్రామ్ ఛానెళ్లను గుర్తించినట్లు %చీూా% తెలిపింది. తదుపరి చర్యల కోసం ఈ వివరాలను ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (%×4జ%)కు నివేదించారు.పరీక్షకు ముందు కేంద్ర విద్యా శాఖ దేశవ్యాప్తంగా జిల్లా మేజిస్ట్రేట్లు, పోలీసు సూపరింటెండెంట్లతో సమన్వయ సమావేశాలు నిర్వహించింది. బహుళ అంచెల తనిఖీలు, పరీక్షా సామగ్రి సురక్షిత రవాణా, పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (అక్రమ మార్గాల నివారణ) చట్టం, 2024ను కఠినంగా అమలు చేయడం వంటి చర్యలను చేపట్టారు.ప్రాథమిక సమాచారం ప్రకారం, నీట్ యూజీ 2025 ప్రశ్నపత్రం మధ్యస్థం నుంచి కఠినంగా ఉందని తెలుస్తోంది. ఫిజిక్స్ విభాగం కఠినంగా ఉండగా, బయాలజీ విభాగం చాలా సులభంగా ఉందని, కెమిస్ట్రీ విభాగం కొంచెం కష్టంగా ఉందని విద్యార్థులు అభిప్రాయపడ్డారు. ప్రశ్నపత్రంలో అన్ని స్థాయిల ప్రశ్నలు సమతుల్యంగా ఉన్నాయని నిపుణులు భావిస్తున్నారు. పూర్తి స్థాయి విశ్లేషణ త్వరలో వెలువడే అవకాశం ఉంది.పరీక్ష రాసిన రియా అనే విద్యార్థిని మాట్లాడుతూ, "ఈసారి ఫిజిక్స్ చాలా కష్టంగా అనిపించింది. బయాలజీ, కెమిస్ట్రీ పర్వాలేదు. మొత్తం మీద పేపర్ మధ్యస్థం నుంచి కఠినంగా ఉంది, కానీ చాలా లెంగ్తీగా అనిపించింది. నాకు 600 మార్కులకు పైగా వస్తాయని నమ్మకం ఉంది, కానీ ప్రభుత్వ కాలేజీలో సీటు రావడం కష్టమేమో, ప్రైవేట్ కాలేజీలో చేరాల్సి వస్తుందేమో" అని అన్నారు.జాహ్నవి అనే మరో విద్యార్థిని, "ఈసారి 5-6 ప్రశ్నలు ఒకే మాదిరిగా అనిపించాయి. ఇది నా మూడో ప్రయత్నం. ఫిజిక్స్ కష్టంగానే ఉంది, కానీ ఈ సంవత్సరం కటాఫ్ మార్కులు బాగానే ఉంటాయని నేను భావిస్తున్నాను" అని తెలిపారు. నీట్ పరీక్షకు 3 నిమిషాలు ఆలస్యంగా రావడంతో ఓ విద్యార్థిని పరీక్ష రాయలేకపోయింది. ఆమె తల్లి ఎంత బతిమిలాడినా పరీక్ష రాసేందుకు అధికారులు అనుమతించలేదు. తన కుమార్తెను పరీక్ష రాసేందుకు అనుమతించాలని ఎంతగా ప్రాధేయపడినా అధికారులు అంగీకరించకపోవడంతో విద్యార్థిని తల్లి కన్నీరుమున్నీరయ్యారు. కరీంనగర్‌లోని మహిళల డిగ్రీ, పీజీ కళాశాలలో నీట్ పరీక్ష రాసేందుకు వేములవాడ నుంచి తన తల్లితో విద్యార్థిని బయలుదేరింది. 3 నిమిషాలు ఆలస్యంగా రావడంతో ఓ విద్యార్థిని పరీక్ష రాయలేకపోయింది.ఆమె తల్లి ఎంత బతిమిలాడినా పరీక్ష రాసేందుకు అధికారులు అనుమతించలేదు. తన కుమార్తెను పరీక్ష రాసేందుకు అనుమతించాలని ఎంతగా ప్రాధేయపడినా అధికారులు అంగీకరించకపోవడంతో విద్యార్థిని తల్లి కన్నీరుమున్నీరయ్యారు. కరీంనగర్‌లోని మహిళల డిగ్రీ, పీజీ కళాశాలలో నీట్ పరీక్ష రాసేందుకు వేములవాడ నుంచి తన తల్లితో విద్యార్థిని బయలుదేరింది. మూడు నిమిషాలు ఆలస్యంగా పరీక్ష కేంద్రానికి చేరుకుంది.ఈ విషయాన్ని అక్కడి అధికారులకు చెప్పి బతిమిలాడినా వారు కనికరించలేదు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967